




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :37 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 07 -అక్టోంబర్- 2025


## బిహార్?లో 19% ముస్లింలు ఉన్నారు అయినా వారికి నాయకుడు లేడు

### బిహార్ ఎన్నికల కోసం ఏఐఎంఐఎం కసరత్తు- 2020లానే విజయ సాధించాలనే ఆశతో!

ఢిల్లి : బిహార్‌లో 19 శాతం ముస్లింలు ఉన్నప్పటికీ, వారికి సరైన నాయకుడు లేడని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనారిటీ ఓటర్లను ఉద్దేశించి అసదుద్దీన్ ఒవైసీ కీలక కామెంట్స్ చేశారు. "యాదవ్?, పాసవాన్?, ఠాకూర్?- ఇలా బిహార్?లోని ప్రతి సమాజానికి దాని సొంత నాయకుడు ఉన్నాడు. కానీ బిహార్?లోని 19 శాతం ముస్లింలకు నాయకుడు లేడు."

### అసదుద్దీన్ ఒవైసీ, ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ

లోక్?సభలో ముస్లిం ఎంపీలు పెరగాలి!

అసదుద్దీన్ ఒవైసీ బిహార్? ముస్లింలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో ముస్లిం జనాభాను పరిగణనలోకి తీసుకుంటే, లోక్?సభలో కనీసం 50 నుంచి 55 మంది ముస్లిం ఎంపీలు ఉండాలి. ఇలా 50 కంటే ఎక్కువ మంది ముస్లిం ఎంపీలు లోక్?సభలో ఉంటే, ప్రధాని మోదీ వక్ఫ్? సవరణ చట్టాన్ని తీసుకువచ్చేవారా?



అని ఆయన ప్రశ్నించారు.

### 2020 ఫలితాలు రిపీట్ అవుతాయా?

2022 బిహార్? కులగణన ప్రకారం, బిహార్?లో మొత్తం 13 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. వారిలో ముస్లింలు 17.7 శాతం. అయితే 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒవైసీకి చెందిన ఏఐఎంఐఎం అద్భుత విజయాన్ని సాధించింది. రాజకీయంగా అత్యంత సున్నితమైన సీమాంచల్?లో ఆ పార్టీ 5 సీట్లు గెలుచుకుంది. అయితే ఐదుగురు ఎంఐఎం ఎమ్మెల్యేల్లో నలుగురు తరువాత కాలంలో ఆర్?జేడీ పార్టీలో చేరిపోయారు.

## మరో నాలుగు రోజులు వర్షాలే.. ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇవాళ భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.

## బిహార్‌లో మోగిన ఎన్నికల నగారా రెండు దశల్లో పోలింగ్



### నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్

ఢిల్లి : బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. వచ్చే నెల 6, 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి 17 నూతన సంస్కరణలు అమలు చేయనున్నట్లు తెలిపిన ఈసీ ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వినియోగిస్తున్నట్లు వివరించింది. 250 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అశ్వికదళాలతో గస్తీ నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్? కుమార్? వివరించారు. గరిష్ఠంగా 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ కేటాయించామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్‌క్యాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు

## బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు..



- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్న మంత్రి
- అసెంబ్లీలో చట్టబద్ధంగా ఆమోదించుకుని ముందుకు వెళుతున్నామని వ్యాఖ్య
- బీజేపీ అన్ని రిజర్వేషన్లకు వ్యతిరేకమని విమర్శ

హైదరాబాద్: తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చట్టబద్ధంగా ఆమోదించుకుని ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు.

## బీజేపీ ఎంపీలకు హరీష్ సవాల్

- రాష్ట్రంలో ఆర్‌ఆర్ టాక్స్ నడుస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.
- పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్‌లో రాసుకుంటామని..
- బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతామని హెచ్చరించారు.

హైదరాబాద్, అక్టోబర్ 6: తెలంగాణ బీజేపీ ఎంపీలకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని విమర్శించారు. బీజేపీది సబ్ కా సాత్ సబ్ కా వికాస్ కాదు పూరా బక్వాస్ అంటూ వ్యాఖ్యలు చేశారు. వడ్లకో నీతి.. గోధుమలకో నీతా అని తెలంగాణ బీజేపీ ఎంపీలకు అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే



కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చని.. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుందన్నారు. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుందని మాజీ మంత్రి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఆర్‌ఆర్ టాక్స్ నడుస్తోందని వ్యాఖ్యలు చేశారు. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్‌లో రాసుకుంటామని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతామని హెచ్చరించారు. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు కటింగ్ మాస్టర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. జేబులో కత్తెర పెట్టుకొని కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడం ఇదే రేవంత్ పని అని అన్నారు.

## ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ కమిషన్ బృందం భేటీ
- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వక సమావేశం
- 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషన్‌కు కొత్త లోగో వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ నూతన లోగోను ఆవిష్కరించారు. 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ బృందం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలోని బృందం హాజరైంది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. సీఎంను కలిసిన వారిలో కొత్తగా నియమితులైన కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహిసినా పర్వీన్, మిగతా..2లో

## తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపుల కలకలం..

తిరుపతిలో వరస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి.

నగరంలో ఇటీవల ఐదు చోట్ల బాంబులు పెట్టినట్లు మెయిల్స్ పంపిన కేటుగాళ్లు..

తాజాగా మరోసారి అదే తరహాలో వ్యవహరించారు.

తిరుపతి: నగరంలో మరోసారి బాంబు బెదిరింపు వ్యవహారం కలకలం రేపింది. తిరుపతి ఎస్వీ వ్యవసాయ వర్సిటీకి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. వర్సిటీ దగ్గర సీఎం చంద్రబాబు పర్యటన మిగతా..2లో




## 15 మంది భార్యలు, వంద మంది పరివారంతో రాజు విహారం..

15 మంది భార్యలతో అబుదాబిలో దిగిన ఎస్వాటిని రాజు

సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతున్న పాత వీడియో

రాజు విలాసాలపై నెటిజన్ల తీవ్ర విమర్శలు

ప్రజలు ఆకలితో ఉంటే ఈ జల్సాలు ఏంటని ఆగ్రహం

దేశంలో 60 శాతానికి పైగా ప్రజలు పేదరికంలోనే

ఒకవైపు దేశ ప్రజలు దారుణమైన పేదరికంతో, ఆకలితో అల్లాడుతుంటే.. మరోవైపు ఆ దేశ రాజు మాత్రం 15 మంది భార్యలు, వంద మంది సేవకులతో ప్రైవేట్ జెట్‌లో విహరిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పాత వీడియో ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ కావడంతో, ఆ రాజు విలాసవంతమైన జీవితంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిగతా..2లో



## ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి: టాటా గ్రూప్ ఛైర్మన్ తో మంత్రి లోకేశ్



ముంబయిలో టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో మంత్రి నారా లోకేశ్ సమావేశం

ఐటీ, ఈవీ, ఏరోస్పేస్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం

విశాఖ, శ్రీసిటీ, మచిలీపట్నంలలో యూనిట్ల ఏర్పాటుకు కీలక ప్రతిపాదనలు

అవసరమైన భూమి, ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రభుత్వ హామీ

విశాఖ టీసీఎస్ కేంద్రం ప్రారంభోత్సవానికి రావాలని చంద్రశేఖరన్‌కు విజ్ఞప్తి

## విశాఖ ఉక్కు గాడినపడుతోంది... బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తాం

- ఏడాదిలోనే భారీగా పుంజుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి
- 25 శాతం నుంచి 79 శాతానికి చేరిన కెపాసిటీ వినియోగం
- కేంద్రం ఇచ్చిన నిధులు, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే ఈ ప్రగతి
- స్టీల్ ప్లాంట్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- త్వరలో 92.5 శాతం ఉత్పత్తి సాధించాలని అధికారులకు కొత్త లక్ష్యం
- ప్లాంట్ పురోగతిపై ప్రతి నెలా సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశం




వివరాలు 2లో..

అమరావతి : తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, మనుగడ కోసం పోరాడుతున్న విశాఖ ఉక్కు కర్మాగారం (ఆర్ఐఎన్ఎల్) మళ్లీ ప్రగతి పథంలోకి దూసుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితో కేవలం ఏడాది వ్యవధిలోనే ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం అద్భుతంగా మెరుగుపడిందని తెలిపారు. గతేడాది సెప్టెంబర్‌లో కేవలం 25 శాతంగా ఉన్న కెపాసిటీ వినియోగం, ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి ఏకంగా 79 శాతానికి చేరుకోవడం ప్లాంట్ పునరుజ్జీవానికి సంకేతంగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు అమరావతి సచివాలయంలో స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఉన్నతస్థాయి

## నేను ఓడిపోయినప్పుడు ఆయన నాకు అండగా నిలబడ్డారు



- కర్ణాటకలో జస్టిస్ గోపాల గౌడ అమృత మహోత్సవం
- వేడుకలకు హాజరైన పవన్ కల్యాణ్
- రాజకీయాల్లో ఓడినప్పుడు తన భుజం తట్టి ధైర్యం చెప్పారని వెల్లడి
- జనసేన సిద్ధాంతాలకు గౌడ బలమైన మద్దతుదారుడన్న పవన్
- నల్లమల, భూసేకరణ పోరాటాల్లో ఆయన దిశానిర్దేశం చేశారని కితాబు

మొదటి పేజి తరువాయి

## నేను ఓడిపోయినప్పుడు
# ఆయన నాకు అండగా నిలబడ్డారు

అమరావతి : రాజకీయాల్లోకి వచ్చి తొలి ప్రయత్నంలో ఓడిపోయినప్పుడు, 'బలంగా ఉండు, మంచి రోజులు వస్తాయి' అని తన భుజం తట్టి ధైర్యం చెప్పిన వ్యక్తి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల గౌడ అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ జిల్లా చింతామణిలో జరిగిన జస్టిస్ వి. గోపాల గౌడ అమృత మహోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని ప్రసంగించారు. జస్టిస్ గోపాల గౌడ కేవలం మాజీ న్యాయమూర్తి మాత్రమే కాదని, పాలకుల తప్పులను, రాజ్యాంగ ఉల్లంఘనలను నిర్భయంగా ప్రశ్నించే ఒక నిత్య పోరాట యోధుడని ఆయన కొనియాడారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, విలువలను జస్టిస్ గోపాల గౌడ ఎంతగానో గౌరవిస్తారని పవన్ తెలిపారు. గతంలో భూసేకరణ చట్టం, నల్లమల యురేనియం తవ్వకాలు వంటి అంశాలపై జనసేన చేసిన పోరాటాల్లో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తే తమ పోరాటానికి బలమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల ఆలోచనపై కూడా ఆయన న్యాయపరమైన అంశాలను నిక్కచ్చిగా వివరించారని చెప్పారు. కార్మికుడికి ఉద్యోగం అంటే కేవలం జీతం కాదని, అది అతని గౌరవం, భద్రత అని చాటిచెప్పిన మహనీయుడు జస్టిస్ గోపాల గౌడ అని పవన్ ప్రశంసించారు. అక్రమంగా తొలగించిన కార్మికుడికి పరిహారం కాకుండా, తిరిగి ఉద్యోగం కల్పించాలని హైకోర్టు తీర్పును తోసిపుచ్చుతూ ఆయన ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత జస్టిస్ గోపాల గౌడ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారని పవన్ వెల్లడించారు. ఆయన వంటి మహానుభావుల సహకారం, పరిచయం జనసేన పార్టీకి, రాబోయే తరాల భవిష్యత్తుకు పెద్ద అండ అని పేర్కొన్నారు.

## తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపుల కలకలం..

కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర ఐఈడీ బాంబులు పెట్టినట్టు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో బాంబు స్క్వాడ్, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే గతంలోనూ తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. నాలుగు చోట్ల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు పేలనున్నాయి.. అంటూ టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. మెయిల్‌తో బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితోపాటు తిరుమలనూ అధికారులు జల్లెడ పట్టారు. తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు దొరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అప్పుడు కూడా.. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అసలు బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు..? ఎందుకు పాల్పడుతున్నారు..? ఈ బెదిరింపుల వెనక రాజకీయ లేదా వ్యక్తిగత కుట్రలు ఉన్నాయా..? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు..

బీజేపీ అన్ని రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై చట్ట సవరణ బిల్లు, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటున్నది బీజేపీ నేతలేనని ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి, ఇప్పుడు ఆ పార్టీ నేతలు మాట మారుస్తున్నారని విమర్శించారు. తెలంగాణ బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లులను ఆమోదింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఒక ఫ్యూడలిస్టు పార్టీ అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఆయన విమర్శించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు గతంలో హెచ్‌సీయూలో ఎస్సీలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ ఇప్పుడు న్యాయ ప్రక్రియలోనూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

దేశాల భూపాల్, మెర్ల వైష్ణవి ఉన్నారు. కాగా, రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్‌లో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవలే భర్తీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు కొత్త కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ల బృందం ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## బీజేపీ ఎంపీలకు హరీష్ సవాల్

కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్ మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నారని నిలదీశారు. కేసీఆర్ చెమట ఓడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పుకొచ్చారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా అంటూ మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ప్రజలు నమ్మరన్నారు. సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చారు కేసీఆర్ అని తెలిపారు. త్వరలో సంగమేశ్వర బసవెశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలని జనాలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్‌లకు విలువ లేకుండా చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని.. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారని ఆరోపించారు. రెండు నెలల పించన్ ఎగ్గొట్టారన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతీ గ్రామంలో పంచాలని నేతలు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రేవంత్ ఎన్నికల ముందు రజినీకాంత్.. తర్వాత గజిని కాంత్‌లా అయ్యారంటూ సెటైర్ విసిరారు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసీ సుందరీకరణ కోసం నిధులు ఉంటాయని.. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవని ఆయన అన్నారు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారన్నారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## 15 మంది భార్యలు, వంద మంది
# పరివారంతో రాజు విహారం..

ఇంతకీ ఎవరా రాజు? ఆయన కథేంటి? వివరాల్లోకి వెళితే.. ఆఫ్రికాలోని చివరి నిరంకుశ రాచరిక దేశమైన ఎస్వాటిని (గతంలో స్వాజీల్యాండ్) రాజు మూడవ మస్వాతి, కొన్నేళ్ల క్రితం అబుదాబి పర్యటనకు వెళ్లారు. అప్పుడు ఆయన తన 15 మంది భార్యలు, 30 మంది పిల్లలు, 100 మంది సహాయకులతో కలిసి ఒక ప్రైవేట్ జెట్‌లో అబుదాబి విమానాశ్రయంలో దిగారు. రాజు, ఆయన భార్యలు సంప్రదాయ వస్త్రధారణలో విమానం నుంచి దిగుతున్న దృశ్యాలు ఇప్పుడు మళ్లీ ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భారీ పరివారం కారణంగా ఆ సమయంలో ఎయిర్‌పోర్ట్‌లోని పలు టెర్మినళ్లను అధికారులు తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు రాజు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "దేశంలో ప్రజలకు కనీసం కరెంట్, తాగునీరు వంటి సౌకర్యాలు లేవు. కానీ రాజుగారికి మాత్రం ఈ రాజభోగాలా?" అని ఒకరు ప్రశ్నించారు. "ప్రజలు ఆకలితో చనిపోతుంటే, ఈయన మాత్రం ప్రైవేట్ జెట్లలో షికార్లు కొడుతున్నాడు" అని మరో యూజర్ మండిపడ్డారు. "ఇంత మంది భార్యలను మేనేజ్ చేయడానికి ఇంట్లో ఏమైనా కోఆర్డినేటర్ ఉన్నాడా?" అంటూ కొందరు వ్యంగ్యంగా కామెంట్లు పెడుతున్నారు. వివిధ నివేదికల ప్రకారం, 1986 నుంచి పాలిస్తున్న రాజు మస్వాతి వ్యక్తిగత ఆస్తి విలువ 1 బిలియన్ డాలర్లకు పైమాటే. ఆయనకు నిర్మాణం, టూరిజం, టెలికమ్యూనికేషన్స్ వంటి అనేక వ్యాపారాల్లో వాటాలు ఉన్నాయి. మరోవైపు, ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం ఎస్వాటినిలో నిరుద్యోగం 33.3 శాతానికి చేరుకుంది. దేశ జనాభాలో దాదాపు 60 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. విద్య, వైద్య వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాజుగారి విలాసాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రతీ ఏటా జరిగే సంప్రదాయ వేడుకలో రాజు ఒక కొత్త యువతిని భార్యగా ఎంచుకోవడం అక్కడి ఆనవాయతీ కావడం గమనార్హం.

## మరో నాలుగు రోజులు వర్షాలే..
## ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



రేపు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం నాడు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. గురువారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. శుక్రవారం నాడు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది.

# ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి: టాటా గ్రూప్ ఛైర్మన్ తో మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

### విశాఖలో ఏఐ రెడీ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరిన లోకేశ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు ముంబయిలో టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పలు రంగాల్లో టాటా గ్రూప్ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి అని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో టాటా గ్రూప్‌కు చెందిన వివిధ కంపెనీల సీఈవోలు, ఎండీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఈ నెలలో విశాఖపట్నంలో జరగనున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని చంద్రశేఖరన్‌ను మంత్రి లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపట్టగల ప్రాజెక్టులపై రంగాలవారీగా సమగ్ర ప్రతిపాదనలు ఆయన ముందుంచారు.

### ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలపై ప్రధాన దృష్టి

విశాఖపట్నాన్ని తూర్పు తీరంలో కీలక కేంద్రంగా అభివృద్ధి చేసే



ప్రణాళికలో భాగంగా, అక్కడ టాటా ఎల్క్సీ రీజనల్ ఆఫీస్ లేదా ఇంజనీరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. అలాగే, సాఫ్ట్‌వేర్ డిఫైండ్ వెహికల్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీ వంటి అధునాతన రంగాలలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరో కీలక ప్రతిపాదనగా, టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో %ూూూ% (అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్) యూనిట్‌ను స్థాపించే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన భూమిని ప్రభుత్వమే ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ కింద కేటాయిస్తుందని హామీ ఇచ్చారు.

### ఆటోమోటివ్, ఏరోస్పేస్ రంగాలకు ఆహ్వానం

ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) హబ్‌గా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో శ్రీసిటీలో టాటా ఆటోకాంప్ ద్వారా ఈవీ విడిభాగాలు, అధునాతన కంపోజిట్ తయారీ యూనిట్లను స్థాపించాలని లోకేశ్ కోరారు. పెట్టుబడి పరిమాణాన్ని బట్టి ప్రత్యేక ప్రోత్సాహకాలు, ప్లగ్ అండ్ ప్లే మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఒక ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, రక్షణ రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు.

### ఇంధనం, మౌలిక వసతుల రంగాల్లో అవకాశాలు

పునరుత్పాదక ఇంధన రంగంలో టాటా పవర్ రెన్యూవబుల్స్ భాగస్వామ్యాన్ని లోకేశ్ ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంతో పాటు, రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టులను చేపట్టాలని కోరారు. సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ స్థాపనకు ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం లేదా మూలపేట పోర్టులకు సమీపంలో ఉన్న ఉప్పు భూముల్లో టాటా కెమికల్స్ ఆధ్వర్యంలో సోడా యాష్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతోపాటు, విశాఖలోని డేటా సిటీ ప్రాంతంలో ఎస్టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ద్వారా ఒక ఏఐ రెడీ డేటా సెంటర్ క్యాంపస్ స్థాపించాలని కోరారు. ఈ ప్రతిపాదనల పట్ల టాటా గ్రూప్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# బిహార్ లో మోగిన ఎన్నికల నగారా- రెండు దశల్లో పోలింగ్

మొదటి పేజి తరువాయి




ఈనెల 10న తొలి విడత నోటిఫికేషన్, 13న రెండో విడత నోటిఫికేషన్ వెలువడుతుందని చెప్పారు. 7 రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉపఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించింది. "బిహార్ ఎన్నికలు రెండు విడతల్లో జరుగుతాయి. తొలి దశ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ ఈ నెల 10న, రెండో దశ ఎన్నికల నోటిఫికేషన్ 13వ తేదీన రానుంది. తొలిదశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ 17 కాగా, రెండో దశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ ఈ నెల 20. నామినేషన్ల పరిశీలన 18, 21 తేదీల్లో జరుగుతాయి. నామినేషన్ల ఉపసంహరణకు తొలి విడతకు చివరి తేదీ 20 అక్టోబర్, రెండో విడతకు 23 అక్టోబర్. తొలి విడత ఎన్నికలు నవంబర్ 6న గురువారం జరగనుండగా, రెండో విడత 11 నవంబర్ మంగళవారం జరుగుతాయి. కౌంటింగ్ నవంబర్ 14న ఉంటుంది. మొత్తం ఎన్నికల ప్రక్రియ నవంబర్ 16 వరకు ముగుస్తుంది."

**జ్ఞానేశ్ కుమార్, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి**

బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. అందులో ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు- 38, ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు- 2 ఉన్నాయి. బిహార్‌లో 7.42 కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. పురుష ఓటర్లు 3.92 కోట్లు, మహిళా ఓటర్లు 3.50 కోట్లు ఉన్నారు. బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22లోపు ముగియనుంది. ఆ లోపే ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్టు ఇంతకుముందు తెలిపింది. ప్రత్యేక ముమ్మర సవరణ-తో ఓటర్ల జాబితా 'శుద్ధీకరణ' జరిగిందని పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతను సమీక్షించేందుకు ఇప్పటికే సీఈసీ బృందం రెండు రోజుల పాటు బిహార్‌లో పర్యటించింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించకపోవడంతో జేడీయూ, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కూడిన మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధం కూడా ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈ సారి ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమల మధ్యే ప్రధానంగా పోటీ ఉండనుంది. బిహార్‌లోని అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రకటించింది.

# విశాఖ ఉక్కు గాడినపడుతోంది...
# బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తాం

మొదటి పేజి తరువాయి

సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడానికి, దానిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉంది. ఏడాది కాలంలో సాధించిన ఈ ప్రగతి ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని అన్నారు. ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కించి, లాభాల బాట పట్టించాలంటే యాజమాన్యం, కార్మికులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని, ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్రం రూ.11,440 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ నిధులలో మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో, వాటిని వినియోగించి ప్లాంట్‌ను తిరిగి గాడిన పెట్టే పనులు వేగవంతమయ్యాయి. కేంద్రం నుంచి అందిన ఆర్థిక చేయూతకు, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు అందిస్తున్న సహకారం తోడవడంతో ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి సాధ్యమైందని అధికారులు సీఎంకు వివరించారు. సాధించిన ప్రగతిని అభినందించిన ముఖ్యమంత్రి, భవిష్యత్ లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. "ప్రస్తుతం 79 శాతానికి చేరిన ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడో త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతానికి తీసుకెళ్లాలి. దీని కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలి" అని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తిరిగి పూర్వ వైభవం సంతరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్లాంట్ పనితీరు, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కఠినమైన విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను స్వయంగా స్టీల్ ప్లాంట్‌పై సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. అదేవిధంగా, ప్రతి నెలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) స్థాయిలో సమీక్ష జరిపి, పురోగతి నివేదికను




తనకు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జీవీఎన్ ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బిహార్ లో 19% ముస్లింలు ఉన్నారు- అయినా వారికి నాయకుడు లేడు

మొదటి పేజి తరువాయి



అసదుద్దీన్ ఒవైసీ గత నెలలో తమ పార్టీ ప్రచారం కోసం బిహార్? వెళ్లారు. అంతేకాదు కాంగ్రెస్, ఆర్?జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమిలో చేరడానికి కూడా తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అయితే అందుకు ఆ రెండు పార్టీలు సుముఖత వ్యక్తం చేయకపోవడం గమనార్హం.

ఆర్?జేడీ ఎందుకు ఒవైసీని దగ్గరకు రానీయడం లేదు?

బిహార్?లో ప్రధాన ప్రతిపక్షంగా ఆర్?జేడీ ఉంది. ఈ పార్టీకి దశాబ్దాలుగా బిహార్? ముస్లింలు మద్దతుగా ఉన్నారు. ఒకవేళ ఒవైసీని తమ కూటమిలో చేర్చుకుంటే, ఆర్?జేడీ ముస్లిం మద్దతును క్రమంగా కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఒవైసీని మహాఘట్బంధన్?లో చేర్చుకోవడానికి ఆర్?జేడీ ఇష్టపడడం లేదు. ఈ నేపథ్యంలో ఒవైసీ బిహార్ ర్యాలీ సందర్భంగా తేజస్వి యాదవ్?పై విమర్శలు గుప్పించారు. తేజస్వి తమ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేను కొనుగోలు చేశారని ఆరోపించారు. "మా సంస్కృతి ప్రకారం, తండ్రి జీవించి ఉంటే, కొడుకు కంటే ముందు ఆయనతో సంప్రదిస్తాం. అందుకే మేము ముందుగా ఆర్?జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్?కు లేఖ రాశాం. కూటమితో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పాం. తరువాత తేజస్వి యాదవ్?కు కూడా లేఖ రాశాం. అందులో, మేము ఇంతకు ముందు బిహార్?లో 5 సీట్లు గెలుచుకున్నాం కనుక మాకు ఈసారి 6 సీట్లు ఇవ్వమని అడిగాం. మహాఘట్బంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, ఏఐఎంఐఎం ఎలాంటి మంత్రి పదవులు కోరదని మేము స్పష్టం చేశాం. కేవలం సీమాంచల్ అభివృద్ధి మండలి ఏర్పాటు చేస్తామని లిఖిత పూర్వక హామీ అడిగాం. కానీ వారు స్పందించకపోతే, మనం ఏం చేయగలం. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఆర్?జేడీ మనతో మాట్లాడడానికి, కలవడానికి సిద్ధంగా లేదు. దీనిని బట్టి మోదీ-నితీశ్ కుమార్?లు మళ్లీ అధికారంలోకి రావడానికి ఎవరు సహకరిస్తున్నారో బిహార్? ప్రజలకు గుర్తించాలి. తేజస్వి కూడా తన రాజకీయ అపరిపక్వతను గుర్తించాలి" అని ఒవైసీ అన్నారు.

# మాటిమాటికీ రిపేర్ అవుతున్న కారు- కన్స్యూమర్ కమిషన్?ను ఆశ్రయించిన కస్టమర్

సాంకేతిక లోపాలు ఉన్న విలువైన కారును వినియోగదారుడికి అమ్మినందుకు వాహన కంపెనీకి షాక్ ఇచ్చింది ఛత్తీస్?గఢ్ వినియోగదారుల కమిషన్. వినియోగదారుడికి అమ్మిన హైబ్రిడ్ కారును మార్చాలని లేదా దాని పూర్తి ధరను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని లెక్సస్ ఇండియా కంపెనీని ఆదేశించింది. ఈ మేరకు ఛత్తీస్?గఢ్ వినియోగదారుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ గౌతమ్ చౌదరి, జస్టిస్ ప్రమోద్?కుమార్ వర్మలతో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది.

అసలేం జరిగిందంటే?

రాయ్?పుర్?కు చెందిన శివాలిక్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ తమ సీఈఓ వ్యక్తిగత వాడకం కోసం రూ.కోటికి పైగా విలువైన ఓ కంపెనీకి చెందిన హైబ్రిడ్ కారును 2023 అక్టోబరు 13న కొనుగోలు చేసింది. ఈ వాహనం ఛత్తీస్?గఢ్?లో అమ్మకానికి తెచ్చిన మొదటి మోడల్. ఆ వాహనం రిజిస్ట్రేషన్ దాదాపు ఆరు నెలల తర్వాత 2024 ఏప్రిల్ 20న జరిగింది. ఈ ఆలస్యం శివాలిక్ ఇంజినీరింగ్ అధికారులను మానసిక ఒత్తిడికి గురి చేసింది. అలాగే ఈ కారును కొనుగోలు చేసిన వెంటనే అందులో సాంకేతిక లోపం ఉన్నట్లు



వినియోగదారులు గుర్తించారు. కారు డెలివరీ అయిన కొద్దిసేపటికే ఆగిపోవడం ప్రారంభించింది. అలాగే ఇతర అంతరాయాలు ఏర్పడ్డాయి.

కొన్న ఆరు నెలలకు రిజిస్ట్రేషన్

ఈ క్రమంలో వినియోగదారుడు కారు కంపెనీకి సమాచారం అందించాడు. కానీ కంపెనీ అర్హత కలిగిన మెకానిక్?ను సకాలంలో పంపలేదు. అలాగే వాహన తనిఖీలో తీవ్రమైన బ్యాటరీ, లీకేజీ సమస్య ఉన్నట్లు వెల్లడైంది. ముంబయి లేదా దిల్లీలో కారును సర్వీసింగ్ చేయిస్తామని కస్టమర్?కు కంపెనీ హామీ ఇచ్చింది. కానీ విక్రేత వాహనాన్ని రిపేర్ కోసం ఒడిశా రాజధాని భువనేశ్వర్?కు పంపాడు. దాదాపు నాలుగు నెలల తర్వాత కారును తిరిగి వినియోగదారునికి అప్పగించాడు. అప్పుడు కారుపై ఆరు కంటే ఎక్కువ చోట్ల డెంట్లు, గీతలు ఉన్నట్లు కస్టమర్ గుర్తించాడు. మరమ్మతు చేసినా వాహనం అంతకుముందులానే ఆగిపోయింది. దీంతో వినియోగదారుడు వినియోగదారుల కమిషన్?ను ఆశ్రయించాడు. కన్స్యూమర్ కమిషన్ విచారణ సమయంలో వాహన తయారీ కంపెనీ ప్రతినిధి మాత్రమే హాజరయ్యారు. తమది పెద్ద కంపెనీ అని, అందుకే వినియోగదారుడి సమస్యను త్వరగా పరిష్కరించలేకపోయామని కంపెనీ ప్రతినిధి వాదించారు. కారు బ్యాటరీని వారెంటీ కింద మార్చామని, వాహనాన్ని మంచి కండీషన్?లో తిరిగి కస్టమర్ అందించామని పేర్కొన్నారు. అందువల్ల తమది సేవలో లోపం లేదా అన్యాయమైన వాణిజ్య పద్ధతి కాదని చెప్పారు. ఈ క్రమంలో ఇరు పక్షాల వాదనలు విన్న ఛత్తీస్?గఢ్ వినియోగదారుల కమిషన్ కీలక తీర్పునిచ్చింది. కస్టమర్?కు ఇచ్చిన హైబ్రిడ్ కారును మార్చాలని లేదా దాని పూర్తి ధరను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఛత్తీస్?గఢ్ కన్స్యూమర్ కమిషన్ సదరు కంపెనీని ఆదేశించింది. రాయ్?పుర్?కు చెందిన శివాలిక్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కొనుగోలు చేసిన రూ.కోటికి పైగా విలువైన కారులో సాంకేతిక లోపం గుర్తించిన తర్వాత కమిషన్ ఈ తీర్పునిచ్చింది. ఇది తయారీ లోపం అని పేర్కొంది. వాహన రిజిస్ట్రేషన్ ఆరు నెలల ఆలస్యం కావడానికి కంపెనీ నిర్లక్ష్యమే కారణమని మండిపడింది. హైబ్రిడ్ వాహనాలలో విద్యుత్ లీకేజీలు వంటి సమస్యలు డ్రైవర్లు, ప్రయాణీకుల భద్రతకు తీవ్ర ప్రమాదం అని స్పష్టం చేసింది.

45 రోజుల్లోగా చెల్లించకపోతే

కారు తయారీదారుడు, విక్రేత సంయుక్తంగా లేదా విడిగా ఫిర్యాదుదారుడికి 45 రోజుల్లోపు అదే మోడల్ కొత్త కారును అందించాలని కమిషన్ తెలిపింది. రిజిస్ట్రేషన్ రుసుమును కూడా భరించాలని ఆదేశించింది. లేదంటే కారు పూర్తి ధర (రూ.1,01,31,174), రిజిస్ట్రేషన్ ఛార్జీలపై (రూ.9,95,000) 6శాతం వార్షిక వడ్డీతో కస్టమర్?కు చెల్లించాలని తీర్పునిచ్చింది. 45 రోజుల్లోపు చెల్లించకపోతే ఏటా 9శాతం వడ్డీ రేటు కట్టాలని ఆదేశించింది. అంతేకాకుండా, వినియోగదారుడు అనుభవించిన వేదనకు రూ.50,000, వ్యాజ్యం ఖర్చులకు రూ.15,000 పరిహారం కూడా చెల్లించాలని ఆదేశించింది.

# డి.ఎస్.పి విష్ణుమూర్తి మరణం పోలీస్ శాఖలో తీరని లోటు - జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఫంక్షనల్ ఆర్టికల్స్ విభాగంలో డి.ఎస్.పి.గా విధులు నిర్వహిస్తున్న విష్ణుమూర్తి నిన్న రాత్రి గుండెపోటుతో అనూహ్యంగా మరణించిన విషయం బాధాకరం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ విష్ణుమూర్తి మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డి.ఎస్.పి విష్ణుమూర్తి విధేయత క్రమశిక్షణతో పని చేసిన నిజాయితీ గల అధికారి ఆయన మరణం పోలీస్ శాఖకు తీరని లోటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా పోలీస్ శాఖ తరుపున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన వర్ని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష జరిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఒకింత జాప్యం జరుగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రెండు నెలలుగా దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థి ఆర్మల గణేష్‌కు ఎమ్మెల్యే నాయిని నుంచి ఆర్థిక భరోసా

### ఎమ్మెల్యేతో పాటుగా స్వచ్ఛంద సంస్థల వారు విద్యావంతులు గణేష్ కు తోడుగా రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నాయిని



**అక్షర విజేత ఉమ్మడి వరంగల్ ప్రతినిధి :** ఎంబీబీఎస్ సీటు సాధించిన 4వ డివిజన్ పెద్దమ్మగడ్డకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ప్రతిభావంత విద్యార్థి ఆర్మల గణేష్‌కు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆర్థికంగా అండగా నిలిచారు. ఎవిద్యార్జనలో ఆర్థికభారం అడ్డుకావద్దని గణేష్‌ను అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు దీంతో ఆ కుటుంబం హర్షం వ్యక్తం చేశారు గణేష్ కుటుంబం కృతజ్ఞత తెలిపారు

# బి ఆర్ ఎస్ పార్టీ బార్వాద్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా బట్టల మైనోద్దీన్ ఎన్నిక

### కోట్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కోట్ పల్లి మండలోని బార్వద్ గ్రామంలో బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా,బట్టల మైనోదిన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని బిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్ అన్నారు. ఈ సందర్భంగా సుందరి అనిల్ మాట్లాడుతూ, పార్టీ ఎదుగుదల కోసం కృషి చేయాలని, అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మన్ దశరత్ గౌడ్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, యూత్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి,మైనార్టీ ప్రెసిడెంట్ హాజీ మస్తాన్,బీసీ ప్రెసిడెంట్ గొడ్డలి మల్లయ్య,ఎస్సీ ప్రెసిడెంట్ లక్ష్మణ్,ఎస్టీ ప్రెసిడెంట్ బాబు నాయక్,ప్రచార కార్యదర్శి ఎల్ల గౌడ్, ఇందోల్ మాజీ సర్పంచ్ రామ్ చందర్, మహబూబ్.రషీద్, దేవదాస్, యేసు,బార్వద్ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతుల మీదుగా పోలీస్ సిబ్బందికి దుస్తుల పంపిణీ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:** ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది హెూంగార్డ్స్ శ్రేయస్సు కోసం అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్ఉ ఉలెన్ జాకెట్లు టీ-షర్టు హెూంగార్డ్స్కు రేయిన్ కోట్లు అందజేశారు వాతావరణ మార్పుల క్రమంలో కూడిన విధులను దృష్టిలో ఉంచుకుని ఈ వస్తువులను అందించినట్లు ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ పెద్దన్న స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ పాల్గొన్నారు

# మహిళలు మౌనం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

### అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు

### సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల మాటలు నమ్మి జీవితాలు నాశనం చేసుకోవద్దు

### అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు

### గజ్వేల్ ఏసిపి మల్లారెడ్డి






**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ విశ్వటేజ జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి గజ్వేల్ ఏసిపి మల్లారెడ్డి గజ్వేల్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి మల్లారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్ లో భాగంగా సోమవారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తులు మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదవే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియచేయాలి. లేకపోతే పోలీసులకు, షీటీమ్స్ కు కాని సంప్రదించాలని లేదంటే డయల్ 100, సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 నెంబర్కు సమాచారం అందించాలని సూచించారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రసాద"పథకం క్రింద పర్యాటక ప్రాంతాలు ఏడుపాయల-మెదక్ చర్చ్ లకు నిధులు కేటాయించాలి

### మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి విజ్ఞప్తిమేరకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర షేకావత్ కు లేఖ రాసిన రాజ్యసభ సభ్యులు కె ఆర్ సురేష్ రెడ్డి


K.R. SURESH REDDY
MEMBER OF PARLIAMENT
(RAJYA SABHA)
LEADER - BRS PARLIAMENTARY PARTY

D.O. NO-022/MPNZM/2025

Date: 04.10.2025

To
Sri Gajendra Singh Shekhawat,
Hon'ble Minister for Tourism,
Govt. of India

Dear Sir,

I am herewith forwarding the request of Sri P. Shashidhar Reddy Ex-MLA, Medak, Telangana for development of Pilgrim centres in Medak district of Telangana. Kindly instruct for examination of the request and consider allotment of funds.

Thanking you,
Under PRASAD Scheme

Yours truly,
(K.R. Suresh Reddy)



**అక్షరవిజేత,పాపన్నపేట :** కేంద్ర పర్యాటకశాఖ ప్రసాద పథకం క్రింద ప్రసిద్ధపుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల - మెదక్ చర్చ్ లకు నిధులు కేటాయించి పర్యాటకులకు మౌళికవసతులు కల్పించి అభివృద్ధి చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్ర షేకావత్ కు రాజ్యసభ సభ్యులు కె ఆర్ సురేష్ రెడ్డి లేఖ రాశారు. ప్రధానంగా టూరిజం శాఖలో ప్రసాద స్కీము ద్వారా నిధులను మంజూరు చేయాలని కోరారు. ఏడుపాయల వన దుర్గ భవాని టెంపుల్ దగ్గర 50 దార్మిట్రీలను వంద మంది కూర్చునే విధంగా ఏర్పాటు చేయాలని, 100 కేవీఎ కెపాసిటీ గల 10 వాటర్ ట్యాంకులను, సీసీ రోడ్లను ఏర్పాటు చేసి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. మెదక్ పట్టణంలో ఉన్నటువంటి అతి పురాతనమైనటువంటి దర్గా పెద్దల సైదులు దర్గకు డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ కల్పించాలని, 50 మంది కూర్చునే విధంగా మూడు కాటేజీలను నిర్మించాలని, మెదక్ పట్టణంలోని ఈద్గా చుట్టూ కాంపౌండ్ వాలును ఏర్పాటు చేసి ఐదు కాటేజీలను నిర్మించాలని కోరారు.మెదక్ టౌన్ గ్రేవ్ యార్డ్స్ వద్ద హైమాక్స్ లైట్లు లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చి దగ్గర ఒక వెయ్యి మంది కూర్చునే విధంగా కాన్ఫరెన్స్ హాల్ ను ఏర్పాటు చేయాలని, సిఎస్ఐ కాంపౌండ్ లో సిసి రోడ్లను, సిఎస్ఐ కాంపౌండ్ చర్చి లోపల ఐదు 100 కేవీఎ కెపాసిటీతో కూడినటువంటి వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలన్నారు. ల్యాండ్ స్కేప్ ను సీఎస్ఐ చర్చిలో 10 కాటేజీలను ఏర్పాటు చేసి, మెదక్ టౌన్ లో ఉన్నటువంటి పెద్ద బజార్లో ఉన్నటువంటి జుమామసీద్ ను అభివృద్ధి చేయాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని ఎంపీ సురేష్ రెడ్డి కి అందజేయగా స్పందించి ప్రసాద పథకం క్రింద నిధులు మంజూరు చేయాలని కేంద్ర టూరిజం శాఖ మంత్రి గజేంద్ర షేకావత్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తెలిపారు

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి సంప్రదించండి

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సైబర్ మోసాల పట్ల నిజామాబాద్ జిల్లా ప్రజలు అవగాహనతో అప్రమత్తతో వ్యవహరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాదు జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి గత నెల రోజులలో 8 ఫిర్యాదులు అందాయని అందులో ముఖ్యంగా సోషల్ మీడియా ఫ్రాడ్, డిజిటల్ మార్కెటింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ వలాంటి మొదలగు మోసాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని వాటిని నమ్మవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల ఉచ్చులో పట్టబడితే వారు 1930 ద్వారా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సంప్రదించాలని లేదా %ఃఃఃఏఎవితఎవిఅఏవఎ.వ్రతీఃఐఅఆ% లాగిన్ అయి రిపోర్ట్ చేయగలరని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి గంటలోపు ఫిర్యాదు చేసిన యెడల జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించిన వారి అకౌంట్లో డబ్బులను ఆపి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ బృందంచే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ వారియర్స్ ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతను నిరుద్యోగ్ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిజామాబాద్ సి.సి.పి.యస్ లో మార్చ్ 2025 నుండి సెప్టెంబర్ 2025 వరకు మొత్తం నమోదు అయ్యిన సైబర్ కేసుల సంఖ్య 33 అని, కోల్పోయిన డబ్బులు మొత్తం రూ : 4,92,54,875-00 వాటిల్లో రికవర్ చేయబడినవి రూ: 87,29,839-00 వివర రకాలైన సైబర్ మోసాలు అనగా డిజిటల్ అరెస్ట్, బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, సైబర్ స్టేషర్ తదితర వాటిచేత ప్రజలు బాధితులు అయ్యారన్నారు. నిజామాబాదు జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ లోని వినాయక్ నగర్ కి చెందిన ఒక వ్యక్తి బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ లో రూ : 10,51,533-00 డబ్బులు కోల్పోతే, రూ : 7,89,979-00 సి.సి.పి.యస్ నిజామాబాదు వారు రికవర్ చేయడం జరిగిందని, ఆర్మూర్ డివిజన్ కి చెందిన ఒక వ్యక్తి బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ లో రూ : 52,50,297/- డబ్బులు కోల్పోతే, రూ :27,25,725/- సి.సి.పి.యస్ నిజామాబాదు వారు రికవర్ చేయడం జరిగిందన్నారు. నిజామాబాదు కి చెందిన మరొక వ్యక్తి ని సైబర్ నేరాళ్ళు డిజిటల్ అరెస్ట్ ని బెదిరించి అతనియొక్క రూ : 30,81,000/- (ఆర్.టి.జి.యస్ ట్రాన్సాక్షన్ ద్వారా లూటీ చేస్తే, రూ : 20,81,000/- సి.సి.పి.యస్ నిజామాబాదు వారు రికవర్ చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ సైబర్ క్రైమ్ బృంద సభ్యులు ఏసిపి వై. వెంకటేశ్వరరావు , ఇన్స్పెక్టర్ ముహమ్మద్ ముఖిత్ పాషా , ఎస్సై ఎం. ప్రవళిక , హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ , కానిస్టేబుల్ శ్రీరామ్, సురేష్, నాగభూషణం, నరేష్, ప్రవీణ్, రాఘవేంద్ర ,సుమలత, శృతి ,రమ్య తదితరులున్నారు. ప్రస్తుత సమాజంలో చాలా రకాలైనటువంటి నేరాలు , సైబర్ క్రైమ్ ద్వారా జరుగుతున్నాయి. వాటి వల్ల ప్రజలు మోసం పోతున్నారనే విషయాన్ని గ్రహించాలని, ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన వాటిని మాత్రమే నమ్మే విధంగా ఉండాలని సూచించారు.

# జడ్పీటీసీ-ఎమ్ పి టి సి ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చిన శెట్టి




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో రఘునాథ పాలెం మండల కన్వీనర్ వా%శ%కు%దితో దీపానాయక్ అధ్యక్షతన ఆరోజు జెడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల సమావేశం జరిగింది ఈ సమావేశానికి మూడు గ్రామాల నుండి పువ్వాడ నగర్, శివాయిగూడెం, మంచుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల ఇంఛార్జి కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మనమంతా ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ మూడు గ్రామాల్లో ఎంపీటీసీ మరియు జెడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ..శివాయిగూడెం గ్రామ ఇంఛార్జి సయ్యద్ అల్తాఫ్ , పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ఇంఛార్జి కమతం రామకృష్ణ మరియు కాంపాటి వెంకన్న పాల్గొన్నారు..అదే విధంగా పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం నుంచి బి ఆర్ ఎస్ ఉప సర్పంచ్ మరియు వారితో పాటు ఒక 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో శెట్టి రంగారావు , దీప్లా నాయక్ ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు.మంత్రి తుమ్మల అభివృద్ధిని చూసి ఆకర్షితులయ్యి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యామని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ గ, షేక్ సిద్దిక్ , రాయల మోహనరావు, రాయల శ్రీనివాసరావు ,బక్కా స్వాతి,జ్యోతి, లీల, గార్లపాటి ముత్తయ్య,గుగులోత్ బాలాజీ, బాబులాల్, బానోత్ దశరథ్ మరియు వాంకుడోత్ బాషా తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా 2006-2007 బ్యాచ్ గెట్ టుగెదర్

### నిర్మల హై స్కూల్ బల్లేపల్లి



**అక్షర విజేత ఖమ్మం;-** ఖమ్మం నగరం లో ని బల్లేపల్లి నిర్మల హై స్కూల్ 2006-2007 బ్యాచ్ విద్యార్థుల గెట్ టుగెదర్ కార్యక్రమం ఖమ్మం నగరంలోని గొరిల్లా ఫంక్షన్ హాల్ లో ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు వంద మందికి పైగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ పాత మిత్రులను, గురువులను కలుసుకోవడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్ననాటి స్కూల్ జ్ఞాపకాలను స్మరించుకుంటూ పరస్పరం సంతోషంగా మాట్లాడుకున్నారు. కార్యక్రమం ఆరంభంలో పూర్వ విద్యార్థులు స్కూల్ గురువులను సన్మానించారు. అనంతరం అందరూ కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొంతమంది విద్యార్థులు తమ విద్య, వృత్తి అనుభవాలను పంచుకున్నారు. పాత స్నేహ బంధాలు మరింత బలపడేలా ఈ గెట్ టుగెదర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాల్గొన్న వారు భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తూ, పాత స్నేహ బంధాలను కొనసాగించాలని నిర్ణయించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహక కమిటీ సభ్యులు, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ ఎంపీ నామ ఆశీర్వాదాలు, పరామర్శలు






**అక్షర విజేత ఖమ్మం టౌన్ :** బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించారు. అలాగే కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఖమ్మం పట్టణం, టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో రిటైర్డ్ టీచర్ నాగబత్తిన భాస్కర్ కుమారుడు వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త, మార్కెట్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు గొడవర్తి రామారావు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా సోమవారం వీడియోస్ కాలనీలోని వారి కుమారుడు స్వగృహం కు వెళ్లి రామారావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుమారులు గొడవర్తి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. తర్వాత ప్రముఖ ఛాతి వైద్యనిపుణులు డాక్టర్ కిషోర్ బాబు తండ్రి సాతంబేడు ముని రామయ్య ఇటీవల మృతి చెందగా నెహ్రూనగర్ లోని వారి స్వగృహానికి నామ వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, కిషోర్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమాల్లో నామతో పాటు కనకమేడల సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వర్లు, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, చావా రాము, చిగురు ప్రభాకర్, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మానాన్నలకు నామ ఘన నివాళులు





**అక్షర విజేత ఖమ్మం టౌన్ :** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాతృమూర్తి నామ వరలక్ష్మి ఐదవ వర్ధంతి సందర్భంగా, ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలోని నామ ముత్తయ్య - వరలక్ష్మి స్మృతివనంను సోమవారం నాడు నామ తన సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య, సోదరి కమ్మ ధనమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మానాన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు నెహ్రూనగర్ లో స్వగృహం వరలక్ష్మి నిలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి సాగర్ జలాల్లో పిండప్రదానం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో స్మృతివనం లో తన తల్లిదండ్రుల చిత్రపటాలను వీక్షించారు. తనకు ఎల్లప్పుడూ తల్లిదండ్రుల స్ఫూర్తి మార్గదర్శకమని నామ పేర్కొన్నారు. తన తల్లిదండ్రులు జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి, విలువలతో జీవించారని గుర్తుచేశారు. అమ్మ త్యాగం, దాతృత్వం కుటుంబానికి ఆదర్శమని చెప్పారు. నామ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేస్తున్న సంగతి మనందరికి తెలిసిందే. ఈ కార్యక్రమంలో నామతో పాటు నామ తరుణ్, కనకమేడల సత్యనారాయణ, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, వనం నగేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొని నామ ముత్తయ్య-వరలక్ష్మి విగ్రహాలకు పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

# కోట్ల విలువైన భూములు దర్జాగా కబ్జాలు..

కండ్ల ముందు కనిపిస్తున్న ఎందుకు కేసులు పెట్టరు...

అనుమతి లేకుండానే రెస్టారెంట్లు,స్పోర్ట్స్ క్లబ్బు...

ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఎం డిమాండ్...

కోట్ల విలువైన భూములు దర్జాగా కబ్జాలు..

కండ్ల ముందు కనిపిస్తున్న ఎందుకు కేసులు పెట్టరు...

అనుమతి లేకుండానే రెస్టారెంట్లు,స్పోర్ట్స్ క్లబ్బు...




**అక్షర విజేత పటాన్‌చెరు :** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్న పట్టించుకునే నాధుడు లేదని సిపిఎం సీనియర్ నాయకులు నరసింహారెడ్డి అన్నారు. బీరంగూడ కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారిపై గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 999లో జరుగుతున్న కబ్జాలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల విలువ చేసే భూములు రియల్ ఎస్టేటర్లు,రాజకీయ నాయకులు కబ్జా చేస్తున్న చూసి చూడనట్లుగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎసర్వే నెంబర్ 999 లో 13 ఎకరాల 13 గుంటల భూమి రికార్డుల ప్రకారం ఉందని అన్నారు.అయితే రెండు వైపులా ప్రైవేటు వ్యక్తులు చేసిన వెంచర్లలో ఇప్పటికే కబ్జాకు గురైందని,ఇప్పటికే ప్రభుత్వ భూమిలోకి జరిగి ఇంటి నిర్మాణాలు చేశారని, ఇంకా చేస్తున్నారని,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ బిగిస్తున్నారని అన్నారు.ప్రస్తుతం ప్రధాన రహదారికీ అనుకొని ప్రైవేటు వ్యక్తులు రెవిన్యూ అధికారులు వేసిన ఫెన్సింగ్ తొలగించి,పెద్ద పెద్ద బోర్డులు పెట్టి అనుమతులు లేకుండా రెస్టారెంట్లు,ప్లే క్లబ్లు,స్పోర్ట్స్ క్లబ్బులు అనేక రకాలుగా వ్యాపారలు చేస్తున్నారని అన్నారు.పేదలు గుడిసె వేసుకోవడానికి గుంట భూమి ఇవ్వని ప్రభుత్వం, రాజకీయ అండదండలతో కోట్ల విలువచేసే భూములను ప్రైవేటు వ్యక్తులు అధికారులు వేసిన ఫెన్సింగ్ ను కూడా తొలగించి కబ్జాలు చేస్తుంటే ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.అనేకసార్లు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వ భూమిలో వేసిన బోర్డులను తొలగించి,చుట్టూ ఫెన్సింగ్ వేయాలని,హెచ్చరిక బోర్డులు పెట్టాలని, కబ్జాదారులపై కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాండురంగారెడ్డి,జార్జ్,శ్రీనివాస్ రెడ్డి,అంజిరెడ్డి,రమణయ్య, కిషోర్,రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్న పట్టించుకునే నాధుడు లేదని సిపిఎం సీనియర్ నాయకులు నరసింహారెడ్డి అన్నారు. బీరంగూడ కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారిపై గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 999లో జరుగుతున్న కబ్జాలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల విలువ చేసే భూములు రియల్ ఎస్టేటర్లు,రాజకీయ నాయకులు కబ్జా చేస్తున్న చూసి చూడనట్లుగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సర్వే నెంబర్ 999 లో 13 ఎకరాల 13 గుంటల భూమి రికార్డుల ప్రకారం ఉందని అన్నారు.అయితే రెండు వైపులా ప్రైవేటు వ్యక్తులు చేసిన వెంచర్లలో ఇప్పటికే కబ్జాకు గురైందని,ఇప్పటికే ప్రభుత్వ భూమిలోకి జరిగి ఇంటి నిర్మాణాలు చేశారని, ఇంకా చేస్తున్నారని,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ బిగిస్తున్నారని అన్నారు.ప్రస్తుతం ప్రధాన రహదారికీ అనుకొని ప్రైవేటు వ్యక్తులు రెవిన్యూ అధికారులు వేసిన ఫెన్సింగ్ తొలగించి,పెద్ద పెద్ద బోర్డులు పెట్టి అనుమతులు లేకుండా రెస్టారెంట్లు,ప్లే క్లబ్లు,స్పోర్ట్స్ క్లబ్బులు అనేక రకాలుగా వ్యాపారలు చేస్తున్నారని అన్నారు.పేదలు గుడిసె వేసుకోవడానికి గుంట భూమి ఇవ్వని ప్రభుత్వం, రాజకీయ అండదండలతో కోట్ల విలువచేసే భూములను ప్రైవేటు వ్యక్తులు అధికారులు వేసిన ఫెన్సింగ్ ను కూడా తొలగించి కబ్జాలు చేస్తుంటే ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.అనేకసార్లు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వ భూమిలో వేసిన బోర్డులను తొలగించి,చుట్టూ ఫెన్సింగ్ వేయాలని,హెచ్చరిక బోర్డులు పెట్టాలని, కబ్జాదారులపై కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాండురంగారెడ్డి,జార్జ్ ,శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, రమణయ్య, కిషోర్, రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో "బాకీ కార్డు" ఉద్యమంపై కీలక సమావేశం



**అక్షర విజేత, దుండిగల్ :-** కాంగ్రెస్ ప్రభుత్వ నయవంచక హామీలను ప్రజల ముందుకు తీసుకువెళ్లేందుకు తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున సిద్ధమవుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,"బాకీ కార్డు ఉద్యమం"ను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో మేడ్చల్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొని కీలక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ మంత్రి మల్లా రెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, అలాగే మాల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో పాటు జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు.ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న మోసపూరిత వైఖరిని బహిర్గతం చేయడమే బీఆర్ఎస్ "బాకీ కార్డు" ఉద్యమ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు తాము ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీగా బీఆర్ఎస్ నిలిచిందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రజల్లో బాకీ కార్డులను పంచి అవగాహన కల్పించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ వంచనను ప్రజల ముందుకు తీసుకువెళ్లి, బీఆర్ఎస్ పార్టీ ప్రజా హక్కుల కోసం మళ్లీ ఆందోళన బాట పట్టనుందని నేతలు స్పష్టం చేశారు

# మాజీ సర్పంచ్ స్వామి ని పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మపూర్ మాజీ సర్పంచ్ కొలిచెలిమే స్వామి తండ్రి మల్లయ్య 78 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజు మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఏఎంసి మాజీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, కొండపాక్ మాజీ ఎంపీపీ ర్యాగల దుర్గయ్య, సోమవారం రోజు ఉదయం పరామర్శించారు. మల్లయ్య మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతితో పాటు సంతాపం వ్యక్తం చేశారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కాంక్షించారు. వారి వెంట బిఆర్ఎస్ సీనియర్ నేతలు రమేష్ గౌడ్, నిమ్మ రమేష్ ,శిలాసారం ప్రవీణ్ ,నిజామోద్దీన్,తదితరులు ఉన్నారు.

# బతుకమ్మలకు బహుమతుల ప్రధానం....



**అక్షరవిజేత మామడ :** బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని చివరిరోజున మండలం లోని పొన్కల్ గ్రామంలో విడిసి,ఆలయ అభివృద్ధి కమిటీ వారు బహుమతులను అందజేశారు. మహిళామణులు బతుకమ్మలను అందంగా సర్వాంగ సుందరంగా అలంకరించి వెంకటేశ్వర దేవాలయ ఆవరణ లో ఏర్పాటు చేసిన వేదిక పై ప్రదర్శించారు. రెడ్డీస్ మహిళలు తయారు చేసిన బతుకమ్మకు మొదటి బహుమతి, రెండవ బహుమతి డి.నవనీత, మూడవ బహుమతి శ్రీరామ్ యూత్ (కుమ్మరి) వారిని విజేతలుగా ప్రకటించి సోమవారం రోజున బహుమతులను అందజేశారు. గ్రామంలో వీడీసీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ ఉమేష్ రెడ్డి, క్యాషియర్ నిమ్మతోట గంగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్లు చిట్యాల రాజారెడ్డి, రాజేశ్వర్, క్యాషియర్ శ్రీనివాస్, నాయకులు సుధాకర్ రెడ్డి, నర్సారెడ్డి, సుదర్శన్ ఆలయ, వీడీసీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బైకు ల దొంగ అరెస్ట్...రిమాండ్ కు తరలింపు



**అక్షరవిజేత మామడ :** గత కొద్ది రోజులుగా వివిధ గ్రామాల్లో బైక్ లన దొంగతనం చేస్తున్న వ్యక్తి ని సోమవారం అరెస్టు చేసి బైకులను స్వాధీనం చేసుకున్నామని సోన్ సిఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ అశోక్ లు అన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించారు. మండలంలోని కిషన్ రావుపేట్ గ్రామానికి చెందిన బాణావత్ వెంకట్రావు గత కొంతకాలం నుంచి జల్సాలకు అలవాటు పడి బైకులను దొంగతనం చేయడం మొదలుపెట్టాడు. పరిమండల్ గ్రామానికి చెందిన ధర్మన్న, ఆర్మూర్ కు చెందిన మరో వ్యక్తి బైక్ లను దొంగిలించాడు. అనుమానం రావడంతో బైక్ పై వెళ్తున్న వెంకట్రావును పట్టుకుని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వారు పేర్కొన్నారు.

# జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా రామ్ తాల్లూరి నియామకం శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** తెలంగాణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సినీ నిర్మాత శ్రీ రామ్ తాల్లూరి పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా పలువురు నేతలు ఆయనను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఆయనతో భేటీ అయిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ నందగిరి సతీష్, జీవన్ వడ్లకొండ, లక్ష్మీ సకలబత్తుల, రమ్య సకలబత్తుల, దారపు దుర్గా ప్రసాద్, సంపంగి నాగరాజు, కిరణ్ ఇండ్ల, రామ కృష్ణ తదితరులు పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు.పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.రామ్ తాల్లూరి జనసేన పార్టీ పట్ల తన అంకితభావాన్ని వ్యక్తం చేస్తూ, నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు

# ప్రజావాణిలో 18 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో వివిధ ఫిర్యాదులకు సంబందించిన బాధితుల వద్ద నుండి 18 ఫిర్యాదులను స్వీకరించినట్లునిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించా ల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు.

# కార్యకర్తల,నాయకుల సమష్టి కృషి తోనే గెలుపు సాధ్యం! కోండ్ర రాజారెడ్డి



**అక్షర విజేత మామడ:** భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన కోండ్ర రాజారెడ్డి,జనరల్ సెక్రెటరీ విలాస్ ని మండల కేంద్రం లో సోమవారం రోజున పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ సందర్భం గా కార్యకర్తలనుద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలో గ్రూపు తగదాలకు రావు లేకుండా క్రమశిక్షణతో కష్టపడి పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేసి ముందుకెళ్లాలని మాట్లాడారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ న్యాయవాది సీనియర్ నాయకులు మండల ఇంచార్జ్ సాహెబ్ రావు, సీనియర్ నాయకులు బాపూ రెడ్డి నర్సారెడ్డి మండల ఉపాధ్యక్షులు లక్ష్మి ,చిన్నారెడ్డి లింగారెడ్డి,నరేందర్ రెడ్డి,పవన్ చిన్న ఆశన్, పందిరి సూరి, గోవర్ధన్ మల్లయ్య, రిత్విక్ శ్యమంత్ రెడ్డి, నరేష్ ,సిలివేరి రాజేశ్వర్ సత్యపాల్ నరేందర్ రెడ్డి గంగాధర్ ఇతరులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## తలసాని పుట్టినరోజు వేడుకలు....

## వీల్ చైర్స్ పంపిణీ చేసిన నాగరాజు గౌడ్







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేసినట్లు బీఆర్ఎస్ సీనియర్ నేత రాగా నాగరాజు తెలిపారు. తలసాని పుట్టినరోజు వేడుకలను ఉజ్జయిని మహంకాళీ దేవాలయంలో నిర్వహించి కేక్ కట్ చేసినట్లు స్పష్టం చేశారు.కోవిద్ సమయం నుంచి సేవా కార్యక్రమాలు చేపట్టి తమ వంతుగా సహకారం అందిస్తున్నట్లు వివరించారు. తలసాని కుటుంబంలో ఎవరి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించనా ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, బోయిన్పల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ ఎండి అఖిల్, మోయిన్ భాయ్, జనరల్ సెక్రెటరీ ఎండి ఆరిఫ్, బంతి నరసింహ, షేక్ ఆరిఫ్, సైడ్ అఫ్జల్, ఎండి సిద్ధి, అజ్గెర్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

### బిటిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్



**అక్షర విజేత గజ్వేల్ :** వృత్తులన్నిటిలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ అన్నారు. మండల పరిషత్ ఉన్నత పాఠశాల బంగ్లా వెంకటాపూర్ పాఠశాలలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు తిగుళ్ల ప్రభాకర్ ఉద్యోగ విరమణ అభినందన సభకు హాజరై అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని వృత్తులన్నిటిలలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని అలాంటి ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో 29 సంవత్సరాలు తన సేవలు అందించి ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు ప్రభాకర్ అని కొనియాడారు. సుదీర్ఘ కాలం పని చేసినప్పటికీ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ సహజమని అన్నారు.గతంలో ఉద్యోగ విరమణ చేసినప్పుడు ప్రతి ఉపాధ్యాయునికి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించేవారని,కానీ ప్రస్తుతం ప్రభుత్వాలు ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించడం ప్రభుత్వాల నైతిక బాధ్యత అని వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రం రాజయ్య,రాజులు,యూసుఫ్, జోన్ కన్వీనర్ శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి,జిల్లా కౌన్సిలర్ ఎల్లయ్య,నరసింహులు గౌడ్,దమ్మని మల్లయ్య,గజ్వేల్, ములుగు,జగదేపూర్,వర్గల్ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్యాసాగర్,విద్యాదర్ రెడ్డి,రాజనర్సింహ, సత్తయ్య, పర్వతం నరసయ్య, కర్ణాకర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన వినయ్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం లో సోమవారం పరామర్శించారు. గత నెల 29 న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సోమవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఆర్మూర్ ఎ ఎం సీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, అశోక్ భూపేందర్,నటరాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## 7 కిలోల ఎండు గంజాయి పట్టివేత

### ముగ్గురిని అదుపులోకి తీసుకుని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ సభ్యులు నగరంలో ఎండుగంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విలాస్, ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ వెంకటేశ్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రంకు చెందిన ఓ మైనర్ బాలుడితో కలిసి సిరికొండకు చెందిన వంశీ, తొర్రి తరుణ్ లు తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి నిజామాబాద్ నగరంలో ఎక్కువ ధరకు అమ్ముతుండా పక్కా సమాచారం మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ ఎండుగంజాయి అమ్మడానికి వచ్చిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి వారి వద్ద నుంచి వారి వద్ద నుంచి 7కిలోల 700 గ్రాముల ఎండుగంజాయి, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్సై రాంకుమార్, హెడ్ కానిస్టేబుళ్లు నారాయణరెడ్డి, రాజన్న, భూమన్న, హెడ్ కానిస్టేబుల్ భోజన్న, విష్ణు, అవినాష్, శ్యాం, సాయి, ఉత్తమ్, రాంబచ్చన్, ఆశన్న, లక్ష్మణ్, గంగారాం, మంజుల, సుకన్యలు పాల్గొన్నారు. ఎవరికైనా గంజాయి గురించి సమాచారం తెలిస్తే 8712658971కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

## భక్తితో మారు మోగిన దాద్ పల్లి



ఘనంగా శ్రీశ్రీశ్రీ ఈశ్వర రామాంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టలు.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** శ్రీశ్రీశ్రీ ఈశ్వర రామాంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టలు రంగారెడ్డి జిల్లా మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం నుండి సోమవారం వరకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలు,



నిగ్రహం, యజ్ఞహోమంలతో ధ్వజస్తంభ ప్రతిష్ట జరుగుతుండగా గ్రామస్తులు దైవ ఆరాధనతో చప్పట్లతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీపతి గౌడ్, రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి నాయకులు బోస్ పల్లి ప్రతాప్, కర్నాటి రమేష్ గౌడ్, రాజు నాయక్, మాధగోని జంగయ్య గౌడ్, శ్రీమాత చండి ఉపాసకులు రేవల్లి రాజేష్ శర్మ, గ్రామ పురోహితులు మడుపు నటరాజ్ శర్మ, శ్రీమాన్ భక్త సురేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## చిరు వ్యాపారులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి



**అక్షర విజేత గజ్వేల్ :** కొమురవెల్లి కమాన్ వద్ద సీతాఫల్ పండ్లు అమ్ముకుంటున్న చిరు వ్యాపారులకు రోడ్డు ప్రమాదాల గురించి గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి అవగాహన కల్పించారు. సీతాఫల్ అమ్మే కార్మికులు రోడ్డుకు దగ్గరగా బుట్టలు పెట్టుకొని అమ్మ వద్దని రోడ్డుకు కొద్ది దూరంలో పెట్టుకొని సీతాఫల్ పెట్టుకుని అమ్మాలని వచ్చిపోయే వాహనాలను గమనిస్తూ ఉండాలని సూచించారు.రోడ్డు పక్కన పెట్టుకుంటే ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్,ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి లక్ష్యం

### జడ్పీటిసి గా అవకాశం ఇవ్వాలి

### బైరెడ్డి కొండల్ రెడ్డి



**అక్షర విజేత, దేవరకొండ :** ఉమ్మడి చందంపేట మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బైరెడ్డి కొండల్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారంగా మన అందరి నాయకుడు దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గ్రామ ఉపసర్పంచిగా జిల్లా జనరల్ సెక్రెటరీ ఉమ్మడి చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై తిమ్మాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా అనేక హోదాల్లో గ్రామాల అభివృద్ధికై పని చేస్తూ నిర్వహించే ఎన్నికల్లో రిజర్వేషన్ జనరల్ కావడంతో ఉమ్మడి చందంపేట నేరేడు గుమ్మ మండలంలో జెడ్పిటిసిగా తెలంగాణ పెద్దన్న మాజీ మంత్రి జానారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనేక రాజకీయ పదవుల్లో సేవలు అందించిన మహానీయులు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్. మండల కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో కాంగ్రెస్ పార్టీ తరపున నన్ను జెడ్పిటిసిగా ఒకసారి అవకాశం ఇస్తే మండల అభివృద్ధి లక్ష్యం చేస్తానని అన్నారు

## పాపన్నపేట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ గా శ్రీనివాసరాజు



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల వ్యవసాయ అధికారిగా ప్రత్తిగుడుపు శ్రీనివాస రాజు సోమవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ళ క్లస్టర్ నంద (వ్యవసాయ విస్తరణ అధికారి ) గా పని చేస్తున్న వారికి వ్యవసాయ అధికారిగా పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన పి నాగమాధురి మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి బదిలీ పై వెళ్లారు.

## యాచారం ఎంపీటీసీల అభ్యర్థుల ప్రకటనపై అభిప్రాయ స్వీకరణ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచారం డిఎస్ఆర్ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ ఆధ్వర్యంలో రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీల అభ్యర్థుల పేర్ల స్వీకరించి, ముఖ్య కార్యకర్తల, నాయకుల అభిప్రాయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, సహకార సంఘ బ్యాంక్ మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి, మహిళా నాయకురాలు అమృత సాగర్, యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దెంది రామిరెడ్డి, యాచారం మండలం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి మూతిరం, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గులాం అక్బర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, డిసిసి అధికార ప్రతినిధి వరుకు పలు సుధాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరుకుప్పర తిరుమలేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లిక్కి పాండురంగ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిన్నోళ్ల మల్లేష్, యువజన కాంగ్రెస్ యాచారం మండల అధ్యక్షుడు పాశం జయప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య చికిత్స,అద్దాల పంపిణీ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బోయిన్పల్లి 119 డివిజన్ పరిధిలో ఉచిత కంటి ఆపరేషన్ల రెండో విడతకు ఎంపికైన 25 మందిని పుష్పగిరి ఆసుపత్రికి తరలించారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి ఓమెన్ చండీ జ్ఞాపకార్థంగా ఏర్పాటైన ఓమెన్ చండీ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గత నెల 22 వ తేదీన అస్మత్పేట్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి అద్దాలు మరియు నేత్ర చికిత్స శిబిరంలో ఎంపికైన రోగులను ఈరోజు తరలించారు. ఈ కార్యక్రమానికి బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సహకారం అందగా, ఆయన స్వయంగా రోగులను బస్సులో పుష్పగిరి ఆసుపత్రికి పంపించారు. ఫౌండేషన్ ప్రతినిధి మహేందర్ యాదవ్ ఈ సేవా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సామాజిక సేవే మన కర్తవ్యం, ఇలాంటి వైద్య సేవల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగు నింపగలిగితేనే ప్రజా ప్రతినిధిగా సంతృప్తి కలుగుతుందని అన్నారు.

## కంటోన్మెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రత్యేక అభివృద్ధి నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. స్థానిక నాల్గో వార్డు ఎల్ ఐ సీ కాలనీలో 30 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్,సుమారు 7 లక్షల రూపాయలతో బోర్ వెల్ పనులను భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోత్సాహం, సహకారంతో నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మంచినీటి సమస్యకు చేక్ పెట్టేందుకు ఎక్కడికక్కడ బోర్ వెల్ లను వేయిస్తున్నామని, కాలనీ వాసులు ఫంక్షన్ లను, మీటింగ్ లను పెట్టుకోడానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.ఎన్నో ఏళ్ళ నుంచి పరిష్కారానికి నోచుకోని పనులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్య నారాయణ, సురేఖ, వెంకటేష్, టెంపుల్ కమిటీ చైర్మన్ సాంబశివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా రద్దీ నేపథ్యంలోఉద్యోగుల కు ఆర్ టి సి చిరు సహాయం



**అక్షర విజేత ఖమ్మం:** టీజీఎస్ ఆర్టీసీ ఎండి. నాగిరెడ్డి ఆదేశాల మేరకు .దసరా పండుగ రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ లో పనిచేసే డ్యూటీ లో ఉన్న ఉద్యోగులకు ఖమ్మం రిజినల్ మేనేజర్ సరి రామ్. చేతుల మీదుగా డ్యూటీలో ఉన్న కండక్టర్, డ్రైవర్లు మరియు సూపర్వైజర్, సెక్యూరిటీ సిబ్బంది కి భోజనం ప్యాకెట్లను అందజేశారు కార్యక్రంలో డిప్యూటీ రిజినల్ మేనేజర్ మల్లయ్య, డిఎం శివప్రసాద్ మరియు సెక్యూరిటీ ఎస్ ఐ కోటాజీ పాల్గొన్నారు.

# ఘనంగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు








**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ ఆవరణలో పార్టీ నాయకులు, ఆలయ మాజీ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు తులాభారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయం బయట ఏర్పాటు చేసిన వేడుకలో భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సనత్‌నగర్ నియోజకవర్గంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలు, ఇతర జిల్లాల నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పూలమాలలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘన సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన తలసాని శ్రీనివాస్ యాదవ్ జీవితం, రాజకీయ ప్రస్థానం, సాధించిన విజయాలను ప్రతిబింబించే డాక్యుమెంటరీను ప్రదర్శించారు. అలాగే, బేగంపేట డివిజన్ నాయకుడు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. కార్వాన్ నాయకుడు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పూలమాలను క్రేన్ సాయంతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అలంకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు టి. మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, కె. కిరణ్మయి, మాజీ చైర్మన్‌లు దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, గజ్జెల నగేష్, నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనంద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పార్టీ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, కె. కిషోర్ కుమార్, నాగులు, ఏసూరి మహేష్, లక్ష్మీపతి, మహేష్ యాదవ్, ప్రేమ్, బాలరాజ్ యాదవ్, శైలేందర్, సాగర్ ముదిరాజ్, ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, కుమార్ యాదవ్, రామ్ నివాస్ బన్సాల్, పీయూష్ గుప్తా, మహేందర్, ఆనంద్ పాటిల్, చంద్ర ప్రకాష్, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి, ఐపీఎస్ మహేష్ భగవత్,ని కలిసిన గ్రూప్-1 ఆఫీసర్ గడ్డమిది జయకృష్ణ

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన గడ్డమిది జయకృష్ణ ఇటీవల తెలంగాణ రాష్ట్ర గ్రూప్-1 పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ (ఏటీఓ) గా నియమితులైన . తాజాగా ఆయన తెలంగాణ రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి (డీజీపీ) బత్తిని శివదర్ రెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శివదర్ రెడ్డి,కి జయకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. డీజీపీ కూడా తమ సొంత ప్రాంతమైన ఇబ్రహీంపట్నంలో జయకృష్ణ ఏటీఓ గా సేవలు అందించబోతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

**డీజీపీ మాట్లాడుతూ**

సాధారణ రైతు కుటుంబం నుండి కష్టపడి గ్రూప్-1 స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వకారణం. ఇలాంటి యువత సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు. ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నాను, అని అభినందనలు తెలిపారు. జయకృష్ణ, ప్రముఖ సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్, ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భగవత్, జయకృష్ణతో సుదీర్ఘంగా చర్చించి, ఆయన భవిష్యత్ లక్ష్యం అయిన యుపిఎస్సి(అల్ ఇండియా సివిల్ సర్వీసెస్) సాధనపై ప్రత్యేక సూచనలు అందించారు. గ్రూప్-1 విజయంతో ఆగిపోకుండా, అదే క్రమశిక్షణ, కృషితో యుపిఎస్సి లక్ష్యాన్ని సాధించాలి. నీకు కావాల్సిన గైడెన్స్, మోటివేషన్ ఎప్పుడైనా నా వంతుగా అందిస్తాను," అని మహేష్ భగవత్, ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జయకృష్ణ, గ్రామ యువకుడు కటికల యాదగిరి,తో కలిసి డీజీపీ శివదర్ రెడ్డి, మహేష్ భగవత్ ని మర్యాదపూర్వకంగా కలిసాము,జయకృష్ణ మాట్లాడుతూ నా కుటుంబం, నా గురువులు, నా గ్రామ ప్రజల ప్రోత్సాహం వల్లనే ఈ స్థాయికి చేరగలిగాను. కానీ నా తుదిలక్ష్యం %ఖూాజ% యుపిఎస్సి సేవలలో ప్రవేశించి దేశానికి సేవ చేయడం,"అని తెలిపారు. గ్రామీణ నేపథ్యంలో పాఠశాల విద్య పూర్తి చేసి, కష్టపడి గ్రూప్-1 స్థాయికి ఎదిగిన జయకృష్ణ విజయం, తుమ్మలూరు గ్రామ యువతకు, సమాజం కోసం కృషి చేసే నేటి తరం యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అధికారులు, స్నేహితులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.



# ఏపీలో ల్యాండ్ కన్వర్షన్ చట్టం రద్దు చేస్తూ ఆర్డినెన్స్ జారీ !

ఈ ఏడాది సెప్టెంబర్ 3 నుంచి పూర్తిగా ల్యాండ్ కన్వర్షన్ టాక్స్ రద్దు

సెప్టెంబర్ 1న గవర్నర్ ఆమోదం.3న రాజ పత్రం ముద్రిస్తూ 348(3) అనుచ్ఛేదము క్రింద ఆర్డినెన్స్ జారీ

ఏపీలో రియల్ రంగానికి ప్రభుత్వ బారీ బూస్ట్ !

ఈ చట్టం రద్దుతో రాష్ట్ర ఖజానాకు వేలాదికోట్ల గండి

ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం తిరిగి గాడిలో పడటానికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు

ప్రభుత్వ అనవ్యా నిర్ణయంతో రియల్ వ్యాపారికి ఎకరానికి రూ.3 నుంచి 10 లక్షల మేర ఆదా

పట్టణ సరళీకరణ విధానాల్లో భాగంగా సామాన్యుడికి కూడా అన్ని వసతులతో లే అవుట్లలో ప్లాట్ క్రయవిక్రయాలకు వీలు కల్పిస్తూ కన్వర్షన్ టాక్స్ రద్దు







**అక్షర విజేత పాయకరావుపేట :** ఏపీలో ఇప్పటివరకు అమలులో ఉన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) ల్యాండ్ కన్వర్షన్ చట్టం 2006 (2006 లోని 3వ చట్టము)ను అధికార ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తాజాగా ఈ రద్దు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 3 వ తేదీ నుంచి పూర్తిగా ల్యాండ్ కన్వర్షన్ టాక్స్ రద్దు చేస్తున్నట్లు రాజపత్రం ముద్రిస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. దీనికి ఈ ఏడాది సెప్టెంబర్ 1న గవర్నర్ ఆమోదం లభించగా 3న రాజ పత్రం ముద్రిస్తూ 348(3) అనుచ్ఛేదము క్రింద 4 పేజీల ప్రతులతో కూడిన ఆర్డినెన్స్ జారీ చేశారు. రాష్ట్రంలో రియల్ రంగం మరింత వృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఆర్డినెన్స్ ప్రతులు ఇప్పటికే జిల్లాలోని అన్ని రెవెన్యూ కార్యాలయాలకు చేరాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంతో పాటు సాహసోపేతంగా తీసుకున్న ఈ నిర్ణయంతో ఏపీలో రియల్ రంగానికి ప్రభుత్వ భారీ బూస్ట్ ఇచ్చినట్లయింది. రాష్ట్రంలో ఇప్పటివరకు అమలులో ఉన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు ఈ మార్పు) చట్టము, 2006 (2006లోని 3వ చట్టము)ను రద్దుతో రాష్ట్ర ఖజానాకు వేలాదికోట్ల రూపాయల మేర గండి పడినప్పటికీఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం తిరిగి గాడిలో పడటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లుగా చెబుతున్నారు. ఎవరు ఊహించని విధంగా ప్రభుత్వ అనుహ్య నిర్ణయంతో రియల్ వ్యాపారికి ఎకరానికి రూ.3 నుంచి 10 లక్షల రూపాయల మేర ఆదా అవుతుందన్న అంచనాలను వేస్తున్నారు. దీనికి గల కారణం ప్రధానంగా పట్టణ సరళీకరణ విధానాల్లో భాగంగా సామాన్యుడికి కూడా అన్ని వసతులతో కకూడినలే అవుట్లలో ప్లాట్ క్రయవిక్రయాలకు వీలు కల్పిస్తూ కన్వర్షన్ టాక్స్ రద్దు చేస్తూ ఈ మేరకు ఆర్డినెన్స్ జారీ చేసినట్లు రెవెన్యూ అధికార వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ఇళ్ల పొట్ల లేఔట్లకు సంబంధించి తొలుత ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూముల పన్ను చట్టము, 1963 (1963లోని 14వ చట్టము)ను చేస్తూరాష్ట్రంలో అప్పట్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూముల పన్ను చట్టాన్నిఅమలులోకి తీసుచ్చిన విషయం తెలిసిందే. దరిమిలా 43 ఏళ్ల తర్వాత మరల పాత చట్టాన్ని సవరిస్తూ 2006లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006 (2006 లోని 3వ చట్టము) ను శాసనం ద్వారా రూపొందించడంతో అప్పటినుంచి కొత్త చట్టం అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ చట్టం కొనసాగుతుండగా రాష్ట్రంలో రియల్ రంగం మరింత వృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది సెప్టెంబర్ 3న రాజ పత్రం ముద్రిస్తూ 348(3) అనుచ్ఛేదము క్రింద 4 పేజీల ప్రతులతో కూడిన కొత్తగా ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో రాష్ట్రంలో ఇప్పటి వరకు అమల్లో ఉన్న 2006లోని 3వ చట్టాన్ని రద్దు పరుస్తూ కొత్తగా ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. దీంతో సెప్టెంబర్ మూడో తేదీ నుంచి ల్యాండ్ కన్వర్షన్ పాత చట్టం రద్దు కాగా ఆనాటి నుంచి ల్యాండ్ కన్వర్షన్ టాక్స్ పూర్తిగా రద్దు చేస్తూ ఆర్డినెన్స్ విడుదలఅయింది. ఇది ఇలా ఉఉండగాభవన నిర్మాణ , లేఅవుట్ ఆమోదాల సరళీకరణ,సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ, అమరావతి అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు, భూ వివాదాల తగ్గింపు వంటి అనేక చర్యలు తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ భవన నియమాలు 2017 , ఏపీ భూమి అభివృద్ధి నియమాలు 2017లో మార్పులు తీసుకుని, రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేసింది. తాజాగా లేఅవుట్‌లలో కనీస రోడ్డు వెడల్పును 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించారు. గేటెడ్ కమ్యూనిటీలకు , హై-రైజ్ భవనాలకు ఆమోదాలు సరళీకరించారు. 30 మీటర్లకు పైబడిన భవనాలకు మాత్రమే పర్యావరణ డెక్ అనుమతులు అవసరం, ఐదు అంతస్తులకు దిగువ భవనాలకు ఆమోదాలు అవసరం లేదు. 500 చదరపు మీటర్లు మించిన ప్లాట్లలో సెల్లార్లు నిర్మించవచ్చు. టీడీఆర్ బాండ్ కమిటీలో రెవెన్యూ అధికారులు,సబ్ రిజిస్ట్రార్లను తొలగించి, ప్రక్రియలను వేగవంతం చేశారు. దేశంలో మొదటిసారిగా భవన, లేఅవుట్ ఆమోదాలకు ఏకీకృత సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఇది బిల్డర్లకు సమయాన్ని ఆదా చేస్తుంది. హై రైజ్ భవనాలకు సడలింపులు, నాన్ హై రైజ్ భవనాల ఎత్తును 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం, రెపో రేట్ కట్‌తో హౌసింగ్ లోన్లు చౌకగా దొరకడం మరింత మేలు చేస్తోంది. నాలా చట్టాన్ని రద్దు చేసి, వ్యవసాయ భూములను నాన్ అగ్రికల్చరల్ ఉపయోగాలకు మార్చడానికి సౌలభ్యం కల్పించారు. విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్, హైవేల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలు కూడా రియల్ ఎస్టేట్ రంగానికి బలం చేకూర్చనున్నట్లు చెబుతున్నారు. ఈ నిర్ణయాలతో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం 2025లో 15 నుంచి 20 శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు సహా మార్కెట్ వర్గాలు అంచనాల వేస్తున్నాయి. ల్యాండ్ కన్వర్షన్ రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆర్డినెన్స్ తీసుకురావడంతో రాష్ట్రంలో రియల్ రంగం మరింత అభివృద్ధి చెందడానికి వీలుందన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రాలయం లోని వ్యవసాయ కార్యాలయంలో రైతులకు పంటల కోత పై అవగాహన కల్పిస్తున్న

## మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ మరియు ఏఎస్ఓ బి సత్య ప్రకాష్





**అక్షర విజేత మంత్రాలయం :** మంత్రాలయం మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో పంటకోత రైతులకు ప్రయోగంపై అవగాహన సదస్సును మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ ఏఎస్ఓ. బి. సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ ఉద్యాన సహాయకులు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా పత్తి పంట మరియు వరి పంట కోతల ప్రయోగం గురించి వివరించడం జరిగింది. ఇందులో వరి పంట కోత ప్రయోగం కు పీఎంఎఫ్ బి వై క్రింద 30 మరియు జనరల్ సిసిఈ క్రింద6 ఉన్నాయి పత్తి కోత పంట కోత ప్రయోగం కింద 12 జనరల్ సిసిఈ లు ఉన్నాయి. మంత్రాలయం లో వ్యవసాయ అధికారి జీరా గణేష్ తెలియజేయడం జరిగింది. అలాగే పంట నమోదు ప్రక్రియ వేగంగా ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నమోదు రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది అలాగే ఫర్టిలైజర్ మరియు రబీ సీడ్ రిక్వైర్మెంట్ గురించి సూచించడం జరిగింది

# డ్రైవర్ నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణం బలి



**గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్ :** అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్: కేతపల్లి గ్రామం పానగల్ మండలం ఎడ్జ రాజ్ కుమార్ (29) అలాగే ఏదుట్ల గ్రామానికి చెందిన సంకెళ్ల పరుశరాముడు, సుగురు సాయికృష్ణ కలిసి వ్యవసాయం చేస్తున్నారు 05-10-2025 రోజున ఎడ్జ రాజకుమార్ అలాగే సంకెళ్ల పరుశరాముడు ట్రాక్టర్ తో రోటివేటర్ యొక్క బ్లేడ్ టైప్ చేస్తుండగా పరశురాముడు నిర్లక్ష్యంగా ట్రాక్టర్ను ముందుకు నడిపించడంతో రాజ్ కుమార్ రొటేటర్ లో పడి చనిపోయాడు సోమవారం ఎజ్జు అగ్గి రాముడు ఫిర్యాదు చేయగా కేస్ చేసి పోస్టుమార్టం అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు అప్పగించడమైనదని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

# ఏడుపాయలలో వైభవంగా శ్రీ వనదుర్గాభవానీ మాత పల్లఖీ సేవ





**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గాదేవి సన్నిధిలో పవిత్ర పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి వనదుర్గాభవాని మాత అమ్మవారి పల్లఖీ సేవ అంగరంగవైభవంగా జరిగింది. ఆలయ రాజగోపురంలో ఉత్సవమూర్తి అమ్మవారలకు ఆలయ అర్చకులు విశేష పూజలు, కుంకుమార్చన, విశేషాలంకరణ పౌర్ణమి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తి అమ్మవారికి పట్టువస్త్రాలు ను సమర్పించి, అర్చకులు అమ్మవారి ని అత్యంత సుందరంగా అలంకరించి మెడలో హారాలను వేసి పల్లకిలో ప్రతిష్టించారు. అనంతరం అమ్మ వారికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లఖీని వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తుల జయ జయధ్వానాలు, వేద బ్రాహ్మణ మంత్రోచ్ఛారణల మధ్య అమ్మ వారి పల్లఖీ సేవ ప్రారంభం కాగా ఆలయ సిబ్బంది, భక్తులు పల్లఖీ ని మోస్తూ, సేవలో పాల్గొంటూ వన దుర్గాదేవి ఉత్సవమూర్తి అమ్మవారిని మాడవీధులలో దివిటీల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆలయ రాజగోపురం నుండి అమ్మ వారిని మాడ వీధుల్లో పల్లఖీ సేవను భక్తుల జయ జయ ద్వానాల మధ్య వన దుర్గమ్మకు జై.. జై..అంటూ భక్తులు పిక్కటిల్లేలా భక్తి తన్మయంతో నినదించారు. పల్లఖీ సేవలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయసిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శ్యామ్ రాజ్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, రవికుమార్, బ్రహ్మచారి, ఆలయ అర్చకులు ఆర్ శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళీధర్ చారీ, రాజశేఖర్, రామారావు,పవన్, నాగరాజు శర్మ ఆలయ సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున హాజరై పల్లకీసేవలో పాల్గొన్నారు.

# మాదిగల అభివృద్ధికై కమ్యూనిటీ స్థలం కేటాయించాలని ఎమ్మార్వో కి వినతి



**అక్షరవిజేత, రామకుప్పం:** మాదిగల అభివృద్ధి కి కమ్యూనిటికి స్థలం కేటా ఇంచాలని తసేల్దార్ కి వినతి పత్రం అందచేశారు ఇ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి కుప్పం నియోజకవర్గ కో ఇన్చార్జ్ పి వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ రామకుప్పం మండలం మనేంద్రం గ్రామపంచాయతీ, మరియు గ్రామానికి చెందిన దళిత మాదిగ కులానికి చెందిన మేము సుమారు 30 కుటుంబాలు నివసిస్తున్నారు. మేము రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాం. మా మాదిగ జాతి అభివృద్ధి కొరకు మాకు ఒక కమ్యూనిటీ భవనం అవసరం ఉందని భావిస్తున్నాము. ఈ భవనం వల్ల మా మాదిగ జాతికి అనేక విధాలుగా ప్రయోజనాలు కలుగుతాయి. అదేవిధంగా సామాజిక, విద్య, వైద్య, సంస్కృతిక, సంక్షేమ, సామూహిక, కార్యక్రమాలు వివాహాలు, సభలు, విద్యా శిక్షణ సభ, వైద్య శిబిరాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కార్యకలాపాలకు ఉపయోగపడుతుంది. కొన్ని సంవత్సరాలుగా మేము నివసిస్తున్న ఇల్లకు అనుకుని మా అనుభవంలో ఉన్న స్థలాన్ని పరిశీలించి మాకు కమ్యూనిటీ భవనం నిర్మాణం కొరకు ఆ స్థలాన్ని మంజూరు చేయవలసిందిగా మా జాతీయ అభివృద్ధి కొరకు సహాయపడతారని ఆ స్థలాన్ని మాకు కమ్యూనిటీ భవనం కై కేటాయించాలని కోరగా తాసిల్దార్ వెంటనే స్పందించి కమ్యూనిటీ భవనం స్థలాన్ని మా బృందంతో పరిశీలించి కేటాయిస్తానని చెప్పారు.

# ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ సిబ్బంది







**అక్షర విజేత గోపాలపట్నం::** జివిఎంసి గోపాలపట్నం దరి వైఎస్సార్ కాలనీ లో కబ్జాకు గురైన సర్వే నెం: 124/3%ఱ%2 మరియు 122/1 నెంబర్ గల భూమి ని(376 చ.గ.లు ల్యాండ్మ మరియు 394 చ గా.లు ప్రభుత్వ భూమిని గెడ్డగా గుర్తించి) గోపాలపట్నం మండలం సర్వేయరు రెవెన్యూ సిబ్బంది సర్వే జరిపి ప్రభుత్వ భూములు గా గుర్తించి సోమవారం స్వాధీనం చేసుకున్నారు,ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు చేసిన పిర్యాదు మేరకు గోపాలపట్నం మండలం రెవెన్యూ సిబ్బంది పై చర్యలు చేపట్టారు దీంతో పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## సురేష్ బాబును సన్మానించిన రామకుప్పం నేతలు



**అక్షరవిజేత,రామకుప్పం :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక డాక్టర్ సురేష్ బాబును రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. సోమవారం మదనపల్లి పీకేఎం ఉడా కార్యాలయంలో నిర్వహించిన చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పదవిబాధ్యతలు చేపట్టిన డాక్టర్ సురేష్ బాబును రామకుప్పం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున దృశ్యాలవులతో పూలమాలలతో సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై ఎంతో నమ్మకం ఉంచి మూడు నియోజకవర్గాల పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పికేఎం కూడా చైర్మన్ పదవి ఇవ్వడం తన బాధ్యతలను పెంచిందని ముఖ్యమంత్రి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రాంత అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అలాగే తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు ముఖ్యంగా కుప్పం నియోజకవర్గ ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల ముఖ్య నేతలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్రా నారాయణ, ఎంపీపీ సులోచన గుర్రప్ప, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి నరసింహులు, మాజీ వైస్ ఎంపీపీ చిన్ని కృష్ణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు చలపతి, మాజీ రెస్కో డైరెక్టర్ రామమూర్తి, రేస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ, కామరాజు నాయక్, కృష్ణా నాయక్, జయశంకర్, జైఈ, రఘు, మనోహర్, గజేంద్ర, రామలింగారెడ్డి, చంద్రారెడ్డి, పత్రా సత్తి, రవి రెడ్డి, అవినాష్ రెడ్డి, బాలు , కుమార్, పెరుమాళ్, భానుమూర్తి, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గోపాలపట్నం లొ యువకుడు ఆత్మహత్య



**అక్షర విజేత గోపాలపట్నం::** గోపాలపట్నం లొ యువకుడు ఆత్మహత్య కు పాల్పడ్డాడు, గోపాలపట్నం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపట్నం వి.యు.డి.ఎ కాలని లొ తల్లి తండ్రుల తొ నివాసం ఉంటూ రుషికొండ గాయత్రీ కళాశాల లొ డిగ్రీ(బియస్సీ డేటా సైన్స్) చదువుతున్న మలిరెడ్డి సుమంత్ (20) ఆదివారం సాయంత్రం తమ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, గోపాలపట్నం ఆర్చ్ సమీపంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్న తండ్రి మలిరెడ్డి నారాయణరావు మేము ఉదయం తొమ్మిది గంటలకు దుకాణం కు వెల్లి సాయంత్రం ఐదు ముప్పై నిముషాలకు ఇంటికి వచ్చి చూడగా చున్నితొ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని వెంటనె కింద కు దించి చూడగా అప్పటికె మరణించినట్లు గుర్తించామని గోపాలపట్నం పోలీసులకు చేసిన పిర్యాదులొ వివరిచారు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని చరవానిని పరిశీలించి ప్రేమ విఫలం లేదా మరేదైనా కారణం కారణం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు,ఈ గోపాలపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం






**అక్షర విజేత,కమలాపూర్:** కమలాపూర్ మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాసరయ్యారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని టిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి, పదవులను కైవసం చేసుకోవాలని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. స్థానిక ఎన్నికల కోసం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తమ తమ గ్రామాల్లో ప్రజలకు సేవ చేసే అభ్యర్థిని ఖరారు చేసి అతని గెలుపు కోసం కార్యకర్తలు శ్రమించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో ఇద్దరు ముగ్గురు ఒకే పదవికి నిలపడకూడదని అలా చేసినట్లయితే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని అన్నారు . ఎన్నికల గ్యారెంటీ కార్డు ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డును టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంచి రేపు జరగబోయే ఎన్నికల్లో గ్రామాల్లో ఇంటింటికి ఈ కార్డును ప్రచారం చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మహిళలకు నెలకి 2500 రూపాయలు చొప్పున 55000 బాకీ పడ్డారని బీడీ కార్మిక కార్మికులకు పెన్షన్ నెలకి 4000 చొప్పున 22 నెలలకి ఈ 88000 రూపాయలు చొప్పున దివ్యాంగులకు పెన్షన్ నెలకు 6000 చొప్పున 22 నెలలకి 1,22000 ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలిచానని ఎద్దేవ చేశారు. తెలంగాణలో రైతులకు ఈ వీడియో కష్టాలను తెచ్చింది బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీ లేనని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏ ఒక్క రోజు కూడా రైతులను ఇబ్బంది పెట్టలేదని తెలిపారు. ఈ రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలన మాకు వద్దు టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ పాలనే మళ్ళీ కావాలని అంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు.. పట్టించుకోని అధికారులు

### వనపర్తి జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షుడు తిరుపతి నాయక్





**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** మంచినీరు పైపు లీకేజీ అయి నెల రోజుల నుంచి నీళ్లు వృథాగా పోతున్నాయి. ఊరు మధ్యలో రోడ్డుపై నీరు ఏరులై పారుతున్నాయి. అయినా కూడా మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రేవల్లి మండల తండాల లో మిషన్ భగీరథ మంచినీరు పైపు లీకేజీ అయి నెల రోజుల నుంచి నీళ్లు వృథాగా పోతున్నాయి. ఊరు మధ్యలో రోడ్డుపై నీరు ఏరులై పారుతున్నాయి. అయినా కూడా మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మిషన్ భగీరథ ఏఈ పట్టించుకోకపోవడం పై అలాగే స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ లకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వనపర్తి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ మండిపడుతున్నారు. నెల రోజుల నుండి నీరు వృథాగా పోతున్న పట్టించుకోకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని వాపోయారు. ఓ వైపు గ్రామాల్లో నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇలా నీటిని వృథా చేయడమేంటని ప్రశ్నస్తు న్నారు. మండలంలో మిషన్ భగీరథ నీరు రాక మహిళలు బిందెలు తీసుకొని నిరసన తెలిపే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేపట్టాలని తిరుపతి నాయక్ అలాగే గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దేశంలో పేదరిక నిర్మూలనకు సంపూర్ణం ఆహార భద్రత పథకానికి ప్రణాళికలు !

### దారిద్ర్యరేఖ దిగిన ఉన్న పేదల కోసం సరికొత్త పథకానికి కేంద్రం సన్నాహాలు

### 22 కిలోల గోధుమలు, 12 కిలోల బియ్యం, గ్యాస్ సిలిండర్ లు ఉచిత పంపిణీకి ప్రణాళికలు

### పేదల కడుపు నింపేలా కేంద్రం చర్యలు

### త్వరలోనే ఈ పథకం అమలుకు మెరుగైన ప్రజా పంపిణీ వ్యవస్థ

### మార్గదర్శకాలను సిద్ధం చేసిన అధికారులు

### పథకం అమలుకు సంబంధించి త్వరలోనే రాష్ట్రాలకు ప్రతిపాదనలు







**అక్షర విజేత నక్కపల్లి :** దేశవ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (బిపిఎల్) బడుగు జీవుల కోసం సంపూర్ణం ఆహార భద్రత పథకానికి కేంద్రం తాజాగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.దారిద్ర్యరేఖ దిగువున ఉన్న పేదలకు సరికొత్త పథకానికి కేంద్రం సన్నాహాలు చేపట్టినట్లు పౌరసరఫరాల మంత్రిత్వ శాఖ కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది. ఇందులో ప్రతీ పేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలన్న ఉద్దేశంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత మెరుగైన ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రవేశ పెట్టనున్నట్లు సమాచారం. బిపిఎల్ రేషన్ కార్డుంటే చాలు 22 కిలోల గోధుమలు, 12 కిలోల బియ్యంతో పాటు వంట గ్యాస్ సిలిండర్ కూడా ఉచితంగా ఇవ్వాలని మోడీ సర్కారు నిర్ణయం తీసుకున్నట్లు రూఢీగా తెలిసింది.దేశవ్యాప్తంగా 70 శాతానికిపైగా కుటుంబాలకు లబ్ది చేకూర్చేలా అమల్లోకి రానున్న ఈ ప్రతిష్టాత్మక పథకానికి సంబంధించి ఇప్పటికే విధి విధానాలు ఖరారయ్యాయినట్లు బోగట్టా.ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం, సాంకేతిక మార్గాల వినియోగం, ఒకే దేశం,ఒకే రేషన్ కార్డ్ పథకం అమలుపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.ఇందుకు సంబంధించి గడిచిన ఏడాది కాలంగా ఆర్థికపరమైన అంశాలపై అధ్యయనం చేసి విధివిధానాలను రూపొందించిన కేంద్ర ఆహార,పౌరసరఫరాల మంత్రిత్వశాఖ తాజాగా ప్రధాని కార్యాలయ అధికారులకు ప్రతిపాదిత ఫైలును పంపించినట్లు సంబంధిత విభాగం కార్యాలయ వర్గాలు తెలిపాయి.ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా రేషన్ పంపిణీ విధానంలో కీలక మార్పులు చేసి అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఇప్పటి వరకు ఉన్న విధానం ప్రకారం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలే నోడల్ ఏజెన్సీలు కావడంతో త్వరలోనే మార్గదర్శకాలు వెలువడే అవకాశాలున్నాయని అంటున్నారు.

**పోషకాహార లోపం నివారించే దిశగా**

ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో గ్రామీణ ప్రాంత ప్రజలు,పట్టణాల్లోని పేద కుటుంబాలు నివసించే కాలనీల్లో పోషకాహార లోపాన్ని గుర్తించారు. ఈ క్రమంలోనే ఆహార భద్రతపై సమీక్షించిన కేంద్రం సాధ్యమైనంత త్వరలో పోషకాహార లోపం నివారించే దిశగా చర్యలు మొదలుపెట్టినట్లు చెబుతున్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా

**దారిద్ర్య రేఖకు దిగువన(బిపిఎల్)**

ఉన్న ప్రజలకు ప్రాథమిక ఆహార భద్రతను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్లప్పుడూ కీలక పాత్ర పోషిస్తోన్న విషయం తెలిసిందే.ఇటీవల కాలంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం,పోషకాహార లోపాలకు సంబంధించి ఆందోళ నలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం మెరుగైన విధానంతో సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.కొత్తగా ప్రతిపాదించిన రేషన్ కార్డు నిబంధనల ప్రకారం అర్హులైన కుటుంబాలకు ఇకపై 22 కిలోల ఉచిత గోధుమలు,12 కిలోల బియ్యం సప వంట గ్యాస్ సిలిండర్ ను పూర్తిగా ఉచితంగా పొందే అవకాశం అందు బాటులోకి రానున్నట్లు సమాచారం.ఆర్థికంగా బడుగు బలహీన వర్గాలకు ప్రత్యక్ష ఉపశమనం అందిం చడం,ఆహారం,ఇంధన భద్రతను కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశంగా చెబుతున్నారు. ఈ పథకం ద్వారా కోట్లాది కుటుంబాలు లబ్ధిపొందే అవకాశం ఉన్నందున, ఇది అత్యంత.కీలకమైన సంక్షేమ పథకాలలో ఒకటిగా నిలిచే అవకాశాలున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టే ఈ కొత్త పథకం లబ్ది,నెలవారీ కేటాయింపులైన 20 కిలోల మేర గోధుమలు లేదా బియ్యం ఇప్పటికే ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారానే పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న చౌక ధరల దుకాణాలు ప్రధాన పంపిణీ కేంద్రాలుగా పనిచేస్తాయని చెబుతున్నారు.అదే సమయంలో గ్యాస్ సిలిండర్ సమీపంలోని రిజిస్టర్డ్ ఎల్పీజీ పంపిణీదారుల ద్వారా అందిస్తారని అంటున్నారు. నిజంగా ఈ పథకం అమలు జరిగినట్లయితే దేశంలో ఇప్పటి వరకు ఉన్న పేదరికం సహా పూట పస్తులతో రోజులు గడుపుతున్న బడుగు జీవుల కష్టాలు తొలగినట్లేనని భావిస్తున్నారు. దీనికి సంబంధించి కేంద్ర పౌరసరఫరాల మంత్రిత్వశాఖ ఈ పథకం అమలకు సంబంధించి సాధ్య అసాధ్యాల పరిశీల కోసం ప్రధాని కార్యాలయ అధికారులకు ఫైల్ ను పంపించినట్లు చెబుతున్నారు.

## పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

### అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లా స్థాయి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న అధికారులు





**అక్షర విజేత,చేవెళ :** రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలను నోడల్ అధికారులు, పోలింగ్ అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పోలీస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎన్నికల నోడల్ అధికారులు, అడిషనల్ కలెక్టర్లతో కలిసి జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. మండల స్థాయి ఎన్నికల అధికారులు ఒక టీంగా ఏర్పడి సమన్వయంగా పనిచేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సభలు, ర్యాలీలు సమావేశాల కొరకు అనుమతి పొందాల్సి ఉంటుందని సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించనట్లైతే నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని అన్నారు. సరైన అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించకూడదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లయింగ్ సర్వేలెన్స్ టీం, స్టాటిస్టిక్ సర్వేలెన్స్ టీంలు, ఆయా టీంలలో పోలీసు శాఖ సిబ్బంది తప్పని సరిగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ ఇతర ఎన్నికల సంబంధిత ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.పోలీసు శాఖ అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని డిసిపి సునీతారెడ్డి తెలిపారు. అడిషనల్ డిసిపిలు సమస్యాత్మక గ్రామాలను త్వరలో గుర్తించి తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సైబరాబాద్ పోలీస్ శాఖ అడిషనల్ డీసీపీలు, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, అబ్కరి శాఖ సుపరిడెంట్లు కృష్ణప్రియ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, రెవెన్యూ డివిజినల్ అదికారులు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న కొర్ర కిషన్ నాయక్.....



**అక్షర విజేత, దేవరకొండ :** డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యుఎస్ఏ సమాజంలో సమాచార హక్కు చట్టం పై ప్రజలు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం మరింత పెరిగిందని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో సోమవారం నాడు డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు ఎస్ ఏ వారు గౌరవ డాక్టరేట్ పట్టాను నల్లగొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం కొత్త తండా కు చెందిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ చేసిన సేవలను గుర్తించి ఘర్షణ శ్రీనివాస్ పుష్ప రాజశేఖర్ సినీ ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి గౌరవ డాక్టరేట్ ను అందించడం శుభ తరుణమని వారన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ పట్టా అందుకోవడంతో పాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోని ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని వారు తెలిపారు..

## మహిళా కన్వెన్షన్లో అమరవీరులకు నివాళులు





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రామిక మహిళా రాష్ట్ర కన్వెన్షన్ రెండో రోజు సందర్భంగా అమరవీరుల స్థూపానికి జాతీయ నాయకులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పీడిత ప్రజల హక్కుల కోసం, అసంఘటితంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసువులు బాసిన అమరులు త్యాగాలు స్మరించుకున్నారు. వారు చూపిన మార్గంలో నడుస్తూ సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు.

## అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త కష్ట పడాలి

### కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం..


### ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్



**అక్షర విజేత మరిపెడ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడాలని,కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక భార్గవ ఫంక్షన్ హాలు లో సోమవారం డోర్నకల్ నియోజకవర్గ విస్తృత స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయిలో కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రతి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని తెలిపారు.బడుగు బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్దపీట వేసేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్లు కల్పించా రన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతాలను పట్టించుకోవ ద్దన్నారు. వారి దిగజారి మాట్లాడే మాటలు వారి ఓటమిని వారే ఒప్పుకున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలసిక ట్టుగా పనిచేసి అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలన్నారు. రానున్న 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంటుందని అందరికీ తప్పకుండా అవకాశాలు వస్తాయన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో అవకాశం రానివారు, సైతం ప్రస్తుతం అవకాశం వచ్చిన అభ్యర్థుల గెలుపునకు సహకరించాలని కోరారు. సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామాలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని తెలియజేశారు. జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఆఖరికి వార్డ్ నెంబర్ కూడా టిఆర్ఎస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గంలో గెలవనీయకుండా కష్టపడి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్లో దొంగల ముఠా అరెస్ట్ బంగారం స్వాధీనం





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మూఠాను పట్టుకున్నట్లు డిఎస్పి వహీదుద్దీన్ తెలిపారు. పట్టణానికి చెందిన గాలోత్ కుశాల్ (20), ఓర్స్ అనిల్ (16), ఎంపీకి చెందిన జైన్ కుమార్ పగటిపూట తాళం వేసి ఉన్న ఇండ్లను గమనించి రాత్రుల దొంగతనాలకు పాల్పడ్డారు. సోమవారం వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 213 గ్రాముల బంగారం, రూ.1.13 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి వెల్లడించారు.

# సుల్తాన్పూర్ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి






**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ సుల్తాన్పూర్ గ్రామాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, సందర్శించారు. బొడ్రాయి దేవతకు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలతో సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజ్ అవుట్‌లెట్ గ్రామ రహదారి, పనులు ఆలస్యమవుతున్న విషయంపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ మున్సిపల్ కమిషనర్,ఎమ్మార్వోలకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సుల్తాన్పూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తాము. మరికొన్ని రోజులలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి," అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి, కైసర్ బొమ్మ జె. శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మహమ్మద్ అఖిల్,బొర్రా మాధవరెడ్డి, తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పార్టీని భగ్నం చేసిన రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు

మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద మంగళారం గ్రామ రెవెన్యూ గల చెర్రీ వోక్స్ ఫార్మ్ హౌస్ లో రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు దాడులు

ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల 50 మందికి పైగా వారి age 15,17 సంవత్సరాల గల్ల మైనర్లు నట్టు గా పోలీసుల సమాచారం

పార్టీలో డ్రగ్స్ మద్యం, ఒక్క ఉన్నట్టుగా గుర్తించారు.




**అక్షర విజేత, చేవెళ్ల బీ** డ్రగ్స్ పార్టీని భగ్నం చేసిన మొయినాబాద్, రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు. పోలీసులు తెలిపిన వివరల ప్రకారం పెద్ద మంగళారం గ్రామ రెవెన్యూ గల చెర్రీ వోక్స్ ఫార్మ్ హౌస్లో పార్టీలో జరుగుతుందని పక్క సమాచారంతో రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు దాడులు చేశారు పార్టీలో డ్రగ్స్ మద్యం, ఒక్క ఉన్నట్టుగా గుర్తించారు ఈ పార్టీలో ఉన్నటువంటి యువతీ యువకులు గచ్చిబౌలి, మాదాపూర్, నార్సింగ్, కెపిహెచ్బి, కూకట్పల్లి, ప్రాంతాలకు చెందినట్టుగా గుర్తించారు పార్టీలో 50 మందికి పైగా మైనర్ విద్యార్థులు పాల్గొన్నట్టుగా తెలిపారు 14 మంది పైగా యువతిలు 35 మంది పైగా యువకులు ఈ డ్రగ్స్ పార్టీలో హాజరైన అయ్యారని దాంట్లో డ్రగ్స్ పాజిటివ్గా ఇద్దరికీ నిర్ధారణ అయిందని ఫామ్ హౌస్ లో ఎలాంటి పర్మిషన్స్ లేకుండా 8 బాటిల్లు మద్యాన్ని, డీజే ను సీజ్ చేసమని పోలీసులు తెలిపారు పార్టీ నిర్వాహకులు కిషన్ తో పాటు మరొక ఐదు మందిపై కేసు నమోదు చేశారు. ఇన్స్టాగ్రామ్ లో ట్రాప్ హౌస్ పేరుతో ఐడి క్రియేట్ చేసి నిర్వాహనికి ఆన్లైన్ ద్వారా ఒక విద్యార్థి 1300 డబ్బులు చెల్లించి పార్టీలో చేరవచ్చని నిర్వాహకుడు చెప్పాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# బువ్వ



'నమస్తే తెలంగాణ-ముల్కనూరు సాహితీపీఠం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2025'లో ప్రత్యేక బహుమతి రూ.5 వేలు పొందిన కథ. కుమారస్వామికి నిద్ర పట్టలేదు. పదేపదే వైకుంఠప్ప అన్న మాటలే గుర్తుకొస్తున్నాయి. అతను పడే వేదనలో అర్థముంది. కడుపునిండా తిని, కంటి నిండా నిద్రపోయే వాళ్లకు ఈ విధమైన ఆలోచనలు ఉండవు. వైకుంఠప్ప పనికి వచ్చినా రాకపోయినా.. అతను లేవనెత్తిన అంశమైతే తీసివేయదగ్గది కాదు. పనోడు చెప్పినా, మనోడు చెప్పినా.. హితకరమైనదైతే వినాలి, ఆచరించాలి. కొందరు మహానుభావులతోపాటు ప్రకృతిలో ఉన్న చెట్టూ-చేమ, పురుగూ-పుట్రల్ని చూసి మనిషి తనను తాను చాలా మార్చుకున్నాడు. రాత్రి పన్నెండు గంటలు దాటింది. తాగునీళ్ల కోసం అటుగా వచ్చిన కుమారస్వామి కొడుకు మిథున్.. అమ్మానాన్నల గదిలో ఇంకా లైటు వెలుగుతుండటం చూసి, చిన్న అనుమానంతో..

**"అమ్మా.. నాన్నా!" అంటూ తలుపు తట్టాడు.**

**కుమారస్వామి భార్య రేణుకకు అప్పుడప్పుడే నిద్ర పట్టింది. తలుపు కొడుతున్న చప్పుడు వినబడేసరికి లేవబోయింది.**

**"నేను వెళ్తాలే.. నువ్వు పడుకో" అని శ్రీమతిని వారించిన కుమారస్వామి, వెళ్లి తలుపు తీశాడు.**

**ఎదురుగా మిథున్ నిలబడి ఉన్నాడు.**

**"ఏంటి నాన్నా! రోజూ పది గంటలలోపే నిద్రపోయేవారు. ఇంతవరకు మేలుకున్నారేంటి? ఏమైనా హెల్త్ ప్రాబ్లమా!" అన్నాడు.**

**"అదేం లేదు చిన్నా! పట్టించుకుంటే పెద్దది, చూడనట్టు వదిలేస్తే చిన్న సమస్య. కానీ విలువైనది" అన్నాడు కుమారస్వామి.**

**"వావ్ ఇంట్రెస్టింగ్! ఏమిటది?" తెలుసుకోవాలన్న ఉత్సుకతతో అడిగాడు మిథున్.**

"ఇప్పటికిప్పుడు తొలగిపోయేది కాదులేరా. బాగా పొద్దుపోయింది. రేపు పొద్దున్నే చెప్తాను. అయినా.. నువ్వింకా నిద్ర పోలేదా" అన్నాడు కొడుకుని. "కెనడాలో ఉన్న సాయికిరణ్ చాన్నాళ్ల తర్వాత ఫోన్ చేశాడు నాన్నా. వాడితో మాట్లాడుతుంటే ఇంతసేపయింది. సరే నాన్నా.. నేను వెళ్తాను. గుడ్ నైట్!" అంటూ తన గదివైపు వెళ్లాడు మిథున్. మిథున్ బెంగళూరులో పేరుగాంచిన ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. ఉద్యోగంలో చేరి రెండేళ్లు అయింది. దూర ప్రాంతాల్లో జాబ్ ఆఫర్స్ వచ్చినా వెళ్లలేదు. భవిష్యత్తులో విదేశాలకు వెళ్లే ఆలోచన అస్సలు లేదు. జీతం తక్కువైనా సొంత ఊరికి దగ్గరగా ఉంటున్నాడు. అమ్మానాన్నలంటే అతనికి పిచ్చి ప్రేమ. ఉన్న ఏకైక సంతానంపై రెండు ప్రాణాలు పెట్టుకున్న కొండంత ప్రేమకు ప్రతిరూపం మిథున్. కొడుకు ఒక్కవారం ఇంటికి రాకపోయినా విలవిల్లాడుతారు కుమారస్వామి-రేణుక. సాధారణంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నవారు వారానికి ఐదు రోజులు కంప్యూటర్ ముందు కష్టపడి.. వారాంతంలో పూర్తిగా రెస్ట్ తీసుకొంటుంటారు. లేకుంటే మనసుకు ఆహ్లాదం కలిగించే ప్రకృతి యాత్రలు చేస్తుంటారు. మిథున్ అలా కాదు. కొంచెం డిఫరెంట్‌గా ఆలోచిస్తాడు. మంచి సబ్జెక్టు దొరికితే ఫ్రెండ్స్‌తో కలిసి వాటికి తగ్గ లొకేషన్స్ వెతుక్కుని సందేశాత్మకమైన షార్ట్ ఫిలిమ్స్ తీస్తుంటాడు. నేషనల్ లెవెల్లో కొన్నిటికి అవార్డ్స్ కూడా వచ్చాయి. ఒకరకంగా పని రాక్షసుడు అనవచ్చు. ఈసారి వారాంతంతోపాటు సోమవారం పండగసెలవు రావడంతో ఇంటికి వచ్చాడు. కుమారస్వామి ఉదయం ఆరుగంటలకు వాకింగ్‌కు వెళ్తాడు. చాలా ఏళ్లుగా అది అతని దిన చర్య. మిథున్ ఇంట్లోనే ఎక్సర్‌సైజ్ చేస్తాడు. లేదా తన షెడ్యూల్‌ను బట్టి బయటికి వెళ్తాడు. ఆరోజు తండ్రి వెంట వాకింగ్‌కు వెళ్లాలనుకుని ముందే రెడీ అయి కూర్చున్నాడు.

**వాళ్ల నాన్న రాగానే..**

**"నేనూ మీతో వస్తా నాన్నా" అన్నాడు.**

**"ఎప్పుడూ రానిది ఇప్పుడేమిట్రా! ఓకే!" అన్నాడు మిథున్ వీపు తడుతూ.**

"నాన్నా.. మీరు రోజూ వెళ్లే జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌కు కాకుండా చెరువు కట్టవైపు వెళ్దాం. చాలా కాలమైంది అటువైపు వెళ్లి" అన్నాడు.

కొడుకుతో కలిసి వాకింగ్ చేస్తుంటే.. ఆరోజు ఎందుకో కొత్తగా ఉంది కుమారస్వామికి. తండ్రితో కలిసి నడుస్తున్నందుకు మిథున్ కూడా అదే అనుభూతికి లోనవుతున్నాడు. ఇద్దరూ చెరువుకట్టను సమీపించారు. చెరువులో మట్టితోడి రెండు ట్రాక్టర్లలో వేస్తున్న నలుగురు కూలీలు తప్ప.. నరసంచారం ఏదీ లేదక్కడ. రకరకాల చెట్లున్న కొండ వైపునుంచి వస్తున్న చల్లటి గాలి, జంట గుట్టల మధ్య లేస్తున్న సూర్యుని వెచ్చటి కిరణాలతో మనసును పులకింపజేసే వాతావరణం ఉందక్కడ. "ఇప్పుడు చెప్పండి నాన్నా! రాత్రి మీ నిద్రలేమికి కారణం ఏంటి?" అన్నాడు మిథున్.. శిథిలావస్థలో ఉన్న తూమువైపు చూస్తూ. "చిన్నా! కర్నాటక సరిహద్దులో ఉన్న ఈ ఊరు.. చుట్టుపక్కల ఇరవై గ్రామాలకు మండల కేంద్రంగా ఉన్నా, పెద్దగా ఎదుగూబొదుగు లేకుండా నిలిచిపోయింది. ఇప్పుడు మన క్లాత్ షోరూమ్‌కు ఎదురుగా మొన్నటిదాకా ఒకపెద్ద వేపచెట్టు ఉండేది. దానికింద మా నాన్న రెండు కుక్కి మంచాలు వేసుకొని బట్టల వ్యాపారం చేసేవాడు. ఆయన దగ్గరే నేను వ్యాపారానికి సంబంధించిన కొన్ని కిటుకులు నేర్చుకున్నాను. మా నాన్న ఉన్నట్లే నేను మన షోరూం ఉన్న స్థలం కొన్నాను. ఆయన చనిపోయిన పదేళ్లదాకా నాకు షాపు కట్టడానికి కావలసిన డబ్బు సమకూరలేదు. వ్యాపారం అంత మందకొడిగా సాగేది. షోరూం కట్టిన ఐదేళ్ల తర్వాత కొంత సొమ్ము మిగిలొచ్చింది. ఎవరో అవసరానికి అగ్గువగా అమ్ముతున్నారని తెలిసి ఊరి బయట ఎకరం స్థలంకొన్నాను. బెంగళూరు నగరం దగ్గర ఉన్న పుణ్యమేమో! ఈ నాలుగైదేళ్లుగా చుట్టుపక్కల చిన్నాపెద్దా ఫ్యాక్టరీలు పడుతుండటం వల్ల.. ఈ ప్రాంతం అభివృద్ధిలో కదలిక మొదలైంది. జనసంచారం బాగా పెరిగింది. రోడ్ల వెడల్పులో భాగంగా మన షాపు ఎదురుగా ఉన్న వేపచెట్టును కొట్టేశారు. అప్పుడు మా నాన్న ఇంకోసారి చనిపోయిన బాధ కలిగినా.. 'ఇప్పుడు బట్టల వ్యాపారం బాగా సాగుతోంది. అభివృద్ధి ఊపందుకుంది కదా!' అని సంతోషించాను. ఈ ఊర్లో శుభకార్యాలు చేయడానికి అనువైన ఫంక్షన్ హాలు ఒకటీ లేదు. కోట లోపల రెండు హాళ్లు ఉన్నా.. అవి ఇప్పుడు చాలా పాతబడ్డాయి. ఎక్కువమంది అతిథులు వస్తే అకామిడేషన్, పార్కింగ్ సౌకర్యం కూడా లేదు. అందరూ దూర ప్రాంతాల్లోని మండపాలను బుక్ చేసుకొని వెళ్తున్నారు. అందుకే ఊరి బయట ఉన్న మన ఎకరా స్థలంలో కల్యాణ మండపం కట్టాలని నిశ్చయించుకున్నాను. తర్వాత పనులు ఎలా చకచకా జరిగాయో, మన నియోజకవర్గ ఎమ్మెల్యే గారి చేతులమీదుగా ఎలా ప్రారంభోత్సవం జరిగిందో, ఆ మరుసటి రోజునుంచే మన మండపం ఎలా ప్రజాదరణకు నోచుకుందో నీకు తెలుసు. కల్యాణమండపం అంటే మాటలా.. వంటవాళ్లు, డెకరేషన్ చేసేవాళ్లు, శుభకార్యాలు జరిగినప్పుడు పని చేసేవాళ్లు అందుబాటులో ఉండాలి. అవన్నీ సమకూర్చుకోగలిగాను గానీ రెగ్యులర్‌గా మండపం దగ్గర ఉంటూ పనిచేసే వాళ్లను వెతుక్కోలేక పోయాను. ఈ విషయం మనకు రోజూ పాలు పోసే బసంపల్లి రాంరెడ్డికి చెప్పాను. అతను వైకుంఠప్ప-నారాయణమ్మ అనే అరవై ఏళ్లు పైబడిన దంపతుల్ని పిలుచుకొని.. మన షాపు దగ్గరికి వచ్చి పరిచయం చేశాడు. 'అన్నా! నాకు బుద్ధొచ్చినప్పటి నుంచి గమనిస్తున్నాను. వీళ్లు మా ఊరి పొలాల్లో దినకూలీలుగా పనిచేస్తూ జీవనం గడుపుతున్నారు. పాపం పిల్లోళ్లు పుట్టలేదు. ఒకరికి ఒకరు.. వాళ్లే పిల్లోళ్లు. మా ఊరు పొలాలు తప్ప బయట ప్రపంచం వీళ్లకు అంతగా తెలీదు. కూలీకి పిలిచిన యజమాని చేనులో ఉన్నా లేకున్నా శ్రద్ధగా పనిచేస్తారు. ఊర్లో వీళ్లకు ఆస్తి పాస్తులు ఏమీ లేవు. ఉంటున్న గుడిసె కూడా కూలిపోయే స్థితిలో ఉంది. మా ఊరి వాళ్లకు ఇప్పటి నుంచీ వీళ్లు లేని లోటైతే పూడ్చలేనిదే. అయితే గాలికి, ఎండకి కొట్టుకొని ఎన్నాళ్లని పనిచేస్తారు. ముసలి ముప్పున అయినా నీడ పాటున

**ఉంటారని ఒప్పించి తీసుకొచ్చాను' అన్నాడు.**

నేను వాళ్లకు మండపం పక్కన కట్టిన రెండు గదుల ఇంటిని చూపించి అందులో ఉండమని చెప్పాను. వాళ్లు నిత్యం చేయాల్సిన పనులు వరుసగా చెప్పి.. 'ఇద్దరికీ కలిపి నెలకు పదివేలు జీతం ఇస్తాను. ఫంక్షన్లు చేసుకునే వాళ్లుకూడా అంతో ఇంతో ఇచ్చిపోతారు. ఇంకా ఏమైనా అవసరమైతే మొహమాటం లేకుండా నన్ను అడగండి' అని చెప్పాను. కొత్త కల్యాణ మండపం సకల సౌకర్యాలతో ఆకర్షణీయంగా ఉంది. ముహూర్తాలు లేనిరోజులు మినహా.. నెలలో ఇరవై రోజులు మండపం సందడిగా ఉంటోంది. వైకుంఠప్ప దంపతులు సొంత ఇంటిలా మండపాన్ని చూసుకుంటున్నారు. ఇట్లా ఒక నెల దినాలు గడిచాయి. ముప్పై ఒకటో దినం వైకుంఠప్ప వచ్చి మండపం తాళం చెవులు నా చేతిలో పెట్టి, కారణం చెప్పకుండా.. 'మేము ఇక్కడ ఉండలేము సారూ..' అని జీతం కూడా అడక్కుండా భార్యను పిలుచుకొని వాళ్ల ఊరికి వెళ్లిపోయాడు. నాకు ఏమీ పాలు పోలేదు. లోపం నాలో అయితేలేదు. మరెక్కడుంది? అసలేమి జరిగింది? ఏదైనా కనుక్కోవాలని రాంరెడ్డిని వెంటపెట్టుకొని వైకుంఠప్ప ఇంటికి పోయాను.

**అప్పుడు వైకుంఠప్ప అన్న మాటలే నన్ను రాత్రి నిద్రకు దూరం చేశాయి"..**

**ఆసక్తికరంగా సాగుతున్న కుమారస్వామి మాటలు అక్కడ ఆగిపోయాయి.**

**వాకింగ్ చేస్తున్న అతను ఒక చెట్టు కింద నిలబడిపోయాడు.**

**"ఏమైంది నాన్నా. ఏం మాటలవి?" నిలబడి ఉన్నచోట పైనుంచి పండుటాకులు రాలుతుండగా అడిగాడు మిథున్.**

**మళ్లీ చెప్పడం మొదలుపెట్టాడు కుమారస్వామి..**

"నేను మీపై నమ్మకంతో ఏదో ఈ వయసులో మీకు సులకాగ ఉండే పని కల్పిద్దామని ఈ పూరిగుడిసెకు దూరంగా మంచి ఇల్లు ఇప్పించి పని చూపిస్తే.. ఏంది వైకుంఠప్పా! నాకు చెడ్డ పేరువచ్చేలా ఇట్లా చేస్తిరి మీరు" విచారంగా అన్నాడు రాంరెడ్డి.

**"అయ్యా! మీరు దయ చూపించినదైతే నిజమే! మీ రుణం తేర్చుకోలేనిదే! కానీ, మాకు అక్కడ ఉండటానికి మనసొప్పడం లేదు"..**

లోలోన నలుగుతున్నట్లుగా అన్నాడు వైకుంఠప్ప. "ఏమి వైకుంఠప్పా! ఒంటరిగా ఏమైనా ఉండమన్నామా! ఆలుమగలు ఇద్దరూ కలిసేకదా ఆడన ఉన్నారు. అడవిలో ఏమైనా ఇడిచిపెట్టినామా!? మనుషుల మధ్యనే కదా ఉండమన్నాము. ఏమీ తోచకపోతే ఊర్లోకి కూడా అట్లా పోయి సినిమానో గినిమానో చూసిరావచ్చు కదా! ఈ ఊర్లో మీకు ఏమి ఆస్తులు ఉన్నాయని బెంగపెట్టుకుని ఎనక్కి వచ్చినారు? ఆ ఏరియాలో దెయ్యాలు ఏమైనా కనిపించినాయా? ల్యాక ఎవరైనా బెదిరించినారా?" కాస్త దురుసుగానే అన్నాడు రాంరెడ్డి. "మా బాధ అది కాదయ్యా! ఈ నెల దినాల్లో శానా ఫంక్షన్లు జరిగినాయి. మాకు మూడు పూటలా తిండి గడిచింది. అంతో ఇంతో దుడ్లు కూడా ఇచ్చినారు. లోటు చేశారని లొట్టకూతలు కూయకూడదు. ఈ ముసలి ప్రాణాలకు దెయ్యాలు, మనుసులతో యా భయమూ లేదు. మేము గాదిరాకు, బలుసాకు తినిపించిన కరువు కాలం నుంచీ ఈ భూమిపైన ఉంటాన్నాము. సంగటి కడికి దిక్కులేక కావుకావుమని కాకుల్లా అరిచినాము. బువ్వ లేనప్పుడు బావినీళ్లు తాగి బోర్లా పడుకున్నాం. నీళ్లు లేక ఎండిన చెరువుల్ని చూసినాము. చేన్లనూ చూసినాము. ఇప్పుడేదో కాలం మారిపోయి కూలికి పోయినా, పోకపోయినా.. గవుర్నమెంటు స్టోరు బియ్యం వొనగూడి ఉపాసమైతే ఉంటలేము"..

**వైకుంఠప్ప ఏదో విడమరిచి చెబుతున్నాడని, కుమారస్వామి, రాంరెడ్డి ఇద్దరూ చెవులొగ్గి వింటున్నారు.**

"నీకు తెలీదా రాంరెడ్డీ! ఒక ధాన్యం గింజ పండించడానికి కూలీలు ఎంత కష్టపడతారో! రైతులు ఎన్ని నిద్రలేని రాత్రులు గడుపుతారో! ఎన్ని గాయాలు తగిలించుకుని ప్రాణాలు అడ్డుగా పెడతారో! ఒగొగ గింజా ఏకమైతేనే కదప్పా పిడస బువ్వ అయ్యేది. బువ్వంటే ఎంత అపురూపం. బువ్వే కదా.. మనుసుల ప్రాణాలు నిలిపేది. బువ్వనే కదా మనం పూజించాల్సింది. పదిమందికీ పెట్టి సంతృప్తి పడేది. అట్లాంటి బువ్వను ఏందయ్యా.. ఆ మండపంలో పెళ్లిళ్లకి పేరంటాలకి వొచ్చిన సుట్టాలు, పట్టాలు ఏందో కాలితో తన్నినట్లు అట్లా వృధా చేస్తాన్నారు? అంతంత బువ్వ పెట్టించుకోవడం యాలనో, పారేయడం యాలనో! అదేమీ కడుపుమంటో! పెట్టినోడు నాశనమై పోనీ అన్నట్లు ఉంటాంది వాళ్ల వాలకం. పాడు కడుపు ఒక పూట తిన్నా ఉంటుంది. తినకున్నా తట్టుకుంటుంది. ఒకపక్క 'బీపీ ఉంది. సుగరు వ్యాధి ఉంది' అంటుంటారు. ఇంకోపక్క ప్లేటు నిండుగా బువ్వ పెట్టించుకుని పారేస్తుంటారు. ఒకపూట కడుపు నింపడానికి కార్యాలు చేసేవాళ్లు అన్నన్ని రకాల తిండి పదార్థాలు పెట్టడం అవసరమా చెప్పు! పల్లెల్లో అయితే తట్టల్లో మిగిలింది కుడితికి పోస్తే జీవాలు తిని తాగుతాయి. యక్కడా మెతుకు పక్కకి పోదు. ఎవరూ తినకుండా నేలపాలు చేసేది ఏందయ్యా!? దీనివల్ల డబ్బులు పెట్టినోడు బాగు పడినట్లనా, పారేసినోడు బాగుపడినట్లనా?"..

**మనసులోని బాధ మాటల ద్వారా బహిర్గతమవుతున్నా.. ఇంకా దేన్నో భరిస్తున్నట్టు చెప్పాడు వైకుంఠప్ప.**

**వైకుంఠప్ప ఆవేదనలో అర్థం ఉంది. కుమారస్వామి ఆలోచనలో పడ్డాడు.**

"పెద్ద మండపాల్లో శుభకార్యాలు చేస్తున్నారంటేనే.. వాళ్లు రవంత కలిగినోల్లని తెలుసుకోవాల! నీ జీతం నువ్వు తీసుకొని గమ్మునుండల! అంతేగానీ వాళ్లు ఏమి తింటేనేమి? ఏమి పారేస్తేనేమి? ఐటమ్లు తగ్గిస్తే.. 'పీనాసి నాకొడుకు ఏమీ పెట్టలేదు' అంటారు. దండిగా ఆకు నిండా నింపితే.. 'వానికేం తక్కువ! పెట్టనీలే' అంటారు. దేనికని ఓర్చుకునేది. పూర్వానికి పెద్దవాళ్లు చెప్పినారుకదా.. పెట్టి, పోసి గొప్పవాళ్లు అనిపించుకోలేమని! అయినా తప్పదుకదా.. పడితీరల కాలానికి తగ్గట్టు మారిపోవాల!" అన్నాడు రాంరెడ్డి.. వైకుంఠప్పతో. "మేము ఏందైనా ఓర్చుకుంటాము గానీ.. బువ్వ పారేస్తే సహించలేమయ్యా! అందుకే ఆ బిల్డింగులో కన్నా మా గుడిసెనే బాగుందని వచ్చేసినాము". ఎఆ మాటలకు.. ఎ"ఓర్నీ!

# ఎస్పీఎం కాలుష్యంతో కాగజ్ నగర్ ప్రజలు ఇబ్బందులు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లోని సిర్పూర్ పేపర్ మిల్లు నుండి వెలువడుతున్న కాలుష్యం పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. చిన్నపాటి వర్షం కురిసినా, కాలుష్యం దట్టమైన పొగమంచులా వ్యాపించి, మెయిన్ మార్కెట్, సుభాష్ కాలనీ, సంఘం బస్తి, సర్దార్ బస్తి, పాత సర్ సిల్క్ గేటు ప్రాంతాల వాసులలో శ్వాసకోశ సమస్యలు, అనారోగ్యాలను పెంచుతోంది. ప్రజలు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో, మిల్లు అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు.

# ఆర్టీసీ కార్మికుల ఉద్యమాలలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది

టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు..

టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీకి ఘన సన్మానం..




**అక్షరవిజేత, మధిర :** మధిర డిపో పరిధిలో 2006 నుండి జరిగిన అనేక ఆర్టీసీ కార్మికుల సమస్యల కోసం చేసిన పోరాటాలలో జర్నలిస్టులు అందించిన సహకారం మరువలేనిదని టి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తిమ్మినేని రామారావు పేర్కొన్నారు. సోమవారం టి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఆ యూనియన్ ఆధ్వర్యంలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీకి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో మధిర ఆర్టీసీ డిపో ను ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ సమయంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన ఉద్యమానికి జర్నలిస్టులు వెన్నంటి ఉండి సహకరించారని వారి సహకారంతోనే డిపోను మధిర లోనే ఉంచగలిగామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టు సేవలు మరువలేనివని సమాజానికి జర్నలిస్టులు సేవలు ఎంతో విలువైనవని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్ ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ప్రచార కార్యదర్శి అర్జున్ సహాయ కార్యదర్శులు వాసు చారు గుండ్ల నరసింహమూర్తి కార్యవర్గ సభ్యులు ఆదూరి విజయ్ వేల్పుల పవన్, ఎన్ విజయభాస్కర్, ఎన్ విజయ్ టిఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు , రాష్ట్రసహాయకార్యదర్శి.ఎం.రామచంద్రరావు, మధిర డిపో కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# తాగిన మైకంలో చెరువులో పడి వ్యక్తి మృతి

గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో తాగిన మైకంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై నరేష్ కుమార్ వివరాల ప్రకారం పిచ్చకుంట్ల రాముడు (40) నిన్న రాత్రి తన భార్యతో భర్త రాముడు మద్యం త్రాగడానికి డబ్బులు అడిగితే ఇవ్వకపోవడంతో గొడవపడి రాత్రి ఇంట్లో అందరూ పడుకున్న తర్వాత రాముడు రాత్రి ఇంట్లో చెప్పకుండా తాగిన మైకంలో తాడపత్రి చెరువులోకి వెళ్లి పడ్డాడు ఉదయం అటుగా వెళుతున్న బాటసారిలు చెరువు కట్టమీద బట్టలు, చెప్పులు కనిపించడంతో పోలీసు వారికి సమాచారం ఇచ్చారు వాళ్ళు మృతదేహాన్ని తీసి పోస్టుమార్టం అనంతరం మృతుడిని కుటుంబ సభ్యులకు అప్పగించడమైనదని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

# రాష్ట్రస్థాయి పండుగగా కొమురం భీమ్ వర్ధంతి గుర్తింపు..

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆదివాసుల ఆరాధ్య దైవమైన కొమురం భీమ్ వర్ధంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 7వ తేదీ ఆశ్వయుజ పౌర్ణమి రోజున అధికారికంగా జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ ప్రాంతంలో కొమురం భీం వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

## చేసిన పాపం ఆ గుడిలో రూ.12తో కడిగేసుకోవచ్చు
## అందుకు రుజువుగా సర్టిఫికెట్ అందుకోవచ్చు



ఈ భూమండలంపై ఎన్నో ఆలయాలు ఉంటాయి. ఏ ఆలయం విశిష్టత దానికే ఉంటుంది. ఓ ఆలయంలో పూజలు చేస్తే సంతాన భాగ్యం కలుగుతుందని, మరో ఆలయంలో దైవాన్ని దర్శించుకుంటే ధన లబ్ధి చేకూరుతుందని, ఇంకో ప్రాంతంలోని ఆలయానికి వెళ్తే శని తొలగిపోతుందని, వేరొక ప్రాంతంలోని ఆలయంలో దైవ దర్శనం చేసుకుంటే చేసిన పాపాలు పోతాయని ఇలా రకరకాలుగా భక్తులు విశ్వసిస్తుంటారు. చేసిన పాపాలు పోగొట్టుకోవడానికి పరిహారాల కోసం కొందరు భారీ ఎత్తున ఖర్చులు కూడా చేస్తుంటారు. ఇవన్నీ మీరు వినే ఉంటారు. కానీ చేసిన పాపం పోయినట్టుగా సర్టిఫికెట్ సైతం ఇచ్చే ఆలయం గురించి ఎప్పుడైనా విన్నారా..? మనం ఇప్పుడు ఆ ఆలయం గురించే చెప్పుకోబోతున్నాం. మనిషి తెలియక కొన్ని, తెలిసి కొన్ని పాపాలు చేస్తుంటాడు. చేసిన పాపాలను కడిగేసుకోవడానికి ఆలయాలకు వెళుతుంటాడు. అంతేగాక పాప పరిహారాల కోసం సిద్ధాంతులు చెప్పే పూజలకు లక్షలు ఖర్చు చేస్తాడు. దోచిన దాంట్లో కొంత దానం చేస్తే పాపాలు తొలగిపోతాయని కొందరు దానధర్మాలు కూడా చేస్తుంటారు. ఇవన్నీ మామూలే. కానీ లక్షల్లో ఖర్చులు, భారీ దానాలు లేకుండానే ఓ ఆలయంలో కేవలం రూ.12 ఖర్చుతో పాపాన్ని కడిగేసుకోసుకోవచ్చు. పాపం పోయినట్టుగా సర్టిఫికెట్ కూడా పొందవచ్చు. ఇది వెరైటీ. మరె మీరు కూడా ఆ ఆలయం విశిష్టతను తెలుసుకోవాలనుకుంటున్నారా..? అయితే పదండి అక్కడికే వెళ్దాం. రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌లో ఒక పురాతన ఆలయం ఉన్నది. ఆ ఆలయం గత కొన్ని శతాబ్దాలుగా తీర్థ యాత్రలకు ప్రసిద్ధిగాంచినది. ఆ ఆలయాన్ని గిరిజనుల హరిద్వార్ అని కూడా పిలుస్తారు. ఆ ఆలయంలోనే ఎన్నో ఏళ్లుగా అక్కడికి వచ్చే భక్తులకు చేసిన పాపం పోయినట్లుగా ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే ఆచారం ఉన్నది. దీన్నే గౌతమేశ్వర్ మహాదేవ్ పాపమోచన తీర్థంగా కూడా పిలుస్తారు. ఈ ఆలయం పక్కనే 'మందాకిని పాప విమోచిని గంగా కుంద్' అనే రిజర్వాయర్ ఉంది. ఆ జలాశయం నీటితో స్నానం చేస్తే సర్వ పాపాలు తొలగిపోతాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆ గుడిలో కేవలం రూ.12 చెల్లించి పుణ్య స్నానం చేయవచ్చు. రిజర్వాయర్‌లోకి వెళ్లలేని వారు గుడిలోని వాటర్ ట్యాంక్‌లో నింపిన రిజర్వాయర్ నీటితో స్నానం చేసినా సరిపోతుంది. చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీగా ఆలయానికి తరలి వస్తుంటారని, వారందరికీ పాప విమోచన సర్టిఫికెట్ కూడా ఇస్తామని ఆలయ పూజారి చెప్పారు. ప్రతి ఏడాది ఆలయంలో దాదాపు 250 నుంచి 300 పాప విమోచన ధృవీకరణ పత్రాలు ఇవ్వడం జరగుతుందన్నారు. ఈ ఆచారం దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచి కొనసాగుతున్నట్లు దేవాలయ అధికారులు చెబుతున్నారు.

## నామినీ అంశాన్ని తేలిగ్గా తీసుకుంటున్నారా ఈ సమస్యలు తప్పవు



కేతన్ ఓ ప్రైవేట్ ఉన్నతోద్యోగి. హైదరాబాద్‌లోని బహుళజాతి సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. వయస్సు 45 సంవత్సరాలు. మొదట్నుంచీ అతనికి ఎలాంటి ఆరోగ్య సమస్యల్లేవు. కానీ ఒకరోజు ఉన్నట్టుండి హార్ట్ అటాక్‌తో మరణించాడు. తన పేరు మీద ఎల్ఐసీలో రూ.50 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ, రూ.30 లక్షల విలువైన షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌తోపాటు రూ.70 లక్షల బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బాండ్లు ఉన్నట్టు తేలింది. కేతన్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. వాళ్లు మైనర్లు. తండ్రి సంపాదనపైనే ఆధారపడినవాళ్లు. అలాగే కేతన్ తల్లిదండ్రులిద్దరూ తనతోనే ఉండేవారు. వీళ్లకు అనారోగ్య సమస్యలూ ఉన్నాయి. కేతన్ ఎప్పుడూ తన ఆఫీసు పనిపైనే దృష్టిపెట్టేవాడు. అందుకే నామినీ విషయంలో పెద్దగా శ్రద్ధ తీసుకోలేదు. కానీ హఠాత్తుగా చనిపోవడంతో వాటాల విషయంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాబట్టే నామినీ అంశాన్ని ఎవరూ తేలిగ్గా తీసుకోరాదని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.

### అంతా నామినీలకేనా?..

నామినీగా ఎవరి పేరుంటే ప్రయోజనం వాళ్లకే ఉంటుందంటే కూడా సరికాదు. అసలైన హక్కుదారులెవరో గుర్తించి, వాళ్లకు లబ్ధి చేకూర్చేందుకు మాత్రమే నామినీ పాత్ర కీలకమవుతుంది. అందుకే కుటుంబ తగాదాలు, డబ్బుల కోసం గొడవలుపడి తిట్టుకోవడం కంటే నామినీల విషయంలో క్లియర్‌కట్‌గా ఒక లెక్కాపత్రాన్ని మనందరమూ తయారు చేసుకోవాలని న్యాయ నిపుణులు సలహా ఇస్తున్నారు. లీగల్‌గా ఆస్తి పత్రాలే రాయాల్సిన అవసరం ఉండకపోవచ్చు, ఒకవేళ ఏదైనా జరిగితే వాళ్ల పరిస్థితి ఏంటో కూడా గమనించి మనం ముందు జాగ్రత్తపడాలి. పైన చెప్పిన కేతన్ విషయంలో భార్యాపిల్లలకే మొత్తం డబ్బులిచ్చేస్తే, తల్లిదండ్రుల పరిస్థితేంటి?.. వాళ్ల బాగోగులు చూసే వాళ్లెవరు?.. కాబట్టి పెట్టుబడులు, ఆస్తుల కొనుగోళ్ల సమయంలో ఆచితూచి వ్యవహరించి, అందరికీ లాభం చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటే.. ఎటువంటి ఇబ్బందులూ రావని అంటున్నారు.

### కుటుంబ సభ్యులకు చెప్పండి...

బ్యాంకుల్లో డిపాజిట్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు, ఇన్సూరెన్స్.. ఇలా ఏది చేసినాసరే కుటుంబ సభ్యులకు వాటి గురించి చెప్పడం ఉత్తమం. వాళ్లకు తెలియకపోతే మీరెన్ని పెట్టుబడులు పెట్టినా వృథానే అని మరువద్దు. మీ తదనంతరం మీవాళ్లు కోర్టులు, బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితిని తెచ్చిపెట్టవద్దు. సక్సెషన్, లీగల్ హెయిర్ సర్టిఫికెట్లు అవసరమవుతాయి. ఇందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది. ఒక్కోసారి సమాచారమేదీ లేకపోతే ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్‌కో, ఆర్బీఐ ఖాతాల్లోకో వెళ్లిపోయి మీ కష్టం బూడిదపాలవుతుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వద్ద రూ.35,012 కోట్ల అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లున్నాయంటే నామినీకున్న ప్రాధాన్యతను మీరే అర్థం చేసుకోవచ్చు. అందుకే నామినీ పేరు తప్పక సూచించండి. ఆ పేరు రాసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోండి. బీమా సొమ్ముకు భార్య పేరును.. షేర్లు, పీపీఎఫ్, ఎన్‌పీఎస్, మ్యూచువల్ ఫండ్స్‌కు చదువుకునే పిల్లలను.. మనపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఎఫ్‌డీలు అందేలా చర్యలు తీసుకుంటే ఉత్తమమని చెప్పవచ్చు. మొత్తానికి కుటుంబ పరిస్థితులనుబట్టి మనం బ్రతికున్నప్పుడే ఓ తెలివైన నిర్ణయం మాత్రం తీసుకోవాలి.

## అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణి టెక్నాలజీ అభివృద్ధి చేస్తున్న పాకిస్థాన్ అమెరికా ఆందోళన



పాకిస్థాన్ తీరుపై అమెరికా శ్వేతసౌధం ఆందోళన వ్యక్తం చేసింది. అత్యాధునిక క్షిపణి టెక్నాలజీని పాకిస్థాన్ డెవలప్ చేస్తున్నట్లు వైట్‌హౌజ్ సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. సుదీర్ఘ దూరం ప్రయాణించే బాలిస్టిక్ క్షిపణులను కూడా పాక్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ టెక్నాలజీతో తమకు కూడా ప్రమాదకరంగా మారనున్నట్లు అమెరికా చెప్పింది. పాకిస్థాన్‌కు చెందిన నాలుగు కంపెనీలపై ఇటీవల అమెరికా ఆంక్షలు విధించింది. దాంట్లో ఆ సర్కారు చెందిన నేషనల్ డెవలప్మెంట్ కాంప్లెక్స్ కూడా ఉన్నది. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాన్ ఫినర్.. పాకిస్థాన్ ప్రోగ్రామ్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. పాక్ చేపడుతున్న లాంగ్ రేంజ్ మిస్సైల్ ప్రోగ్రామ్‌పై వత్తిడి తెస్తున్నామని, ఆ సమస్యను తీర్చేందుకు దౌత్య విధానాన్ని కూడా అవలంభిస్తున్నట్లు ఫినర్ తెలిపారు. పాక్‌లోని ఎన్డీసీతో పాటు అక్తర్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అఫిలియేట్స్ ఇంటర్నేషనల్, రాక్‌సైడ్ ఎంటర్‌ప్రైజ్ సంస్థలపై కూడా ఆంక్షలు విధించారు. ఈ సంస్థలు పాక్ బాలిస్టిక్ ప్రోగ్రామ్‌కు సహకరిస్తున్నట్లు తేలిందని అమెరికా చెప్పింది.

# చర్చ అంటే భయమెందుకు?




ఫార్ములా- ఈ రేస్ విషయంలో తనపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరైన సందర్భంలో, సరైన రీతిలో స్పందించారు. స్పందించడమే కాదు, ఏకంగా చర్చ పెట్టాలని స్పీకర్‌కు లేఖ రాసి విజ్ఞప్తి చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత ఇరుకున పెట్టారు. అంతేకాదు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి, సభలోనే చర్చ పెట్టాలని సీఎం రేవంత్‌కు బహిరంగంగా సవాల్ విసరడం మరో డేరింగ్ స్టెప్. బహుశా కేటీఆర్ నుంచి ఇలాంటి సవాల్ వస్తుందని కాంగ్రెస్ పార్టీ గాని, రేవంత్‌రెడ్డి అండ్ కోటరీ గాని ఊహించలేదేమో. కేటీఆర్ సవాల్‌తో ఇప్పుడు కాంగ్రెస్‌లో కొత్త టెన్షన్ మొదలైంది. అసలే ఏడాదిగా అధికార పార్టీ అనేక ఇబ్బందులు పడుతోంది. ప్రభుత్వ వ్యూహాలన్నీ బూమరాంగ్ అవుతున్నాయి. ప్రతిపక్షాన్ని ఎదుర్కోవడంలో అధికార కాంగ్రెస్ విఫలమవుతోంది. ఇదెవరో గాలినపోయే గన్నారావు చెబుతున్న మాటలు కావు, ఏకంగా తెలంగాణలో ఏఐసీసీ ఇన్‌చార్జ్, హైకమాండ్ దూత అయిన దీపాదాస్ మున్షీ అనేక సందర్భాల్లో చెప్పిన మాటలివి. నిన్నటికి నిన్న హైదరాబాద్‌లో కాంగ్రెస్ పరిస్థితి మరీ దయనీయంగా ఉందని.. కేటీఆర్, హరీశ్‌రావును దీటుగా ఎదుర్కొనే నాయకుడు కాంగ్రెస్‌లో లేదని ఆమె కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. అంతేకాదు, హైదరాబాద్ ప్రజలను, వారి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడారు. అది వేరే సంగతి. అంతకుముందు ఢిల్లీ నుంచి వచ్చి రాష్ట్రంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ ఎ లా వెనుకబడి పోతోందో వర్క్‌షాప్ పెట్టి మరీ చెప్పారు. ప్రజల దృష్టిలో విపక్షాలను విలన్లుగా, విఫల నేతలుగా చిత్రీకరించే ప్రయత్నంలో అధికార పార్టీ నేతలే విలన్లుగా మిగిలిపోతున్నారు. ఈ అంశం, ఆ అంశం అన్న తేడా లేకుండా ప్రతి విషయంలోనూ అధికార పార్టీపై ప్రతిపక్షం పైచెయ్యి సాధిస్తోంది. ఇప్పుడు ఫార్ములా- ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకున్నది. కానీ, జరుగుతున్న పరిణామాలు గమనిస్తే మళ్లీ ఆ పార్టీకి చుక్కెదురు అవుతుందనిపిస్తోంది. కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాల అంశంలో కేసీఆర్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఫార్ములా-ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని చేతులు కాల్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఫార్ములా- ఈ రేస్‌లో అవినీతి జరిగిందని, అందులో అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఎప్పటినుంచో కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. లీక్ వార్తలతో ప్రాపగాండా చేస్తోంది. ఇదిగో కేటీఆర్ అరెస్టు, అదిగో అంటూ కొన్ని నెలలుగా పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం ఆనవాళ్లు లేకుండా చేస్తానని, కేసీఆర్ గుర్తులు లేకుండా చేస్తానని రేవంత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ క్రమంలోనే మొదటి ఏడాది గత ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గర చేసిన పథకాలపై విష ప్రచారం, తప్పుడు ఆరోపణలు చేసి అరెస్టులంటూ ఊదరగొట్టారు. ఆ ప్రయత్నాలన్నీ బూమరాంగ్ కావడమే కాదు, మళ్లీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలు బలంగా కోరుకునేలా చేశాయి. ఇప్పుడేమో పర్సనల్‌గా కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. అయితే తాజాగా ఫార్ములా- ఈ రేస్ కేసు విషయమై కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం, మంత్రులపై ఇంటాబయట కేటీఆర్ పోరు ఎక్కువైంది. ఆ ఫ్రస్టేషన్ ముఖ్యమంత్రి, మంత్రులు మాటల్లో అనేక సందర్భాల్లో బయటపడుతూనే ఉంది. ఒకవైపు ఇంటి పోరు, మరోవైపు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయాలని ప్రజల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మధ్య ప్రభుత్వ పెద్దలు కొట్టుమిట్టాడుతున్నారు. ఫ్రస్టేషన్‌లో మనిషి విచక్షణ కోల్పోయి మాట్లాడతాడని, ఎప్పుడూ ఏ నిర్ణయం తీసుకుంటారో.. సమయం, సందర్భం లేకుండా వారి వ్యవహారశైలి ఉంటుందని సైకాలజిస్టులు చెబుతుంటారు. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా మనుషులే కదా. ఫార్ములా- ఈ రేస్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, అధికారుల పాత్ర కూడా ఏమీ లేదని, తానే స్వయంగా తన మంత్రిత్వ శాఖ నుంచి నగదును నిర్వాహకులకు ట్రాన్స్‌ఫర్ చేసినట్టు కేటీఆర్ పలుమార్లు చెప్పారు. ఇందులో ఎలాంటి తప్పు జరగలేదని కేటీఆర్ చాలా సందర్భాల్లో స్పష్టం చేశారు. అయితే, తాజాగా కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ, విద్యుత్ ఒప్పందాలపై విచారణ కమిషన్ల పేరుతో కాంగ్రెస్ మొదటి ఏడాది కాలం వెళ్లదీసింది. ఒట్లు, తిట్లు, బూతులతో పాలనను గాలికొదిలేశారు. ఇప్పుడు ఫార్ములా- ఈ రేస్ కేసులో కేటీఆర్ చుట్టూ రాజకీయాలు తిప్పుతూ రెండో ఏడాది కూడా గ్యారెంటీలు అమలు చేయకుండా కాలం వెళ్లదీసే వ్యూహాల్లో అధికార పార్టీ నేతలు ఉన్నారు. ఫార్ములా-ఈ రేస్ విషయంలో ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై కేటీఆర్ మొదటి నుంచి సవాల్ విసురుతూనే ఉన్నారు. లీక్ వార్తలతో కేటీఆర్‌ను భయపెట్టేందుకు సర్కారు ఎంత కఠినంగా వ్యవహరించాలని చూస్తుందో అంతే కఠినంగా తప్పు చేస్తే అరెస్టు చేసుకోవాలని కేటీఆర్ ధైర్యంగా సవాల్ చేస్తున్నారు. తాజాగా కేసుకు ముందే దమ్ముంటే అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా- ఈ రేస్‌పై చర్చ పెట్టాలని ఏకంగా స్పీకర్‌కు, సీఎంకు లేఖ రాసి అధికార పార్టీని కేటీఆర్ ఇరుకున పెట్టారు. ఈ క్రమంలో అధికార పార్టీని డిఫెన్స్‌లో పడేశారు. కేటీఆర్ డిమాండ్ చేసినట్టు సభలో చర్చ పెడితే వాస్తవాలు తెలంగాణ సమాజానికి తెలుస్తాయి. ఒకవేళ సభలో చర్చకు పెట్టకపోతే ఇన్ని రోజులు కేటీఆర్‌పై ప్రభుత్వం చేసిందంతా తప్పుడు ప్రచారం అని జనాలకు అర్థమైపోతుంది. అందుకే, అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయంలో కేటీఆర్‌పై కేసు పెట్టించి, లగచర్ల రైతుల విడుదల విషయం మీడియాలో ప్రచారానికి నోచుకోకుండా మరో డైవర్షన్ ఎత్తుగడకు కాంగ్రెస్ సర్కార్ పాల్పడింది.

# అణ్వస్త్ర ప్రమాదం



ప్రపంచవ్యాప్తంగా ఆయుధ పోటీ క్రమంగా పెరుగుతుండటం ఆందోళనకరం. ఉక్రెయిన్‌కు అమెరికా సరఫరా చేసిన దీర్ఘకాలిక క్షిపణులు రష్యా భూభాగంపై ప్రయోగించేందుకు అనుమతిస్తూ అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఫర్మానా జారీచేయడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ఆ వెనువెంటనే ఉక్రెయిన్ కొన్ని క్షిపణులను రష్యాపై వేసింది కూడా. దీన్ని అమెరికా ప్రత్యక్ష దాడిగా భావిస్తామని, అణ్వస్త్ర వినియోగ విధానంలో మార్పులు చేస్తామని రష్యా వెల్లడించడం ఓ ప్రమాదకరమైన మలుపు. దీంతో అణ్వస్త్ర ముప్పు మరోసారి తెరమీదకు వచ్చింది. అణ్వస్త్ర పరిమితి ఒప్పందాలను తాము ఖాతరు చేయబోమని, అవి కాలగర్భంలో కలిసిపోయినట్టేనని రష్యా సైనికదళాల ప్రధానాధికారి జనరల్ వాలెరీ గెరాసిమోవ్ తేల్చిచెప్పడం గమనార్హం. పాశ్చాత్య ప్రపంచంపై నమ్మకం సన్నగిల్లడమే ఇందుకు కారణమని ఆయన తేల్చి చెబుతున్నారు. 2002లో విధ్వంసక క్షిపణుల ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంతో అగ్రరాజ్యాల మధ్య ఆయుధ పోటీకి బీజం పడింది. అప్పటినుంచి ఒకదాని తర్వాత ఒకటిగా ఆయుధ పరిమితి ఒప్పందాలన్నీ కుప్పకూలుతూ వచ్చాయి. చివరగా మిగిలిన వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం గడువు 2026 ఫిబ్రవరిలో ముగిసిపోతుంది. అంటే గత 50 సంవత్సరాల చరిత్రలో బడా అణ్వస్త్ర దేశాల మధ్య ఎలాంటి ఒప్పందాలు లేని పరిస్థితిని ప్రపంచం ఎదుర్కోబోతున్నది. రష్యా చేసిన ప్రకటనతో అది అంతకంటే ముందే జరిగిపోతుందేమోననే భయాలు వెంటాడుతున్నాయి. నేటిరోజుల్లో అణ్వస్త్ర సమస్య అనేది అమెరికా రష్యాలకే పరిమితం కాలేదు. చైనా కూడా ఆయుధపోటీలోకి దూకుడుగా దిగడంతో పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా తయారైంది. ఈ సరికే చైనా 500 అణ్వస్త్రాలు పోగేసుకున్నట్టు ఒక లెక్క. దశాబ్దం చివరి నాటికి ఆ సంఖ్యను వెయ్యికి, 2035 నాటికి అమెరికా, రష్యాలతో సమానంగా 1,500కు పెంచాలని చూస్తున్నది. దీనివల్ల అణ్వాయుధ పరిమితి చర్చల్లో పాల్గొనాల్సిన దేశాల సంఖ్య రెండు నుంచి మూడుకు పెరుగుతుంది. అణ్వస్త్రాల సమస్య భారత్ తలుపు తడుతున్న సూచనలూ కనిపిస్తున్నాయి. పొరుగున ఉన్న పాక్, చైనాలు ప్రకటిత అణ్వస్త్ర దేశాలు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజా తిరుగుబాటు ఫలితంగా షేక్ హసీనా ప్రధాని పదవి కోల్పోయి దేశం వదిలి పారిపోయిన తర్వాత భారత వ్యతిరేక శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత సెప్టెంబర్‌లో షహీదుజ్జమాన్ అనే వివాదాస్పద ప్రొఫెసర్ బంగ్లా-పాక్ మధ్య అణ్వస్త్ర రక్షణ ఒప్పందం కుదిరితే బాగుంటుందని చేసిన సూచన సంచలనం కలిగించింది. సాధ్యాసాధ్యాల సంగతి అటుంచితే ఇది భారత్‌కు వ్యూహాత్మకంగా ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. అణుయుద్ధం ఎప్పుడు, ఎవరి మధ్యన జరిగినా విజేతలంటూ ఎవరూ మిగలరనేది నిర్వివాదాంశం. మూడు దశాబ్దాలుగా ఒప్పందాలు కలిగించిన భరోసా అంతమైపోతున్నది. 1962లో క్యూబా సంక్షోభం తర్వాత మళ్లీ అణ్వస్త్రాల ఉపయోగం గురించిన మాటలు వినవస్తున్నాయి. ఇది ఎటు దారితీస్తుంది!

# ఇంగ్లిష్.. వింగ్లిష్!




**రమాయణం**

మొదట్లో మాకు ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగానే తెలుసు. అన్ని సబ్జెక్టుల్లానే.. దాన్నీ చూసేవాళ్లం, చదివేవాళ్లం! రానురానూ అది రాజులకే రాజు అని తెలియవచ్చింది. ఏడో తరగతికి వచ్చేసరికి కొందరు పిల్లలు ఇంగ్లిష్‌లో ఫెయిల్ అయ్యేవారు. క్లాసులో సార్ మార్కుల లిస్టు చదువుతూ.. ఒక్కొక్కళ్ల పేపరులోని జవాబులను పైకి చదివేవారు. అందులోని హైలైట్స్‌ను పెద్దగా స్టీరియో ఫోనిక్ సౌండ్‌తో చెప్పేవారు. దాంతో ఆ పిల్లల్లో కొందరు తలలు నేలకేసి పిచ్చి చూపులు చూసేవారు. మరికొందరు చేసేదేమీ లేక.. మిగతా వారితోబాటు కలిసి నవ్వేవారు. ఇంగ్లిష్ పాఠాలు అంటేనే.. నాకు బాగా గుర్తొచ్చే విషయాలివి. ఇక ఇంగ్లిష్‌లో అందరికన్నా ఎక్కువ మార్కులొచ్చిన వాళ్లను దేవతల్లా చూడటం కూడా నాకు అనుభవమే. చాలాసార్లు ఆ సూపర్‌స్టార్ ఇమేజ్ నేను కూడా పొందాను లెండి! 'ఓర్నీ! ఇంగ్లిష్‌కు గింత ఖదర్ ఉండుడు ఏంది?!' అనిపించేది. అంతకన్నా ఎక్కువ లెక్కలకు, ఆ వరుసలోనే సైన్సుకు కూడా విలువ ఉన్నా.. ఇంగ్లిష్ సంగతే వేరు. రాత్రిపూట తొమ్మిది గంటలకు రేడియోలో ఇంగ్లిష్ వార్తలొచ్చేవి. అందులో 'దిస్ ఈజ్ ఆల్ ఇండియా రేడియో. ద న్యూస్ రీడ్‌బై లతికా రత్నం' అని మొదలవగానే.. చెప్పరాని ఆనందం కలిగేది. 'అరే.. ఎప్పటికైనా గీమె తీరుగ ఇంగ్లిష్ మాట్లాడాలె!' అనుకొని ఆ మాటలకు అర్థం తెలియకున్నా.. అచ్చం అలాగే అనుకరించేదాన్ని. ఆ మాటలను మళ్లీ మా క్లాసులో లీజర్ పీరియడ్‌లో నోటికి చదువుతుండేదాన్ని. మా దోస్తులందరకూ పరమానందపడి.. "అబ్బ! రమకు ఎంత ఇంగ్లిషొచ్చో! ఏం చదువుతున్నది పో!" అనేవారు. అప్పుడు సంబరంగానే ఉండేది గానీ.. ఆ తరువాతే నా రోగం కుదిరింది. మా క్లాస్‌మేట్స్ ఇంగ్లిష్‌లో ఏ డౌట్ వచ్చినా నన్నే అడిగేవారు. "పీయూటీ.. పుట్ అయితే, సీయూటీ.. కట్ ఎట్ల అయితదబ్బా?!"అనీ, "సీ అక్షరాన్ని ఒకసారి 'స' పలుకుతరు, ఒకసారి 'క' పలుకుతరు. ఎందుకబ్బా?!" అని ప్రశ్నలతో నన్ను చుట్టుముట్టేవారు. ఆ ఇంగ్లిష్ రూల్స్ నేనే కనిపెట్టినట్టు అడుగుతుంటే.. ఏం చేయాలో తోచక.. "ఎమ్మోనోయ్! నాక్కూడ తెల్వదు. కనుక్కోని చెప్త!" అని సాయంత్రం అమ్మను అడిగేదాన్ని. అమ్మ నవ్వి.. "నాకు ఇంగ్లిష్ ఎక్వ తెల్వదు బిడ్డా! ఏదో చిన్న చిన్నవి చెప్త!" అనగానే.. 'మా అమ్మకు కూడా తెలియని విషయం ఉంటుందా!?' అని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యేదాన్ని. చాలారోజుల వరకు ఆ ప్రశ్నలకు సమాధానాలను నాకు ఎవరూ వివరంగా చెప్పలేకపోయేవారు. నేను తొమ్మిదో తరగతిలో ఉండగా బళ్లో మా ఆడపిల్లల మధ్య ఓ ఒప్పందం జరిగింది. అందుకు మూల కారణం మా కజిన్ వకుళక్క. వాళ్ల మామయ్యల్లో ఒకాయన బ్యాంకు మేనేజర్, ఒకాయన ఇంజినీర్, మరొకాయన డాక్టర్.. ఇలా పెద్ద ఉద్యోగాల్లో ఉండటం వల్ల తను ఎక్కువగా హైదరాబాద్‌కూ, ఇతర నగరాలకూ వెళ్తుండేది. అలా వెళ్లి వచ్చినప్పుడల్లా ఓ కొత్త విషయం పట్టుకొచ్చేది. ఈసారి రాగానే.. "ఏయ్.. మన గర్ల్స్ అందరం ఇంగ్లిష్‌లోనే మాట్లాడుకుందాం. అట్లయితె మనకు మస్తు ఇంగ్లిష్ ఒస్తది!" అన్నది. "మనకు అస్సలుకే ఇంగ్లిష్‌రాదు గదబ్బా! ఏమి రాంది ఎట్ల మాట్లాడుత?! ఇన్నోల్లు అందరు నవ్వుతరు" అన్నది.. మా ఫ్రెండ్స్‌లో ఓ అపశకున పక్షి. "ఎహె! ఏం కాదు తియ్యి. నవ్వేటోండ్లేమన్న పండితులా?!" అన్నది మా కజిన్. ఆ క్షణం నుంచీ మేం ఏం మాట్లాడినా.. వచ్చీ రాని ఇంగ్లిష్‌లోనే మాట్లాడాలని శిఖరాగ్ర సమావేశంలో నిర్ణయించారు. ఇక చూస్కోండి.. ఒక్కొక్కళ్ల ప్రతాపం ఒక్కో మాదిరిగా చూపించడం మొదలుపెట్టారు. "నువ్వు ఒస్తున్నవా?!" అనేదానికి.. "యూ కమింగ్?" అనీ, "నేను నీళ్లు తాగుతున్నా" అనేందుకు.. "అయామ్ వాటర్ డ్రింకింగ్" అనీ.. ఇలా ఇంగ్లిష్‌కి వేరే డిక్షనరీనే మొదలు పెట్టారు. ఓసారి ఇలాగే మాటల మధ్యలో కంకులను ఇంగ్లిష్‌లో ఏమంటారో నాకు అస్సలు గుర్తు రాలేదు. కంకులంటే మాకు మక్కజొన్న కంకులే! వెంటనే అక్కను అడిగాను. తను తడుముకోకుండా చెప్పింది. "అయ్యో! గదిగూడ తెల్వదా?! కంక్స్ అంటరు" అన్నది. ఆ తరువాత 'మెయిజ్' అన్నమాట గుర్తొచ్చి ఇద్దరం పడీపడీ నవ్వుకున్నాం. మాకు నైంత్‌లో వాసుదేవ రావు సర్, టెంత్‌లో ఎమాన్యూల్ సర్ ఇంగ్లిష్ ఎంత బాగా చెప్పేవారంటే.. నాకు నేనే ఇంగ్లిష్ పాఠం కింది ప్రశ్నలకు జవాబులు రాసుకొచ్చేదాన్ని. అది చూసి ఒకట్రెండు కరెక్షన్స్ చెప్పి.. మొత్తం క్లాసుకంతా అవే జవాబులు రాయించేవారు. అమ్మాయిల బ్యాచ్ ఇంకొక సిస్టం ప్రవేశపెట్టింది. ప్రతివాళ్లకూ ఒక క్లోజ్ ఫ్రెండ్ ఉండాలనీ, వాళ్లని 'దూ' అనాలని ఆ తీర్మానం ఉద్దేశం. 'ఒకళ్లకు ఒక్కరే దగ్గరి ఫ్రెండు ఎట్ల ఉంటరు?! కనీసం ఇద్దరు ముగ్గురు ఉండాలె గానీ!' అనేది నా అభిప్రాయం. ఎవరి క్లోజ్ ఫ్రెండైనా ఓరోజు స్కూలుకి రాలేదంటే ఆమె ఫ్రెండును.. "ఏందోయ్.. మీ దూ ఏది?!" అనడిగేవారు. ఆ మధ్య ప్రభాస్ ఏదో సినిమాలో ఫ్రెండ్స్‌ని సంబోధిస్తూ.. "డ్యూడ్' అంటుంటాడు. అది చూశాక మేము స్కూలు రోజుల్లో 'దూ' అని పిలుచుకున్నది గుర్తొచ్చి.. 'అరె.. మేం అప్పుడే గింత దూరం ఆలోచించినమా?!' అనిపించింది. నేను హైదరాబాద్ రెడ్డి కాలేజీలో ఇంటర్ చదివేటప్పుడు మొదటిసారి ఇంగ్లిష్ మీడియంలో చదివిన వాళ్లను చూశాను. వాళ్లు చూడ్డానికి మాలాగే మామూలు మనుషుల్లాగే ఉన్నారు గానీ, మహా టెక్కు ఉండేది. తెలుగు మీడియంలో చదివేవాళ్లను పురుగుల్లాగా చూసేవారు. అది చూసి మా క్లాసులో ఉన్న రజనీ పద్మకుమారి అనే అమ్మాయి.. "మనం వీళ్లను దెబ్బ కొట్టాలంటే ఇంగ్లిష్‌తోబాటు మిగతా సబ్జెక్ట్స్‌లో వాళ్లకంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలోయ్! అప్పుడే వాళ్ల పొగరు అణుగుతుంది" అనేది. ఆ పిలుపు మేరకు నిజంగానే క్వార్టర్లీ ఎగ్జామ్స్‌లో నేను, అనిత అనే అమ్మాయి టాపర్స్‌గా వచ్చాం. అప్పట్లో మార్కులెక్కువ వేసేవారు కారు. కానీ, ఇంగ్లిష్‌లో నాకు 92 మార్కులొచ్చాయి. మా ఇంగ్లిష్ లెక్చరర్ రత్నాకరం మేడమ్ చాలాబాగా పాఠాలు చెప్పేవారు. మొత్తానికి ఇంగ్లిష్ మీడియం వాళు కొంచెం తగ్గారు. ఆ తరువాత కొన్నేళ్లకు బ్యాంకులో చేరాకే నేను ఇంగ్లిష్ బాగా నేర్చుకున్నాను. నేర్చుకోవడమే కాదు.. కొత్తవాళ్లకి, జూనియర్స్‌కి ట్రయినింగ్ క్లాసులు కూడా తీసుకోగలిగాను. అందుకు మా బ్యాంకుకు ఎప్పుడూ రుణపడి ఉంటాను.

## ఈసారి జీడీపీ 6.4 శాతమే.. భారత్ వృద్ధికి ఫిక్కీ కోతలు

### గతంలో 7 శాతంగా అంచనా




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతం గా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

**ఒడిదొడుకులు**

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు, విదేశీ పెట్టుబడులు మందగించవచ్చన్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.

## అంచనాలకుమించి రాణించిన ఇన్ఫోసిస్




దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ఐటీ సేవలకు డిమాండ్ ఊపందుకోవడం, వార్షిక విక్రయాల అంచనా మూడోసారి పెంచడం సంస్థకు కలిసొచ్చింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.6806 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.6,106 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధించింది. అలాగే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.6 శాతం అధికమై రూ.41,764 కోట్లుగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయంలో 4.5-5 శాతం వరకు పెరుగుదలవుండవచ్చునని గైడెన్స్‌లో పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..ఆర్థిక సేవలతోపాటు రిటైల్, కన్స్యూమర్ ప్రొడక్ట్స్ రంగంలో మార్పులు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, దీంతో ఈ ఏడాది ఆదాయ వృద్ధిలో అంచనాను సవరించినట్లు చెప్పారు. కంపెనీ మొత్తం ఆదాయంలో బీఎఫ్ఎస్ఐ నుంచి మూడోవంతు సమకూరుతున్నదని, అత్యధికంగా సమకూరుతున్న అమెరికాలో 6.1 శాతం వృద్ధిని కనబరిచినట్లు చెప్పారు. గత త్రైమాసికంలో 5,591 మంది ఉద్యోగులు జతయ్యారు. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 3,23,379కి చేరుకున్నారు. ప్రస్తుతేడాది 15 వేల మంది ఉద్యోగ నియామక ప్రక్రియ కొనసాగుతున్నదని, వీరితోపాటు 20 వేల మంది ఫ్రెషర్లను సైతం తీసుకోబోతున్నది.

### లాభాల్లో ముగిసిన మార్కెట్లు

## సెన్సెక్స్ 318 పాయింట్లు జంప్




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 318.74 పాయింట్లు పెరిగి.. 77,042.82 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 98.60 పెరిగి.. 23,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2669 షేర్లు లాభపడ్డాయి. మరో 1,132 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి. ట్రెంట్, టాటా కన్స్యూమర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెసీఎల్ టెక్, విప్రో నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, ఆటో 0.5 నుంచి 2.5 శాతం పెరిగాయి.


## మూడో రోజూ లాభాలే 77 వేల మార్క్ దాటిన సెన్సెక్స్




అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్టానికి దిగిరావడంతో పాటు మదుపర్లు కొనుగోళ్లపై దృష్టి పెట్టడంతో సూచీలు వరుస లాభాలను అందుకుంటున్నాయి. ఈ వారంలో తొలి రోజైన సోమవారం భారీ నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నుంచి లాభాల బాట పట్టాయి. ఈ రోజు (గురువారం) కూడా లాభాల్లోనే కదలాడాయి. ఇండెక్స్‌లో హెవీ వెయిట్ షేర్లు లాభపడుతుండడం సూచీలపై సానుకూల ప్రభావం చూపిస్తోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో సాగుతున్నాయి బుధవారం ముగింపు (76, 724)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 600 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. 77, 319 వద్ద గరిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత కొద్దిగా దిగి వచ్చినప్పటికీ లాభాల్లోనే కొనసాగింది. చివరకు 318 పాయింట్ల లాభంతో 77, 042 వద్ద రోజును ముగించింది. మళ్లీ 77 వేల మార్క్‌ను దాటింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలతో రోజును ప్రారంభించింది. చివరకు 98 పాయింట్ల లాభంతో 23, 311 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎల్ అండ్ టీ టెక్నాలజీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, ఇండియన్ బ్యాంక్ షేర్లు లాభాలు అందుకున్నాయి. ఒరాకిల్ ఫిన్‌సెర్వ్, కల్యాణ్ జువెల్లర్, ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాలను మూట్టగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 584 పాయింట్ల లాభం ఆర్జించింది. బ్యాంక్ నిఫ్టీ 527 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.55గా ఉంది.

# రిలయన్స్ లాభం 18,540 కోట్లు

# క్యూ3లో 7.4 శాతం పెరిగిన ప్రాఫిట్




దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. రిటైల్ వ్యాపారంతోపాటు టెలికం విభాగం అంచనాలకుమించి రాణించడం వల్లనే లాభాల్లో ఈ మాత్రమైన వృద్ధిని సాధించింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.18,540 కోట్లు లేదా ప్రతిషేరుకు రూ.13.70 చొప్పున ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.17,265 కోట్ల లాభం లేదా ప్రతిషేరుకు రూ.12.76తో పోలిస్తే సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.27 లక్షల కోట్ల నుంచి రూ.2.43 లక్షల కోట్లకు ఎగబాకింది. రూ.3.5 లక్షల కోట్లకు చేరుకున్న రుణాలకోసం సంస్థ అధికంగా చెల్లింపులు జరపడం వల్లనే లాభాలు భారీగా పుంజుకోలేకపోయాయని కంపెనీ పేర్కొంది. సెప్టెంబర్ త్రైమాసికం నాటికి కంపెనీకి రుణాలు రూ.3.36 లక్షల కోట్లు, ఏడాది క్రితం ఇదే త్రైమాసికం నాటికి రూ.3.11 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**జియో లాభంలో 24 శాతం వృద్ధి**

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో మరోసారి భారీ లాభాలను ఆర్జించింది. గత త్రైమాసికపు లాభంలో 24 శాతం వృద్ధిని సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.6,231 కోట్లుగా ఉన్న స్టాండలోన్ నికర లాభం గత త్రైమాసికానికిగాను 24.24 శాతం ఎగబాకి రూ.6,477 కోట్లకు చేరుకున్నది. కంపెనీ ఆదాయం రూ.25,368 కోట్ల నుంచి రూ.29,307 కోట్లకు ఎగబాకింది. డాటా వినిమయం ఊపందుకోవడం, సరాసరిగా డాటాపై వచ్చే ఆదాయం పెరగడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థకు 48.21 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. సరాసరి ఒక్కో కస్టమర్‌పై రూ.200 ఆదాయం సమకూరింది.

రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ నికర లాభం 10 శాతం వృద్ధితో రూ.3,458 కోట్లు ఆర్జించింది.

గత త్రైమాసికంలో కొత్తగా 779 స్టోర్లను ప్రారంభించింది. దీంతో మొత్తం రిటైల్ స్టోర్ల సంఖ్య 19,102కి చేరుకున్నాయి.

గత త్రైమాసికంలో రికార్డు స్థాయి ఎబిటా మార్జిన్లు ఆర్జించినట్లు, నికర లాభంలో కన్సాలిడేటెడ్ స్థాయికి చేరుకున్నది. డిజిటల్ సర్వీసులు, టెలికం సేవలకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లావడం కలిసొచ్చింది.

# టైటాన్ బ్యాటరీతో రియల్‌మీ

# 14 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ 14 సిరీస్ ఫోన్లను ఆవిష్కరించింది. ఇందులో రియల్‌మీ 14 ప్రో 5జీ రియల్‌మీ 14 ప్రో ం 5జీ ఫోన్లు ఉన్నాయి. ఈ ఫోన్లు మూడు రంగుల ఆప్షన్లలో వస్తున్నాయి. గ్రే, కలర్ చేంజింగ్ పెరల్ వైట్ ఫినిష్ , బికనీర్ పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 చిప్‌సెట్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్ సెట్ బ్యాటరీలతో వస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 50మెగా పిక్సెల్ ప్రైమరీ సోనీ ఐఎంఎక్స్896 సెన్సర్ కెమెరాతోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 80వాట్ల పాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది.

**రియల్‌మీ14ప్రో 5జీ సిరీస్ ఫోన్ల ధరలు ఇలా**

రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.24,999, 8జీబీ ర్యామ్ ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.26,999 పలుకుతుంది. ఈ ఫోన్ జైపూర్ పింక్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.29,999, 8జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999, 12జీబీ ర్యామ్ ం256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.34,999 లకు లభిస్తుంది. ఈ ఫోన్ బికనీర్ పర్పుల్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. అర్హత గల బ్యాంకు కార్డులపై కొనుగోలు చేసిన వారికి రూ.4,000 వరకూ క్యాష్ బ్యాక్ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఈ నెల 23 నుంచి రియల్‌మీ 14 సిరీస్ ఫోన్ల ప్రీ బుకింగ్స్ ప్రారంభం అవుతాయి. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్, రియల్‌మీ ఆన్‌లైన్ స్టోర్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.

**రియల్‌మీ14ప్రోం 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14 ప్రోం ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.83-అంగుళాల 1.5కే(1,272ఐ2,800 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే, 3840 హెర్ట్జ పీఎండబ్ల్యూ డిమ్మింగ్, 1500నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ డిస్‌ప్లే కార్నింగ్ గ్లాస్ 7ఐ ప్రోటెక్షన్‌తో పని చేస్తుంది. స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్3 ప్రాసెసర్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ 1/1.56-అంగుళాల సోనీ ఐఎంఎక్స్896 ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టేబిలైజేషన్, 8- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్896 అల్ట్రావైడ్ షూటర్, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సర్ పెరిస్కోప్ కెమెరా విత్ ఓఐఎస్ సపోర్ట్ విత్ అప్‌టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, 6ఎక్స్ లాస్‌లెస్ జూమ్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. రియల్‌మీ14 ప్రోం ఫోన్ 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై 6, బ్లూటూత్ 5.2, జీపీఎస్, గ్లోనాస్, బైదూ, గెలీలియో, క్యూజడ్ఎస్ఎస్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. 80వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల టైటాన్ బ్యాటరీతో వస్తోందీ ఫోన్.

**రియల్‌మీ14ప్రో 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14ప్రో 5జీ ఫోన్ 6.77-అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 4,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ కోటింగ్ ప్రొటెక్షన్ ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్‌సెట్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 882 రేర్ కెమెరా విత్ ఓఐఎస్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. డ్యుయల్ స్పీకర్స్ విత్ హై రెస్ సర్టిఫికేషన్ కలిగి ఉంటుంది. రియల్‌మీ14ప్రోం 5జీ ఫోన్‌లో మాదిరే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి. సెక్యూరిటీ కోసం ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 45వాట్ల చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఫోన్‌లు కోల్డ్ సెన్సిటివ్ కలర్ చేంజింగ్ టెక్నాలజీతో రూపుదిద్దుకున్నాయి. ఉష్ణోగ్రతల్లో మార్పులకు అనుగుణంగా పెరల్ వైట్ వేరియంట్ ఫోన్ రంగులు మారుతూ ఉంటుంది. 16 డిగ్రీల సెల్సియస్ వద్ద ఫోన్ కలర్ తిరిగి వస్తుంది.

# పన్నుల భారం తగ్గించాలి

### ఇక్రా బడ్జెట్ విన్నపం




వచ్చే కేంద్ర బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) భారం తగ్గించక తప్పదని ప్రముఖ రేటింగ్ సంస్థ ఇక్రా స్పష్టం చేసింది. ఈ భారం తగ్గితే తప్ప వినియోగ వ్యయం పెరిగి జీడీపీ వృద్ధిరేటు పుంజుకునే అవకాశం లేదని పేర్కొంది. గత సెప్టెంబరు త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు రెండేళ్ల కనిష్ఠ స్థాయి 5.4 శాతానికి పడిపోయిన నేపథ్యంలో ఇక్రా ఈ హెచ్చరిక చేసింది. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో మూలధన పెట్టుబడులు కూడా రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండాలని సూచించింది.

**రూ.1.4 లక్షల కోట్ల లోటు :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో కేటాయించిన రూ.11.11 లక్షల కోట్ల మూలధన పెట్టుబడుల్లో రూ.1.4 లక్షల కోట్లు లోటు ఏర్పడే అవకాశం ఉందని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అది తి నాయర్ చెప్పారు. గత ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్య కాలంలో మొత్తం మూలధన పెట్టుబడుల్లో 46 శాతం (రూ.5.13 లక్షల కోట్లు) మాత్రమే ఖర్చు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఆర్థిక సంవత్సరానికి రుణ సేకరణను నియంత్రిస్తూ మూలధన పెట్టుబడులు రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండేలా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చర్యలు తీసుకోవాలన్నారు. **4.5 శాతం ద్రవ్య లోటు సాధ్యమే :** ఆదాయ వృద్ధిరేటును పరిగణనలోకి తీసుకుంటే వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ద్రవ్యలోటును జీడీపీలో 4.5 శాతం వద్ద కట్టడి చేయడం పెద్ద కష్టమేమీ కాదని నాయర్ స్పష్టం చేశారు. అపుడు మూలధన పెట్టుబడుల కోసం రూ.11 లక్షల కోట్లు కేటాయించడం సాధ్యమవుతుందన్నారు.

**దిగుమతులు కట్టడి చేయాలి : ఈవై**

పడిపోతున్న రూపాయి మారకం రేటును నిలబెట్టేందుకు వచ్చే కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రముఖ అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ ఈవై సూచించింది. ఇందుకోసం దిగుమతులపై సుంకాలు పెంచాలని కోరింది. ఇలా చేయడం వల్ల డాలర్లకు గిరాకీ తగ్గి, రూపాయి మారకం రేటు కుదు టపడుతుందని తెలిపింది.


**పన్నుపోటు తగ్గించండి: క్రెడాయ్**

అందుబాటు ధరల (అఫర్డబుల్) గృహ ప్రాజెక్టులపై ఆదాయ పన్ను 15 శాతానికి కుదించాలని రియల్ ఎస్టేట్ రంగం కోరింది. అలాగే ఈ తరహా ప్రాజెక్టులు చేపట్టే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరింది. అలాగే అందుబాటు ధరల గృహ నిర్వచనాన్నీ ప్రస్తుతం రూ.45 లక్షల నుంచి మరింత పెంచాలని విజ్ఞప్తి చేసింది.

**టూ వీలర్లపై జీఎసటీ తగ్గించాలి : హీరో మోటోకార్ప్**

కనీసం 125 సీసీ వరకు సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలపై జీఎస్ టీని 28నుంచి 18 స్థాయికి కుదించాలని హీరో మోటోకార్ప్ కోరింది.

## అవును నాగలి కూడా కవిత్వాయుధమే..!




కొమ్మవరపు విల్సన్‌రావు రాసిన 'నాగలి కూడా ఆయుధమే' కవిత్వ సంపుటి కోసం రాసి న ముందుమాటలో ఆచార్య కొలకలూరి ఇనాక్ 'కవి తనను తాను గుర్తెరగడమే కవిత్వం' అంటా రు. తనను తాను ప్రేమించుకోలేని వాడు ఎదుటివాళ్లను ప్రేమించలేడన్నట్టు.. కవి అన్నవాడు ఎల్లప్పుడూ ఉంటూ సామాజిక మార్పులను, స్థితిగతులను పరిశీలిస్తూ, అందులో జరిగే సంఘటనలను తన కవిత్వంలో ప్రతిబింబిస్తూ పాఠకులను ఆలోచింపజేయాలి. అలాంటి కవిత్వం రాయాలంటే సదరు కవి ఎంతో నిబద్ధతకలవాడై ఉండాలి. సరిగ్గా అలాంటి నిబద్ధత కలిగి కవిత్వాన్ని శ్వాసిస్తూ కవిత్వమే జీవితంగా జీవిస్తున్న కొద్దిమంది సహృదయ తెలుగు కవుల్లో విల్సన్‌రావు ఒకరని 'న్యాయనిర్ణేతవూ నీవే' నుంచి 'దేవుడు తప్పిపోయాడు', 'నాగలి కూడా ఆయుధమే' వరకు ఆయన కవిత్వాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. 'నాగలి కూడా ఆయుధమే' కవితల్లోకి వెళ్తే ఒక్కో కవిత ఒక్కో అనుభూతిని పాఠకుని స్థాయిని బట్టి అందిస్తున్నదని చెప్పవచ్చు. ఈ సంపుటిలో కవితలన్నీ దేనికదే అచ్చుపోసినట్టు, ఎక్కడ కూడా అవసరం లేని పదాలను వాడినట్టు అనిపించదు. చిన్న చిన్న కవితల్లోనూ విశ్వజనీన విషయాలను అలవోకగా కవిత్వం చేశారు రచయిత విల్సన్. కవిత్వం అంటే ఏమిటి? కవిత్వం ఎలా ఉండాలి? కవిత్వమనే సృజన కళ గురించి ఇతర కవులు తమ కవిత్వాన్ని పదును పెట్టుకోవటానికి అవసరమైన కవితా సామగ్రిని తన కవిత్వం ద్వారా అందిస్తారు. కవుల కవిత్వం కష్టజీవుల చెక్కిళ్లమీంచి జారే కన్నీళ్లను తుడిచి నవ్వుల పరిమళం అద్దుతూ సాంత్వన ఇవ్వాలంటూ.. జీవితం పట్ల భరో సానిచ్చే కవిత్వం ఎలా ఉండాలో డిఫైన్ చేస్తాడు. ఇద్దరు కలిసి కలబోసుకున్న కవి సమయాల్ని ఈ కవితలో ఇలా తలపోస్తాడు. 'ఈ నడిరాతిరి నక్షత్ర జలపాత హోరులో/ నువ్వు నా కళ్లముందు రూపు కడుతున్నట్లు/ నాలో స్వచ్ఛ కన్నీటి చెమ్మకోసం/ నువ్వు ఎదురుచూస్తున్నట్లు కలకంటున్నాను' అం టూ.. తన జీవితానికి ఎంతో భరోసానిచ్చి, అతిసున్నితంగా గుండెతడిని తడిమి ధిక్కార వ్యాకరణమైన సైదూ కవితా జలపాతాల్లో మునిగితేలుతూ తమ స్నేహతత్వాన్ని అజరామరం చేసే కవితనొక్కటి రాస్తానని ఆ జ్ఞాపకాల్ని నెమరేసుకుంటాడు. ఇంత విలక్షణమైన కవిత్వనాగలితో సాహితీ సేద్యం చేస్తూ కవిత్వప్రియుల హృదయాల్లో నిలిచిపోయే కవిత్వాన్ని రాస్తున్న విల్సన్‌రావు ఇంకా తన కవిత్వ సృజనకు పదును పెడుతూ, అద్భుతమైన కవిత్వ సంపుటాలను వెలువరించాలి.

### ఈ ఆహారాలను తింటే చాలు

## రక్తం కడిగేసినట్లు క్లీన్ అవుతుంది



మన శరీరానికి రక్తం ఇంధనం లాంటిదని చెప్పవచ్చు. ఇది అనేక రకాల పోషకాలను శరీరంలోని కణాలకు, అవయవాలకు సరఫరా చేస్తుంది. అలాగే ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. దీంతో శరీర అవయవాలకు ఎప్పటికప్పుడు శక్తి, పోషణ లభిస్తాయి. అలాగే ఆయా అవయవాల్లో పేరుకుపోయే వ్యర్థాలను రక్తం బయటకు తీసుకు వస్తుంది. అందువల్ల రక్తం చాలా శుభ్రంగా ఉండాలి. రక్తంలో గ్లూకోజ్ లేదా కొవ్వులు, ఇతర పోషకాలు సరైన స్థాయిలో ఉండాలి. వ్యర్థాలు కూడా పేరుకుపోకూడదు. అందుకు గాను రక్తాన్ని శుభ్రం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరుగుతుంది. రక్తం శుభ్రంగా మారి రోగాల నుంచి బయట పడతాము. ఇక రక్తం శుద్ధి అవ్వాలంటే అందుకు తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**వెల్లుల్లి..**

కొందరు రోజుకు తగినన్ని నీళ్లను తాగరు. దీంతో రక్తంలో వ్యర్థాలు పేరుకుపోతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. రక్తం శుభ్రంగా ఉండాలన్నా, అందులోని వ్యర్థాలు బయటకు ఎప్పటికప్పుడు పోవాలన్నా నీళ్లను రోజూ తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. అలాగే కిడ్నీలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. ఇక రక్త శుద్ధి జరగాలంటే రోజూ ఉదయం పచ్చి వెల్లుల్లి రెబ్బలను నేరుగా అలాగే తింటుండాలి. ఇవి ఘాటుగా ఉంటాయి కనుక చాలా మంది తినలేరు. అయితే వెల్లుల్లిని తేనెతో కలిపి తినవచ్చు. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. రక్తంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కనుక వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే రోజూ భోజనం చేసిన అనంతరం చిన్న బెల్లం ముక్కను తినడం వల్ల కూడా రక్తం శుద్ధి అవుతుంది. శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది.

**పసుపు..**

పసుపును మనం నిత్యం వంటల్లో ఉపయోగిస్తుంటాం. పసుపు కూడా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రోజూ పుసుపు టీ తాగవచ్చు. లేదా రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగినా కూడా మేలు జరుగుతుంది. అదేవిధంగా నిమ్మరసం కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. నిమ్మరసం సేవిస్తుంటే కేవలం రక్తం శుద్ధి జరగడమే కాదు లివర్, శరీరం కూడా శుభ్రంగా మారుతాయి. వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే యాపిల్స్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇవి కూడా రక్తాన్ని క్లీన్ చేయగలవు. రక్తం తయారయ్యేలా చేస్తాయి. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

**క్యాబేజీ..**

ఆకుపచ్చని కూరగాయలు లేదా ఆకుకూరల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీంతో రక్తశుద్ధి కూడా జరుగుతుంది. ఇక క్యాబేజీని కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీంతోనూ రక్తం శుభ్రంగా మారుతుంది. ఓట్స్, నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి శక్తి, పోషణ లభించడమే కాదు రక్తం క్లీన్ అవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తాన్ని క్లీన్ చేసుకోవచ్చు. దీంతోపాటు కిడ్నీలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. ఆరోగ్యంగా ఉంటారు.

## అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మి కార్టర్ కన్నుమూత





అమెరికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత జిమ్మీ కార్టర్ కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో ఉన్న తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు జేమ్స్ ఇ. కార్టర్ తెలిపారు. రెండు నెలల క్రితమే (అక్టోబర్ 1న) 100వ పుట్టిన రోజు జరుపుకున్న కార్టర్.. అమెరికాకు 39వ అధ్యక్షుడిగా వ్యవహరించారు. దీంతో అమెరికా చరిత్రలో ఎక్కువ రోజులు జీవించిన తొలి ప్రెసిడెంట్‌గా రికార్డు సృష్టించారు. 2002లో నోబెల్ శాంతి పురస్కారం దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆయన డెమొక్రటిక్ పార్టీ సభ్యుడిగా ఉన్నారు. 1924 అక్టోబర్ 1న రైతు కుటుంబంలో జన్మించిన జిమ్మీ కార్టర్.. అమెరికా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1977లో అసాధారణ రీతిలో ఆయన దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. 1981 వరకు ప్రెసిడెంట్‌గా కొనసాగారు. కాగా, 1946లో యూఎస్ నవల్ అకాడమీలో చేరిన జిమ్మీ కార్టర్, ఆ తర్వాత యూఎస్ నేవీ సబ్‌మెరైన్ సర్వీస్‌లో పని చేశారు. మిలిటరీ సేవలు ముగించుకున్న తర్వాత తన కుటుంబంతో కలిసి పల్లీల వ్యాపారాన్ని మొదలుపెట్టారు. అమెరికాలో పెరిగిపోతున్న జాత్యాహంకారాన్ని చూసి తట్టుకోలేక 1960ల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1971లో తొలిసారిగా జార్జియా రాష్ట్రానికి గవర్నర్‌గా ఎన్నికయ్యారు. సరిగ్గా ఆరేండ్ల తర్వాత రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డ్‌ను ఓడించి జిమ్మీ కార్టర్ అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. 1976లో రిప్లబిక్ పార్టీ ప్రెసిడెంట్ గెరాల్డ్ ఫోర్డ్‌పై గెలిచి, అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. తన పదవీకాలంలో మానవ హక్కుల పరిరక్షణతోపాటు పర్యావరణ సంక్షేమం కోసం కృషి చేశారు. 1978లో ఇజ్రాయిల్, ఈజిప్ట్ మధ్య శాంతి ఒప్పందం కుదరడంలో కార్టర్ కీలక పాత్ర పోషించారు. 2002లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు. కార్టర్ భార్య రోసలెన్ స్మిత్.. 2023లో 96 ఏండ్ల వయసులో మృతి చెందారు. వీరికి నలుగురు సంతానం. కాగా, 1978 లో అప్పటి జనతా పార్టీ ప్రభుత్వం ఆహ్వానం మేరకు ఆయన భారతదేశంలో మూడు రోజుల పాటు పర్యటించారు. ఆ సందర్భంగా గుర్‌గావ్ సమీపంలోని దౌల్తాపూర్‌ను సందర్శించడంతో ఆ ఊరు పేరు కాస్తా కార్టర్‌పూర్‌గా మారిపోయింది. కాగా, జిమ్మీ కార్టర్ మృతిపట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ప్రమథ మహిళ జిల్ బైడెన్ సంతాపం తెలిపారు.

# సమాజ పరిణామ ప్రతిబింబం



'కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ. ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ.' అని చలం మహా ప్రస్థానానికి రాసిన ముందుమాటలో చెప్తాడు. తను వ్యక్తిగతంగా వంపి ప్రపంచానికి పంచడం ఒక పద్ధతి. తన ముందు జరుగుతున్న అనేక విషయాలకు సంచలించి, దాన్ని అక్షరబద్ధం చేయడం ఇంకో పద్ధతి. ఈ రెండవ బాధే నేటి అన్ని అస్తిత్వ వాదాలకు మూలం. అన్ని ఉద్యమాలకు, ప్రశ్నలకు హేతువుగా నిలిచేదిదే. ఒక అణచివేతకు సమాధానంగా, ఒక ప్రశ్నకు నిలువెత్తు జవాబుగా సాహిత్యం రావడం, ప్రథమంగా కవిత్వం రావడం తెలుగు సాహిత్యంలో, లేక భారతీయ సాహిత్యంలో, ఆ మాటకొస్తే ప్రపంచ సాహిత్యంలో ఎక్కడైనా జరుగుతున్నదే. 'తనకు ప్రపంచానికి సామరస్యం కుదిరేదాకా కవి చేసే అంతర్ బహిర్ యుద్ధారావమే కవిత్వం' అంటూ అదే ముందుమాటలో చలం చెప్పిన నిర్వచనం ఈ సామాజిక బాధ నుంచి పొటమరించిందే. ఒకప్పటి అస్వతంత్ర భారతదేశంలో భారతీయత అవమానించబడింది. ఇది ముక్కలుగా ఉండే దేశమే గాని, దీనికి అస్తిత్వం లేదన్నారు పరపాలకులు. అట్లాంటి అధికృత వ్యక్తీకరణకు సమాధానంగా వచ్చిందే. ఈ పునర్జీవన ఉద్యమం చరిత్ర రచనతో ప్రారంభమై సాంస్కృతిక అస్తిత్వం ప్రకటిస్తూ కవితా రచనై కొనసాగింది. భారతీయ సాంస్కృతిక అస్తిత్వం కోసం బండార్కర్ (1837–1925) చరిత్ర రచన చేశాడు. ఇంకా ఎందరో చారిత్రక పరిశోధకులు తెరమీదికి వచ్చారు. ఫలితంగా భారతీయ సంస్కృతిని చిత్రీకరించిన కవిత్వం వచ్చింది. రవీంద్రనాథ్ ఠాగూర్ 1861–1941 జాతీయవాదం, మానవతావాదం పునాదులుగా వికసించిన కవి. స్వతంత్రేచ్ఛ వ్యక్తం చేసిన ఆయన చూడండి. అదే సమయంలో బంకించంద్ర రాసిన వందేమాతరం ఒక సంచలన జాతీయగీతం. రవీంద్రుని జనగణమన ఇప్పటికీ మనకు నిత్య స్మరణీయం. ఇదే కోవలో కవిత్వం రాసిన సరోజినీ నాయుడు రాసిన పేర్కొనదగినవి. జెండా ఊంఛా రహే హమారా రాసిన శ్యామలాల్ గుప్తా, 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదించిన హసరత్ మోహాని, రాసిన అరబిందో ఇట్లాగా ఎందరో కవులను పేర్కొనవచ్చు. క్రమంగా ఈ జాతీయవాదం దక్షిణాది కవులకు ప్రేరణ కలిగించింది. ఆ గాలితో వాళ్లు కూడా ఈ కవిత్వం రాయడం మొదలుపెట్టారు. రాయప్రోలు, విశ్వనాథ, తుమ్మల లాంటి వాళ్లందరూ ఈ అంశం ఎత్తుకున్నారు. గురజాడలో కూడా ఈ వాదం మొలకెత్తినప్పటికీ అది ఇంకొంచెం ముందు అడుగు వేసి సామాజికవాదంగా పరిణమించడం మనం గమనిస్తాం. తెలుగు సాహిత్యంలో 'భరతఖండమ్ము చక్క ని పాడియావు' అనే పద్యం జాతిని ఉద్రూతలూగించింది. కానీ, ఈ చైతన్యంలో ద్రావిడ స్పృహ, లేక దక్షిణాది అస్తిత్వ స్పృహ లోపించింది. జన గణ మన గీతంలో కూడా దక్షిణాది స్పృహ నామమాత్రమే. దక్షిణభారతం కూడా తన అస్తిత్వం ప్రకటించుకోవలసిన అగత్యం ఏర్పడింది. ఫలితంగా దక్షిణ భారతం తన చరిత్రను సంస్కృతిని స్మరించుకున్నది. దక్షిణాత్యుల ఆత్మ స్పృహతో నీలకంఠశాస్త్రి లాంటి రచనలు ఉత్ప్రేరకంగా నిలిచాయి. ఇలాంటి రచనలు ఎన్నో వెలువడ్డాయి. తెలుగుదేశంలో ఖండవల్లి లక్ష్మీరంజనం, బాలేందు శేఖరం, సురవరం ప్రతాపరెడ్డి లాంటి రచయితల చారిత్రక, సాంస్కృతిక స్పృహ అనితరంగా పనిచేసింది. ఈ స్పృహే తెలుగు కవిత్వంలో ప్రవేశించింది. 'గోదావరి పావనోదార వాః పూర మఖిలభారతము మాదన్న నాడు' లాంటి పద్యాల సృష్టి జరిగింది. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' లాంటి పాటలు వచ్చాయి. 'తెలివిగలవాళ్లంతా తెలుగోళ్లే' అన్న దురభిమానం విస్తరించింది. కానీ, అందులో తెలంగాణ స్పృహ లోపించింది. తెలంగాణలో కవులు లేరని శూన్యవాదం తలెత్తింది. సురవరం గోల్కొండ సం చిక దీన్ని సవాలు చేసింది. తర్వాత దాశరథి 'నా తెలంగాణ కోటి రత్నాలవీణ' అని గర్జించాడు. క్రమంగా తెలంగాణ చైతన్యం విస్తరించింది. తన స్వీయ అస్తిత్వం ప్రకటించింది. శంకరంబాడి సుందరాచారి రాష్ట్ర గీతంలో తెలంగాణ ప్రస్తావన నామమాత్రం కావడంతో తెలంగాణ కవి ప్రశ్నించిండు. సంగనభట్ల నరసయ్య, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, సంగిశెట్టి లాంటి అనేకమంది చరిత్ర రచయితలు బయల్దేరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ జాగృతి, శ్రీ రామోజు హరగోపాల్, వేముగంటి మురళి లాంటి చారిత్రక పరిశోధకులతో చరిత్ర రాయించింది. బతుకమ్మ, బోనాలు, బొడ్డెమ్మ తెలంగాణ సాంస్కృతికతను ప్రతిఫలించాయి. ఫలితంగా పొక్కిలి, మత్తడి, మునుం, జాగో జగావో, తెలంగాణ కవిత లాంటి అనేక కవితా సంకలనాలు తెలంగాణ అస్తిత్వాన్ని ప్రకటించాయి. ఈ సందర్భంగా వచన కవిత్వం ఇతర ప్రక్రియల కంటే విశిష్ట స్థానంలో నిలబడింది. అనేక ఇతర ప్రక్రియలకు తాత్విక స్పృహను ప్రోది చేసింది. ఇది పద్యం, పాట, కథ, నవల లాంటి ఇతర ప్రక్రియలోకి, తెలంగాణ స్పృహను అందించింది. క్రమంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం కూడా వచన కవిత్వం సాహిత్యరంగంలో ఒక ప్రధాన ప్రక్రియగా నిలబడింది. ఇట్లాంటి వచన కవిత్వం పరిణామాన్ని, వస్తువుతో పాటు పొందే నిర్మాణాన్ని, ప్రేరణలను ఒకసారి పరిశీలిద్దాం. బెల్లంకొండ సంపత్ కుమార్ ప్రతీకలతో అనుభూతిని సుసంపన్నం చేస్తున్నాడు. 'రంగులు పెత్తనమెత్తి/ రాజ్యం చేస్తుంటే/ కన్ను కాపాడుకునేది ఎట్లా?' అని వాపోతున్నాడు. ఈ విధంగా అరుణ నారద భట్ల, గాజోజు నాగభూషణం, సీహెచ్ ఉషారాణి, వాసరచెట్ల జయంతి, చమన్ సింగ్, మెర్సీ మార్గరెట్, బిల్ల మహేందర్ లాంటి కవులు ఎందరో తమ నిర్మాణ కుశలతను పెంచుకుంటూనే సమాంతర సామాజిక పరిస్థితులకు ప్రతిబింబాలై ప్రయాణం చేస్తున్నారు. నిజానికి ఏ కవి పరిపూర్ణుడు అని ఎవరూ చెప్పలేరు. అతని నిరంతర సాధనే, సామాజిక అవగాహనే అతణ్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది. ఆంగ్ల కవిత్వంలో 19వ శతాబ్ది ఉత్తరార్థంలో వచన కవిత్వం విస్తరించింది. అది 20 శతాబ్ది కల్లా ఒక బలమైన సాహితీ ప్రక్రియగా రూపాంతరం చెందింది. ఫ్రెంచ్ పదం కవిత్వానికి ప్రాతిపదికైంది. నుంచి లండన్ లో 1909లోని ఇది నిర్దిష్టత పొంద దం చూస్తాం. ఇక తెలుగు వచన కవిత్వంలో పద్యంలోని ఛందో లయ, గేయంలోని తాళ లయ సంగీ తం అధికారం తప్పించి, వస్తువు ప్రధానంగానే ఈ కవిత్వం పురుడు పోసుకున్నది. ఆధునిక కవిత్వం ఈ వరకు వచ్చిన సంప్రదాయ పరిణామవాదాన్ని తెలు గు కవిత్వం పేరిట, తెలంగాణ కవిత్వానికి సరైన ప్రాతినిధ్యం ఇవ్వకుండా జరిగిన సాహిత్య చరిత్ర పరిశోధనలను మినహాయిస్తే తెలంగాణ కవిత్వం ఈ వరకే చెప్పినట్టు ఒక ప్రశ్నకు, ఒక అణచివేతకు సమాధానంగానే విజృంభించింది. కందుకూరి వీరేశలింగం రాయప్రోలు సుబ్బారావు యుగాల నుంచి నిన్నమొన్నటి వచన కవిత్వ విశ్లేషణ దాకా తెలంగాణ కవి త్వం తెలుగు కవిత్వంలో ఒక చిన్న పాయగా మాత్ర మే చిత్రించారు. అంతెందుకు? ఇటీవల ఆంధ్ర ప్రాంతం నుంచి వస్తున్న కవితా సంకలనాల్లో ఒకరిద్దరు తెలంగాణ కవులను మినహాయిస్తే మిగతా కవులు గాని, వాళ్లు చెప్తున్న భావజాలం గానీ పరోక్షంగా వలస పెత్తనాన్ని మళ్లీ మనపై రుద్దే ప్రయత్నంగానే కనబడుతున్నది. కొన్ని కవితా సంకలనాల్లో చిత్రంగా ఇక్కడి కవులు కూడా సంపాదక భాగస్వామ్యం తీసుకోవడం, అదేదో కవితల ప్రచురణలో మహా ప్రమాణాలు పాటిస్తున్నామని, ఆంధ్ర ప్రమాణాలతో జబ్బచరచుకోవడం ఇక్కడి కొందరు మహా కవులకు ఇంకా అమాయకత్వంతో ఆవహించిన ఆం ధ్ర భ్రమగా మనం గుర్తించాలి. కాగా ఈ వరకే చెప్పినట్టు ఈ ఆంధ్ర దృక్పథంతో సాగిన విగడనను పక్క కు పెడితే, సాహిత్యంలో వినిర్మాణ వాదం ప్రవేశించిన తర్వాత తెలంగాణ వాదం మరింత అస్తిత్వంతో తొణికిసలాడింది. ఈ క్రమంలో తెలంగాణ వచన కవిత్వాన్ని పరిశీలిస్తే ఎన్నో విశేషాలు కనబడతాయి. వచన కవితారచనను గురించి. అంటాడు. వచ న కవితలో వచనం దూరితే తాను చెప్పదలుచుకు న్న వస్తువుకు చాలా అన్యాయం జరుగుతుంది. ఈ వచనం దూరకుండా కాపాడే శక్తి కవికి సాధన ద్వారానే వస్తుంది. అభ్యాసుడైన కవికి సాధారణంగా వస్తువే భాషను, నిర్మాణాన్ని ఎన్నుకుంటుంది. ఇది కవితాత్వికతకు అనురూపమైన వ్యక్తీకరణను సాధిస్తుంది. తాత్వికత కవి వ్యక్తిత్వానికి అనురూపంగా ఉంటుంది. తాత్వికత కవి సామాజిక వర్గాన్ని బట్టి, అతడు పుట్టిపెరిగిన వాతావరణాన్ని బట్టి, విద్యాలయాన్ని బట్టి, తల్లిదండ్రులను బట్టి వస్తుంది. కవితా వస్తువుకు తల్లిదండ్రి, భార్య, అన్న, చిన్ననాటి స్నేహితుడు, తన ఊరు, తన ముందు జరిగిన యాక్సిడెంట్, సంతోషం, దుఃఖం, ప్రణయం, సోదరి ప్రేమ ఇట్లా రకరకాల అంశాలు ప్రేరకాలవుతాయి. అతని వ్యక్తిత్వాన్ని బట్టి, సాధనను బట్టి, జ్ఞానాన్ని అనుసరించి వ్యక్తీకరణ ఉంటుంది. తెలంగాణ కవులు తమకు ఈ వరకు ఉన్న ప్రాపంచిక దృక్పథాన్ని తాత్విక పునాదులను నిర్మాణవాదం ద్వారా పొందిన స్ఫూర్తితో తెలంగాణకు అనుసంధానించడం చూస్తున్నాం. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, రాష్ట్ర అవతరణ జరిగినాక మన కలలు ఫలవంతం చేసుకునే దిశలోనూ తెలంగాణ కవి వ్యక్తీకరణలు ప్రత్యేకంగా గమనించదగినవి. రాజ్యం నిరంకుశత్వం ప్రశ్నిస్తూ 1980–90 వరకు రాసిన కవి గ్రామాల్లో భూస్వామ్యం నడ్డివిరిచే వరకే ఆగిపోలేదు. ఊహాజనితమైన విశాలతతో అగమ్యంగా ఉన్న తన విప్లవ భావజాలాన్ని తెలంగాణ వైపునకు మరలించాడు. వర్గ శత్రువు కంటే వలస దోపిడి దారే ప్రమాదకారి అని తెలంగాణ కవి గుర్తించిండు. ఈ వరకు స్త్రీవాద, దళితవాద, మైనారిటీ వాద వరుసలో ఉన్న తెలంగాణ సాహిత్యకారులకు తెలంగాణ దోపిడీ తక్షణ సమస్య అని అర్థమైంది. క్రమంగా తెలంగాణ సాహిత్య కారుని అడుగులు ఈ విషయంగా ముందుకు పడడం జరిగింది. ఫ్రెంచ్ విప్లవానికి ఊపిరి లూదిన థామస్ పెయిన్, తెలంగాణ బుద్ధిజీవికి ఆదర్శం అయ్యాడు. 1996లో జరిగిన సిద్దిపేట మంజీరా రచయితల సభ,1997, నవంబర్ 1 హైదరాబాద్‌లో మొజాంజాహీ మార్కెట్ అశోక్ టాకీస్‌లో ఫోరం ఫర్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ పేరుతో జరిగిన సభ, 1997లో వరంగల్‌లో జరిగిన డిక్లరేషన్ సభ, బుద్ధిజీవులు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సూచిస్తూ చేసిన ప్రయత్నాలు. నాటి తెలంగాణలో ఒక దిశలో రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయి. అమానవ త్వం మన సాంస్కృతిక విలువలని ప్రశ్నార్థకం చేసిం ది. ఈ విషయమే ఎస్.రఘు ఇట్లా ప్రస్తావిస్తాడు. 'ఎండిపోయిన కన్నీటి చారికల లాంటి నేల మీద ఆంధ్ర రాజకీయాల వ్యాపారరంగాల్లో ఎండుటాకుల్లా రాలిపోతున్నాం కళ్ల ఎదుటే కాళ్ళ కింద భూమి కోల్పోతున్న నిరాశ్రయులం (పొక్కిలి ) ఈ విధంగా అనేకమంది కవుల జీవవంతమైన కృషి ఉద్యమంతో పాటు కొనసాగింది. చివరికి కవి కల నెరవేరింది. తెలంగాణ సాకారమైంది. సబ్బండవర్ణాల సమరం విజయకేతనం ఎగురవేసింది. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కూడా కవి విశ్రమించలేదు. ఏనాడు ఏ రకమైన ప్రశ్న తెలఎత్తినా, కవి స్పృహ అందుకు అనుగుణంగా పరావర్తనం చెందుతూనే ఉన్నది.తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కవులు తన ప్రయాణం ఆపలేదు. కాగామళ్లీ ఇప్పుడు ఆంధ్ర వలసవాదులు బహురూపాలతో తెలంగాణ అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేస్తూనే ఉన్నారు. కవికి కవితా సాధనతో పాటు ఆధునిక సామాజిక పరిణామాల పట్ల మరింత జాగ్రత్త అవసరమైన కాలం మళ్లీ వచ్చింది. మన అస్తిత్వానికి కొత్త ఆటంకాలు సృష్టిస్తూనే ఉన్నారు. తెలంగాణ కవి ఉద్యమ స్పృహతో పునరుత్థానం చెందవలసిన సందర్భం మళ్లీ ఆసన్నమవుతున్నది.

# నేను పోపు పెడితే..



**రమాయణం**

మా ఊర్లో వంట అయ్యగార్ల ఇళ్లు పెద్దగా లేవు. ఉన్న ఒకటి రెండు ఇళ్లల్లో మగవాళ్లు చదువుకొని ఉద్యోగాలు చేసేవాళ్లు లేదా వైష్ణవ ఆలయాల్లో పూజారులుగా ఉండేవాళ్లు. వాళ్లకు వ్యవసాయ భూములూ, మంచి ఇళ్లూ ఉండడంతో బయటివాళ్ల కోసం వంటలు చేయాల్సిన అవసరం ఉండేది కాదు. బమ్మెరలో ఎప్పుడూ వంటకూ, టిఫిన్లు చేయడానికి కూడా అయ్యగార్లు ఉండేవారు. ఆడవాళ్లకు పెద్దగా పని ఉండేది కాదు.నానమ్మ వాళ్ల ఊరు కూనూరులో అయిదారు అయ్యగార్ల ఇళ్లు ఉండేవి. అయ్యగార్లంటే మరెవరో కారు, తమిళనాడులో అయ్యంగార్లనే ఇక్కడలా అంటారని అమ్మ చెప్పింది. రామానుజాచార్య ప్రభావం వల్ల వైష్ణవం వ్యాపించి శ్రీరంగం, తిరుమల, భద్రాచలం, యాదగిరి గుట్ట లాంటి వైష్ణవ క్షేత్రాల్లో రామానుజ సంప్రదాయంలోనే ఆరాధనలు, పర్వదినాలు జరిపేవారు. ఈ అయ్యగార్లలో కొందరు పూజారులుగా, మరి కొంతమంది వంటలవాళ్లుగా ఉండేవారు. వీళ్లలో చాలా మంది కనీసం రోజూ తిండి దొరకడమే కష్టంగా గడిపేవాళ్లు. పేరుకే గొప్ప కులం కానీ .. చాలామందికి లాగానే వాళ్లకు ఎలాంటి ఆదాయమూ లేకపోయేది. గూనపెంకుల పాత ఇళ్లు, ఎవరైనా వడ్లో, బియ్యమో ఇస్తే వాటికి జతగా పెరట్లో కాసిన ఆకుకూరలో, పాదులకు కాసిన కాయగూరలో వండుకుని తినేవారు. మా నాయనమ్మకు వంట చేయడం అంటే ఇష్టం ఉండేది కాదు. మిగతా పనులు ఎన్నైనా చేసేది గానీ వంటంటే చికాకు. 'రోజూ ఎవరన్న ఒండితే.. వాండ్ల కాళ్లు కడిగి నెత్తిల చల్లుకుంట' అనేది. అయితే.. ఆమెకు ఎప్పుడూ వంటకు ఓ అయ్యగారో, అమ్మగారో ఉండేవాళ్లు. ఎప్పుడైనా వాళ్ళల్లో ఎవరు లేకపోయినా ఆమె తెగ చిరాకుపడిపోయేది. అయ్యగార్ల కుటుంబాల్లో అండమ్మ గారు, భట్టర్ లక్ష్మయ్య గార్లది ఒక కుటుంబం. అండమ్మగారు రెండు మూడు రోజులకోసారి పొద్దున్నే ఇంటికి వచ్చి నాయనమ్మ దగ్గర చాయ్ తాగి, ఊరి మీద ముచ్చట్లన్నీ చెప్పేది. చూస్తూ ఉండగానే పదకొండు అయ్యేది. అప్పుడు అండమ్మగారు 'బియ్యం ఎక్కడున్నయి దొరసానీ! ఎసరు గిన్నె ఎక్కడున్నది?! కూరగాయలు ఎక్కడున్నయి?! ఏం ఒండాలే?!' అని అడిగేది. మా నాయనమ్మ లోపల్లోపల ఎగిరి గంతేసినా, 'ఎహె! ఎందుకు తియ్యమ్మ , నేను ఒండుకుంట' అనేది. 'అయ్యో , గదేందమ్మా ! నేను ఉండంగ మీరు ఒండుకునుడు ఏంది?! ఏందో మాట్లాడుకుంటు ఉంటె పదకొండాయె. ఇంత ఒండి మీకింత పెడ్త' అనేది. మా నాయనమ్మకు కావాల్సింది కూడా అదే! సాయంత్రం దాకా ఉండి అప్పుడు కూడా చాయ్ తాగి 'గిన్ని పెసళ్లు పెట్టరాదమ్మా %ౌ% పండినట్టున్నయి గద! గా ఆనిగెపు కాయ ఒకటిస్తె ఒండుకుంటం' అని ఎన్నో నిత్యావసర వస్తువుల్ని పట్టుకుపోయేది. నాయనమ్మ కూడా 'పాపం, ఏదో అడుగుతున్నది. ఇస్తె ఏం బాయె' అంటూ తాతయ్యకు తెలియకుండా ఇంట్లో ఉన్న ధాన్యమో, కూరగాయలో, ఏవైనా వస్తువులో ఇస్తూ ఉండేది. ఆ విధంగా నెలలో సగం రోజులు అండమ్మ గారు రావడం, వంటలు చేయడం జరిగేది. ఆ తరువాత కొన్నాళ్లకు అండమ్మ గారు, ఆమె భర్త మా ఊరి మీదుగా ఏదో ఊరికి వెళ్తూనో, వస్తూనో మా ఇంటికి వచ్చేవాళ్ళు. అలా వచ్చినవాళ్లు వారం, పది రోజులు ఉండటం ఒక్కోసారి నెలకు పైగా ఉండటం మాకు అలవాటయిపోయింది. ఒక్కోసారి లక్ష్మయ్య గారూ, మరోసారి అండమ్మ గారూ ఒక్కరే వచ్చేవారు. అయితే ఇద్దరూ వచ్చినప్పుడే ఉండేది అసలు కథ. వాళ్లిద్దరికీ క్షణం పడేది కాదు. ఏదో చిన్న విషయం మీద మొదలై ఒకళ్లనొకళ్లు తిట్టుకునేవాళ్లు.'మీ ఇంట్లనే గింత, మీ వంశమే గింత! గయ్యాళి కొంపనించి పిల్ల ఒద్దన్నా మా ఓండ్లు ఇనలే!' అనేవాడాయన. 'ఆc నీకెవ్వడో పిల్లనిచ్చిన్రు! ఏండ్లు ఒచ్చి ముదిరిపోతె మీ నాయనమ్మ మా ఓండ్లను బతిలాడితె ఏదో పోనియ్యని ఇచ్చిన్రు. నాకంటె ఏడేండ్లు పెద్ద, కోతి మూతి మొకపోనికి ఎవరిద్దురు?! నా కుతికె కోసిన్రు!' అని ఆవిడ మొదలుపెట్టేది. 'నీ బొంద! మీ నాయినకు ఆడి సంతానం, పెండ్లిండ్లు జెయ్యలేక తిప్పలబడుతుంటె ఏదో మర్యాద, పెద్ద మనిషి, ఇల్లు దోసుకొని ఒచ్చిండని చేసుకున్నం. గింతపాటి ఎత్తు పండ్ల రంభ మాకు దొరుకక పోవునా?!' అనేవాడు అయ్యగారు ఉక్రోషంగా. దాంతో గొడవ ఇక పరాకాష్ఠకు చేరుకునేది. ఆయన తోడబుట్టిన వాళ్లు, తల్లిదండ్రులు, పూర్వికులు కూడా ఆవిడ తాలూకూ తిట్ల నుండి తప్పించుకోలేక పోయేవారు. ఆయనా అంతే కాకపోతే ఆమెను మాత్రమే తిట్టేవాడు. ఈ లోగా అమ్మ ఇద్దరికీ రెండోసారి చాయ్ ఇచ్చి 'ఏమి లొల్లి ?! అందరు ఇంటున్నరు, ఇగ బంజేయండి. అయ్యగారూ! మీరన్న ఊరుకోండి!' అనగానే గొడవ ఆపేసేవారు. కాసేపటికి ఆయనే తొందరగా స్నానం చేసి 'ఇగ ఏం ఒండాల్నో చెప్పండమ్మా!' అమ్మతో అని, వంట మొదలుపెడుతూ 'గా కూరగాయలన్న కోసియ్య రాదూ, జిడ్డు తీరుగ కూచోకపోతె! స్థానం (స్నానం) లేదు, ఏమి లేదు, నీకైతె చెడ చాదస్తం (బద్ధకం) అయ్యింది' అని భార్యను అనేవాడు. ఇక మళ్లీ గొడవ మొదలయ్యేది. 'ఉడుకుడుకు నీళ్ళన్ని నువ్వే చేస్తివి, నేనెప్పుడు జెయ్యాలె?! అయినా నేను ఒండుత తియ్యి. నువ్వు ఇంతలకు కూరగాయలు గొయ్యి. అయినా, నేను జేసినంత బాగ నువ్వు జేస్తవా ఒంట! గా తోటకూర తెంపు, బొగ్గుల పొయ్యి మీద పప్పేస్త, చామగడ్డ అంటు పులుసు జేసి, దోసకాయ తొక్కు నూరుత. ఎంతల ఐతది?! నేను పోపు పెట్టిన్నంటె ఊరంత గుప్పుమనాలె !' అనేది అండమ్మగారు. 'నీ పాడె ఒంట ఒండినవు తియ్యి' అంటూ ఆయన విసుక్కుని ఇప్పటి వాళ్లు మాటిమాటికీ' డియర్, డార్లింగ్ అనే పదాలు వాడినట్టుగా 'నీ బొంద, నీ పాడె' అంటూ ఆమెను తిట్టేవాడు. అది మరో ఇరాన్, ఇరాక్ యుద్ధంలా అలా సాగుతూనే ఉండేది. వాళ్లిద్దరూ సామరస్యంగా నవ్వుకుంటూ మాట్లాడుకోవడం నేనెప్పుడూ చూడలేదు. వీళ్లు భార్యాభర్తలా, శత్రువులా అనిపించేది. ఏమాటకామాటే చెప్పాలి, ఇద్దరూ బాగా వంట చేసేవాళ్లే!! ఆ రుచి ఇప్పటికీ మర్చిపోలేం!!

# 79 వేల దిగువకు పుత్తడి

## మరో రూ.1,000 వరకు తగ్గిన తులం ధర



బంగారం ధరలు శాంతించాయి. ఆభరణాల వర్తకులు, అంతర్జాతీయంగా డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొచ్చాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.79 వేల దిగువకు రూ.78,300కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.79,100 గా ఉన్నది. అమెరికా ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరే ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ట్రేడర్ వెల్లడించారు. కిలో వెండి ఏకంగా రూ. 2,000 తగ్గి రూ.90 వేలుగా నమోదైంది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.710 తగ్గి రూ.77,130కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.650 తగ్గి రూ.70,700కి తగ్గింది. ఇదిలా ఉంటే అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,634 డాలర్లకు, వెండి 29.90 డాలర్లకు తగ్గాయి.

# జియో సరికొత్త ప్లాన్




దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో..ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి సరికొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే టారిఫ్ చార్జీలు పెంచి వినియోగదారులకు షాకిచ్చిన జియో..ఈసారి మాత్రం చౌకైన ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. 98 రోజుల కాలపరిమితితో రూ.999 ప్లాన్‌ను తెచ్చింది. ఈ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ కాల్స్‌తోపాటు రోజుకు 2 జీబీ డాటా చొప్పున 196 జీబీల డాటాను పొందవచ్చును. ఈ డాటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ స్పీడ్ 64 కేబీపీఎస్‌కి పడిపోనున్నది. ప్రస్తుతం సంస్థకు 49 కోట్ల మంది మొబైల్ కస్టమర్లు ఉన్నారు.

# స్టౌవ్ క్రాఫ్ట్‌తో ఐకియా జట్టు

STOVEKRAFT

వంట సామాగ్రీ, గృహోపకరణాల తయారీలో ప్రముఖ బ్రాండ్ స్టౌవ్ క్రాఫ్ట్ లిమిటెడ్‌తో ప్రపంచ రిటైల్ దిగ్గజం ఐకియా జట్టు కట్టింది. స్టౌవ్ క్రాఫ్ట్‌ను తమ గ్లోబల్ సైప్లై భాగస్వామిగా ఐకియా ఎంచుకున్నది. దీంతో 2026 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకియా స్టోర్లలో స్టౌవ్ క్రాఫ్ట్ ఎక్స్‌క్లూజివ్‌గా ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను విక్రయించనున్నది. ఇందుకోసం కర్ణాటకలోని హరోహల్లిలో 1.80 లక్షల చదరపు అడుగుల్లో ఓ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను కూడా తేబోతున్నది. కాగా, పిజియన్, గిల్మా, బ్లాక్ ప్లస్ డెకార్, పిజియన్ ఎల్ఈడీ బ్రాండ్లు స్టౌవ్ క్రాఫ్ట్‌కు చెందినవే.

### ఇంకా చదవల్సినా వార్తలు ఎయిర్‌టెల్ స్పెక్ట్రం బాకీ చెల్లు

భారతీ ఎయిర్‌టెల్..స్పెక్ట్రానికి సంబంధించి టెలికం మంత్రిత్వ శాఖకు ఉన్న రూ.3,626 కోట్ల బకాయిలను పూర్తిగా చెల్లించింది. 2016లో స్పెక్ట్రం కేటాయింపునకు సంబంధించి ఈ బకాయితోపాటు 8.65 శాతం వార్షిక వడ్డీతో చెల్లింపులు జరిపినట్లు కంపెనీ వెల్లడించింది.

# మార్కెట్లోకి కియా సైరోస్




కొరియాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ కియా..మరో ఎస్‌యూవీ సైరోస్ మాడల్‌ను పరిచయం చేసింది. నాలుగు మీటర్ల లోపు పొడువు కలిగిన ఈ మాడల్ కంపెనీ నుంచి విడుదలైన మూడో ఎస్‌యూవీ మాడల్ ఇదే కావడం విశేషం. 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ మాడల్‌లో ఆరు-స్పీడ్ మాన్యువల్, 7 స్పీడ్ డీసీటీ గేర్‌తో తీర్చిదిద్దింది. అలాగే 1.5 లీటర్ల డీజిల్ ఇంజిన్ కలిగిన మాడల్‌లో ఆరు స్పీడ్ మాన్యువల్ ఉన్నాయి. అడ్వాన్స్ ఫీచర్స్‌తో తయారైన ఈ మాడల్‌లో 12.3 ఇంచుల టచ్‌స్క్రీన్, వైర్‌లెస్ యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, నాలుగు డిస్క్ బ్రేక్‌లతో ఏబీఎస్, ముందు-వెనుక పార్కింగ్ సెన్సార్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ కారు ధర సంస్థ ప్రకటించకపోయినప్పటికీ ధర మాత్రం రూ.12 లక్షల నుంచి రూ.22 లక్షల లోపు ఉంటుందని అంచనా.

## అమెరాన్ బ్యాటరీస్‌తో హ్యుండాయ్ జట్టు ఎందుకంటే




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయంగా కార్ల తయారీలో అమెరాన్ బ్యాటరీ టెక్నాలజీని ఉపయోగించుకోనున్నది. అమెరాన్ మేడిన్ ఇండియా (ఏజీఎం) అబ్జార్బెంట్ గ్లాస్ మ్యాట్) బ్యాటరీని ఎస్ఎల్ఐ (స్టార్టింగ్, లైటింగ్, ఇగ్నిషన్) బ్యాటరీగా వినియోగించనున్నది హ్యుండాయ్. ఇందుకోసం అమెరాన్ నుంచి ఏజీఎం బ్యాటరీలను హ్యుండాయ్ కొనుగోలు చేసేందుకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో దేశీయ టెక్నాలజీతో రూపొందించిన బ్యాటరీలను తయారు చేయాలని అమెరాన్ భావిస్తున్నది. దేశీయ కస్టమర్ల కోసం దేశీయంగా అందుబాటులో ఉన్న సృజనాత్మక టెక్నాలజీని వినియోగించడంలో భాగంగా అమెరాన్ తో హ్యుండాయ్ జత కట్టింది.

# మార్కెట్లో ఫెడ్ ప్రకంపనలు



## సెన్సెక్స్ 965, నిఫ్టీ 247 పాయింట్ల పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం మేర తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంతోపాటు వచ్చే ఏడాది రేట్లను ఆశించిన స్థాయిలో కోత ఉండకపోవచ్చన్న సంకేతాలు ఇవ్వడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఫలితంగా నష్టాల బటన్ నొక్కిన మదుపరులు చివరి వరకు ఇదే పంతాను కొనసాగించడంతో రోజంతా నష్టాల్లో ట్రేడయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్, బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్లు భారీ నష్టాల్లో కూరుకుపోవడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడంతో సెన్సెక్స్ 80 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. ఇంట్రాడేలో 1,100 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 964.15 పాయింట్లు లేదా 1.20 శాతం నష్టపోయి 79,218.05 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ 247.15 పాయింట్లు లేదా 1.02 శాతం నష్టపోయి 24 వేల పాయింట్ల దిగువకు 23,951.70 వద్దకు జారుకున్నది. గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 2,915.07 పాయింట్లు లేదా 3.54 శాతం, నిఫ్టీ 816.60 పాయింట్లు లేదా 3.29 శాతం నష్టపోయింది.

### 10 లక్షల కోట్ల సంపద ఆవిరి...

స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. గత నాలుగు రోజులుగా సూచీలు నష్టాల్లో ట్రేడవడంతో మదుపరులు రూ.10 లక్షల కోట్ల వరకు సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.9,65,935.96 కోట్లు కరిగిపోయి రూ.4,49,76,402.63 కోట్లు (5.29 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు భారీగా నష్టపోయాయి. మరోవైపు, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఐటీ రంగ సూచీ అత్యధికంగా 1.20 శాతం నష్టపోగా, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.15 శాతం, ఐటీ 1.13 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.07 శాతం, టెక్, ఆర్థిక సేవలు నష్టపోగా.. హెల్త్‌కేర్ సూచీ లాభాల్లో ముగిసింది. మొత్తం షేర్లలో 2,315 షేర్లు నష్టపోగా, 1,680 షేర్లు లాభాల్లో ముగిశాయి.

# డాలర్=రూ.85.13

**ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి మారకం విలువ**
**ఒక్కరోజే 19 పైసలు దిగజారిన దేశీయ కరెన్సీ**
**గడిచిన 3 రోజుల్లో 33 పైసలు పతనం**
**మారిన ఫెడ్ రిజర్వ్ ద్రవ్య వైఖరితో డాలర్ ర్యాలీ**
**భారతీయ దిగుమతులపై పెరగనున్న భారం**
**ఆర్థిక వ్యవస్థకూ తప్పని ఇబ్బందులు**
**83 నుంచి 84కు రూపీ విలువ దిగజారేందుకు**
**పట్టిన సమయం 14 నెలలు**
**కేవలం రెండు నెలల్లోనే 84 నుంచి 85కు క్షీణత**
**10 నెలల్లో 82 నుంచి 83కు పడిపోయిన**
**రూపాయి మారకం విలువ**
**రూపాయి మారకం విలువ**
**85 మార్కును దాటేసింది.**



ఒక్క డాలర్‌కు బదులుగా 85.13 రూపాయలు ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా కరెన్సీ ముందు ఏమాత్రం నిలదొక్కుకోలేక నీరసించిపోతున్న భారతీయ కరెన్సీ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థకే ప్రమాదం ముంచుకొస్తున్నదిప్పుడు. డాలర్ ధాటికి రూపాయి కుప్పకూలింది. గురువారం కీలకమైన 85 మార్కు దిగువకు పడిపోయింది. చారిత్రక కనిష్ఠ స్థాయిని తాకుతూ తొలిసారి 85.13 వద్దకు మారకపు విలువ చేరింది. ఈ ఒక్కరోజే డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ ఏకంగా 19 పైసలు క్షీణించడం గమనార్హం. దీంతో ఈ వారం మొత్తంగా మూడు రోజుల్లో 33 పైసలు నష్టపోయినెట్టైంది. సోమవారం 11 పైసలు కోల్పోయిన విషయం తెలిసిందే. కాగా, ఉదయమే ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి 85.14 వద్ద మొదలైంది. చివరకు కాస్త కోలుకుని 85.13 వద్ద ముగిసింది.

### డాలర్ ర్యాలీ...

అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ బుధవారం నిర్వహించిన ద్రవ్యసమీక్షలో పావు శాతం వడ్డీరేట్లను తగ్గించింది. అయితే ఈ సందర్భంగా వచ్చే ఏడాది రెండుసార్లు మాత్రమే వడ్డీరేట్ల తగ్గింపులుండొచ్చని ప్రకటించింది. గతంలో నాలుగుసార్లు తగ్గిస్తామని చెప్పగా.. దాన్నిప్పుడు సగానికి కుదించేసింది. దీంతో ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరికి వెళ్తుందన్న సంకేతాలు మార్కెట్‌కు స్పష్టంగా వెళ్లాయి. ఫలితంగా డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఇది భారతీయ రూపీపై సహజంగానే ప్రభావం చూపిందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు.

### జీడీపీకి దెబ్బ...

డాలర్ ముందు అంతకంతకూ బలహీనపడుతున్న రూపాయి.. భారత ఆర్థిక వ్యవస్థను గట్టిగానే దెబ్బతీస్తున్నది. ఇప్పటికే మునుపెన్నడూ లేనివిధంగా గత రెండు నెలలుగా క్షీణిస్తూపోతున్న రూపీ.. తాజాగా 85 మార్కును దాటేసింది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే మరింతగా నష్టపోవచ్చన్న అంచనాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే భారత్‌కు విదేశాల నుంచి వచ్చే దిగుమతులు ఇంకా ఖరీదెక్కడం ఖాయమే. దీనివల్ల ద్రవ్యోల్బణం మరింత విజృంభించగలదు. ఫలితంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను ఇప్పటికే ఉన్న గరిష్ఠ స్థాయిల్లోనో లేక ఇంకా ఎక్కువకో చేర్చడానికి వీలున్నది. దాదాపు రెండేండ్లుగా రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ ఉంచుతున్న సంగతి విదితమే. దీంతో ఇదే స్థాయిలోనో లేక పెరిగితే గనుక కీలక రంగాల్లో వృద్ధిరేటు దారుణంగా పడిపోవచ్చన్న ఆందోళనలు వ్యాపార, పారిశ్రామిక రంగాల నుంచి వ్యక్తమవుతున్నాయి. సామాన్యులు, ఇతర రుణగ్రహీతలపై ఈఎంఐల భారం కూడా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని బ్యాంకింగ్ వర్గాలూ హెచ్చరిస్తున్నాయి.

### ఆర్బీఐ చర్యలతో..

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠాలకు పతనమైన క్రమంలో ఆర్బీఐ జోక్యం చేసుకుంటే పరిస్థితులు కుదుటపడవచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. డాలర్లు మార్కెట్‌లోకి పెద్ద మొత్తంలో విడుదలైతే రూపాయి తిరిగి కోలుకుంటుందని అంటున్నారు. అయితే దేశంలో గతకొద్దిరోజులుగా డాలర్ నిల్వలు పడిపోతుండటం కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో దేశీయంగా డాలర్ నిల్వలు 704.885 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కానీ 2 నెలల్లోనే సుమారు 30 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి మరి.

### రూపీ క్షీణతకు కారణాలు...

**వచ్చే ఏడాది వడ్డీరేట్ల కోతల్ని ఫెడ్ రిజర్వ్ కుదించడం**

**కరెన్సీ మార్కెట్‌లో డాలర్లకు పెరిగిన డిమాండ్**

**డాలర్ల కొనుగోలుకు ఎగబడిన భారతీయ దిగుమతిదారులు**

**దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలు**

**పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్న విదేశీ మదుపరులు**

# ఆర్బీఐ సంచలన నిర్ణయం 5 రూపాయల నాణేల నిలిపివేత ఎందుకో తెలుసా




భారతదేశంలో దుకాణాలు, బస్సులలో రూ.10 నాణేలను కొనుగోలు చేయడం లేదని ప్రజలు ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 రూపాయల నాణెం చలామణి గురించి సంచలన నిర్ణయం తీసుకుంది. ఐదు రూపాయల నాణెలను నిలిపివేస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. అందుకు కారణాలను వివరించింది.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశ ఆర్థిక వ్యవహారాలతో వ్యవహరిస్తుంది. ఆ విధంగా ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు కొన్ని ముఖ్యమైన ఆర్థిక, బ్యాంకింగ్ సంబంధిత ప్రకటనలను విడుదల చేస్తుంది. దీనికి సంబంధించి ఇప్పుడు ఆర్‌బీఐ నుంచి ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనతో ప్రజలు షాక్ అయ్యారు. అంటే ఐదు రూపాయల నాణేల చలామణిని నిలిపివేయాలని ఆర్‌బీఐ యోచిస్తున్నట్లు సమాచారం. దీంతో ఐదు రూపాయల నోట్లు చెల్లుబాటు కావు. ఐదు రూపాయల నాణేలను ఏం చేయాలో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

### భారతదేశంలో చెలామణిలో ఉన్న నాణేలు...

ప్రపంచంలోని ప్రతి దేశం దాని స్వంత కరెన్సీ ని ముద్రించుకుంటోంది. ఇందులో వివిధ విలువలతో కూడిన వివిధ రకాల నోట్లు, నాణేలు ఉంటాయి. ఆ విధంగా భారతదేశం కూడా దాని స్వంత ప్రత్యేక నాణేలు, బ్యాంకు నోట్లను కలిగి ఉంది. ఆ నాణేలు, నోట్లకు ఒక్కో విలువ ఉంటుంది. ఇది ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, 10 రూపాయలు, ఇరవై రూపాయల నాణేలు, అలాగే రూ.10, రూ. 20, రూ.50, రూ.100, రూ.200, రూ.500 వంటి నోట్లు ఉన్నాయి.

# మైండ్ బ్లోయింగ్ న్యూస్ భారీగా తగ్గిన బంగారం ధర తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుందనే సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో నిత్యం మార్పులు జరుగుతూనే ఉంటాయి. ఈ క్రమంలో ఓసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. గత కొన్ని రోజులుగా క్రితం భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా అంటే శుక్రవారం గోల్డ్, సిల్వర్ ధర భారీగా తగ్గింది. శుక్రవారం (20 డిసెంబర్ 2024) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.650 తగ్గి రూ.70,690లకు చేరుకుంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 710లు తగ్గి రూ.77,120లకు చేరుకుంది. వెండి కిలో ధర నిన్నటితో పోల్చితే రూ. 1000లు తగ్గి రూ.98,900లుగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

### బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,690, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది.



ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,840లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,270లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.70,690లుకాగా, 24 క్యారెట్లు రూ.77,120 లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది.

### వెండి ధరలు..

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.98,900లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో రూ.99,900లుగా ఉంది. ఢిల్లీలో వెండి కిలో ధర రూ.92,400లు కాగా, ముంబైలో రూ.91,400, బెంగళూరులో రూ.91,400, చెన్నైలో రూ.98,900 లుగా ఉంది. కాగా, ఈ ధరలు పలు వెబ్‌సైట్లలో ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethetelugudaily@gmail.com